ఈనాడు
పశ్చిమగోదావరి

గురువారం 17 ఆగస్టు 2017 | 16 పేజీలు



ఏలూరులో ఆశ్రం ఆసుపత్రి వద్ద జాతీయ రహదారి మలుపులో అదుపు తప్పిన లారీ కారును ఆర్టీసీ బస్సును ఢీకొని ప్రయాణికుల పైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఏడుగురు గాయపడ్డారు.

వివరాలు -7లో



తాడేపల్లి గూడెంలోని ఏపీ నిట్ 2017-18 విద్యా సంవత్సరం కొత్త బ్యాచ్ ప్రారంభం సందర్భంగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఏపీ నిట్ మెంటార్ డైరెక్టర్ జీఆర్‌సి.రెడ్డి, నిట్ రెసిడెంట్ కో ఆర్డినేటర్ ఎస్.శ్రీనివాసరావు తదితరులు

వివరాలు-16లో

చిత్త'శుద్ధి' ఉంటే కదా 3లో

ఎలుకే కదా అని వదిలేయొద్దు! 11లో



ఇది ఆకివీడు మండలం పెదకాపవరంలో రూ.55 లక్షలతో నిర్మించనున్న బహుళ ప్రయోజన సామాజిక భవనం. తొలుత అధికారులు వేసిన అంచనాప్రకారం రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి నిధులు విడుదల చేశారు. తర్వాత స్లాబ్ స్థాయికి వచ్చాక నిధులు సరిపోవడంలేదని పనులు ఆపేశారు. దీంతో తిరిగి ఇదే భవనానికి రూ.45 లక్షలు, మరో రూ.10 లక్షలు ప్రహారికి మంజూరు చేశారు. టెండర్లు దశ దాటినా ఇప్పటివరకూ పనులు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు.

నిధులు పుష్కలం..
నిర్మాణాలు సగం సగం

- మూడేళ్లలో ముగ్గురు ఎంపీలకు రూ.35 కోట్లు
- రూ. 5.82 కోట్ల నిధులున్నా పనులు చేసేవారు కరవు

ఈనాడు, ఏలూరు

ఎంపీలు గ్రామాల అభివృద్ధి కోసం ప్రతిపాదించి సొమ్ము వెచ్చిస్తున్నా అంత వేగంగా క్షేత్ర స్థాయిలో పనులు జరగడం లేదు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు పలుమార్లు సమీక్షలు జరిపినా స్పందన అంతంతమాత్రంగానే కనిపిస్తోంది. జిల్లాలో ఏలూరు, నరసాపురాలకు ఎంపీలుగా మాగంటి వెంకటేశ్వరరావు (బాబు), గోకరాజు గంగరాజులు ప్రాతినిధ్యం వహిస్తుండగా రాజ్య సభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరో మూడు నియోజక వర్గాలకు ఎంపీగా మాగంటి మురళీమోహన్ ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ ఈ పనుల అధికారిక తంతు మొత్తం తూర్పుగోదావరి జిల్లా అధికారుల పర్యవేక్షణలో సాగుతోంది. ఎంపీలు వివిధ పనుల నిమిత్తం నిధులు విడుదల చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పనులు మాత్రం ఆశించినంత వేగంగా జరగడంలేదు.

ఏలూరు పరిధిలో

ఏలూరు ఎంపీగా మాగంటి వెంకటేశ్వరావు (బాబు) ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈయనకు ఇప్పటివరకూ సంవత్సరానికి రూ. 5 కోట్లు చొప్పున మూడేళ్లకు రూ. 15 కోట్లు కేటాయించాల్సి ఉంది. అయితే ఇప్పటివరకూ రూ. 10 కోట్లు మంజూరు కాగా తదుపరి కేటాయింపులను కూడా దృష్టిలో పెట్టుకుని ఎంపీ మాగంటి బాబు రూ. 11.43 కోట్లకు సంబంధించి 332 పనులు ప్రతిపాదించారు. దీనిలో ఇప్పటికి రూ. 9.04 కోట్ల విలువైన 125 పనులు పూర్తయ్యాయి.

నరసాపురం పరిధిలో

నరసాపురం పరిధిలో ఎంపీగా భాజపాకు చెందిన గోకరాజు గంగరాజు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈయనకు ఇప్పటివరకూ సంవత్సరానికి (మిగతా 2లో)



ఇది నరసాపురం పట్టణంలోని 8వ వార్డులో రాజ్యసభ సభ్యురాలు నిర్మలా సీతారామన్ సామాజికి భవనానికి రూ. 30 లక్షలు మంజూరు చేశారు. నిధులు సరిపోలేదని చెప్పి పనులు నిలిచి పోవడంతో తిరిగి మరో రూ. 17 లక్షలు నిర్మాణానికి, ప్రహరికి రూ.3 లక్షలు మంజూరు చేశారు. టెండర్ల దశ పూర్తయినా ఇప్పటికీ పనులు మాత్రం ప్రారంభంకాలేదు.

రొయ్యకు 'పరీక్ష'



- డాలర్ల పంటకు యాంటీబయోటిక్స్ భయం
- ఎంపెడాకు 'ఎలిసా పరీక్షా కేంద్రాలు' బదిలీ
- నాణ్యత పరిశీలనకు యూరోపియన్ ప్రతినిధులు

డాలర్ల పంటపై డేగకన్ను వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మన దేశం నుంచి ఎగుమతి అవుతున్న రొయ్యల్లో యాంటీబయోటిక్ అవశేషాలు బయటపడటమే దానికి ప్రధాన కారణం. మన రొయ్యలకు ప్రధాన మార్కెట్ యూరోపియన్ దేశాలు. ఆ దేశాలు మన ఉత్పత్తులను నిశితంగా పరిశీలిస్తున్నాయి. ఇప్పటికే పలు ఆంక్షలు విధించిన యూరోపియన్ యూనియన్‌కి చెందిన నిపుణుల బృందం ఈ ఏడాది నవంబరులో ఆంధ్రప్రదేశ్‌లో సందర్శించనుంది. అప్పటికీ పరిస్థితిలో మార్పు లేకపోతే మన రొయ్యల దిగుమతిపై పూర్తిగా నిషేధం విధిస్తారు. అదే జరిగితే అమెరికా, మరి కొన్ని దేశాలు కూడా వారి బాటలో నడిచే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దాని వల్ల రొయ్యల సాగు అనేది చరిత్రగా మిగిలిపోయే ప్రమాదం ఉంది.



భీమవరంలోని ఎలిసా పరీక్షా కేంద్రం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే:

ప్రస్తుత గడ్డు పరిస్థితుల్లో రొయ్యల సాగులో ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. యూరోపియన్ యూనియన్ అభ్యంతరాల నేపథ్యంలో ఇప్పటికే రాష్ట్రంలో ఏ ప్రాంతంలో ఏ రైతు చెరువులో ఎంత మేర ఆక్వా సాగు చేస్తున్నారనే విషయమై పూర్తి సమాచారాన్ని సేకరించే పనిని మత్స్య శాఖ, సముద్ర ఉత్పత్తులు ఎగుమతి అభివృద్ధి సంస్థ (ఎంపెడా) చేపట్టింది. దానిలో భాగంగా రెండు శాఖల అధికారులు తమ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ జీపీఎస్ యంత్రాల ద్వారా సమగ్ర వివరాలను శాటిలైట్‌కు అనుసంధానం చేస్తున్నారు. ఇటీవల ప్రైవేటు పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీలు చేసి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కేంద్రాలకు తాఖీదులు కూడా జారీ చేశారు. ప్రైవేటు పరీక్షా కేంద్రాలన్నీ తప్పనిసరిగా వెంటనే జీవో 49 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. తాజాగా కీలకమైన ఎలిసా రొయ్య పరీక్షా కేంద్రాలను ఎంపెడా పర్యవేక్షణలోకి తెస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఆగస్టు 1వ తేదీ నుంచి ఆ ఆదేశాలు అమల్లోకి వచ్చాయి.

ఎలిసా పరీక్షలే అత్యంత కీలకం: పట్టుబడి దశకు వచ్చిన రొయ్యల నమూనాలను సేకరించి వాటికి ప్రత్యేక పరీక్షలు చేస్తారు. వాటిలో ఎలాంటి యాంటీ బయోటిక్ అవశేషాలు లేవని నిర్ధారిస్తారు. దానినే ఎలిసా పరీక్ష అంటారు. తర్వాతే వాటిని ఎగుమతి సంస్థలు కొనుగోలు చేస్తాయి. అంటే రొయ్యల రంగానికి సంబంధించిన అత్యంత కీలక దశ ఇదే అని చెప్పవచ్చు. ఎంపెడా పదేళ్ల క్రితమే దీన్ని భీమవరంలో ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని (మిగతా 2లో)

జిల్లాలో రొయ్యల సాగు, ఉత్పత్తి, ఏటా ఆదాయం వివరాలు

సాగు విస్తీర్ణం	- 80 వేల ఎకరాలు
ఉత్పత్తి	- 2 లక్షల టన్నులు
ఆదాయం	- రూ.12 వేల కోట్లు
రాష్ట్రంలో..	
సాగు విస్తీర్ణం	- 4.60 లక్షల ఎకరాలు
ఉత్పత్తి	- 4.50 లక్షల టన్నులు
ఆదాయం	- 25 వేల కోట్లు

నిధులు పుష్కలం.. నిర్మాణాలు సగం సగం

(మొదటిపేజీ తరువాయి) రూ. 5 కోట్లు చొప్పున రూ.15 కోట్లు కేటాయించాల్సి ఉంది. ఇప్పటికి ఈయనకు రూ. 12.50 కోట్లు మంజూరయ్యాయి. తదుపరి కేటాయింపులను కూడా దృష్టిలో పెట్టుకుని ఈయన ఇప్పటివరకూ రూ. 13.42 కోట్లు విలువైన 333 పనులు ప్రతిపాదించారు. వీటిలో ఇప్పటికి రూ. 9.12 కోట్ల విలువైన 169 పనులు పూర్తిచేశారు.



ఇది ఆకివీడు మండలంలోని పెదకాపవరంలో రూ.12 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు. ఇక్కడ సుమారు రూ.60 లక్షలతో బైపాస్ రోడ్డు, గంటలరాయుడు పేట నుంచి కుందుగూడెం వరకూ మరో రూ.25 లక్షలతో మరో రహదారి, అంతర్గత రోడ్లను రూ.65 లక్షలతోనూ నిర్మిస్తున్నారు. ఇవన్నీ ఉపాధి హామీ నిధులు, రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి నిధులు అనుసంధానం చేసి చేస్తున్నారు. ఈ పనులన్నీ పురోగతిలో ఉన్నాయి.

రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి

భీమవరం పట్టణానికి చెందిన తోట సీతారామలక్ష్మి రాజ్యసభ సభ్యురాలిగా వ్యవహరిస్తున్నారు. ఈమెకు కూడా సంవత్సరానికి రూ.5 కోట్లు చొప్పున రూ. 15 కోట్లు రావాల్సిఉండగా వీటిలో రూ.12.50 కోట్లు విడుదలయ్యాయి. తదుపరి కేటాయింపులను అంటే నాలుగోసంవత్సరం కేటాయింపులను కూడా దృష్టిలో పెట్టుకుని ఈమె ఏకంగా రూ. 15.84 కోట్లు విలువైన 253 పనులు ప్రతిపాదించారు. వీటిలో ఇప్పటికి రూ. 11.02 కోట్లు విలువైన 136 పనులు పూర్తయ్యాయి.

స్పందించని అధికార యంత్రాంగం..

జిల్లాలో అధికశాతం పనులు రోడ్లు, సీసీ డ్రయిన్లకు కేటాయించారు. అయితే పనుల్లో రూ. 10 లక్షల లోపు పనులను నామినేషన్ పద్ధతిపై ఇస్తుండగా మిగిలిన పనులను టెండర్లు ద్వారా నిర్వహిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా పనులకు ప్రతిపాదనలు తమకు విడుదలైన నిధులకంటే అధికంగానే ఎంపీలు ప్రతిపాదనలు ఇస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో కొన్ని పనులు చురుగ్గా సాగడంలేదు. ఇప్పటివరకూ ముగ్గురు ఎంపీలకు మూడేళ్లకు కలిపి రూ. 35 కోట్లు విడుదలకాగా దీనిలో ఇంకా రూ. 5.82 కోట్లు నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. కలెక్టర్ కాటంనేని భాస్కర్ ప్రతీవారం ఎంపీ నిధులపై సమీక్ష జరుపుతూ పనులు ప్రగతిని ఆరా తీస్తుండటంతో ఇంజినీరింగ్ ఏజెన్సీలు కొంతవరకూ స్పందిస్తున్నట్లుగా తెలుస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు అంచనాల్లో లెక్కలు తప్పుతున్నట్లుగా తెలుస్తోంది. ఒక పనిని అంచనా వేస్తే దానికి ఆకృతి మార్చకుండా ఉంటే ఆ పని పూర్తికావాలి. ఒకవేళ ఆఖరి దశలో పనులు మిగిలితే రూ. 5 లక్షల నుంచి రూ. 6 లక్షలకు మించి కాకూడదు. కానీ ఇక్కడ స్లాబ్ దశ వరకూ కొన్ని పనులను తీసుకొచ్చి మధ్యలో నిలుపుదల చేసి వీటికి 50 శాతం నుంచి 100 శాతం అదనంగా కావాలని ప్రతిపాదిస్తున్నారు. దీనినిబట్టి చూస్తే క్షేత్రస్థాయిలో పనుల అంచనాల్లో అంత పారదర్శకత ఉన్నట్లుగా కనిపించడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అదీకాక కొన్ని పనులకు కొన్ని ఇంజినీరింగ్ విభాగాలు కమీషన్ సొమ్మును ముందుగానే గుత్తేదారుకు ఇస్తేనే ఆ దస్త్రాలకు సాంకేతిక అనుమతులు మంజూరు చేసి పని అనుమతి ఇస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అధికారుల కమీషన్లు, గుత్తేదారు మిగులు.. చూసుకుంటే కేవలం 60 శాతం నిధులు మాత్రమే పనికి వెచ్చించే అవకాశాలుంటున్నాయని దీనివల్ల నాణ్యత తక్కువవుతుందని పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక గుత్తేదారు వెల్లడించారు. ఇలా వివిధ రూపాల్లో నిధులు పక్కకు వెళ్లిపోవడం మూలంగానే ఒక పని ప్రతిపాదించాక ఆ పని ప్రతిపాదిత నిధులు సరిపోవడంలేదని, దీంతో పునః ప్రతిపాదనలు పెడుతున్నారు. దీనిపై సీపీవో బాలకృష్ణ 'ఈనాడు'తో మాట్లాడుతూ పనులపై ఎప్పటికప్పుడు సమీక్ష జరుగుతుందని వేగవంతానికి కలెక్టర్ ఆదేశాలు జారీచేస్తున్నారన్నారు.

రొయ్యకు 'పరీక్ష'

(మొదటిపేజీ తరువాయి) నెల్లూరు, ఒంగోలు, మచిలీపట్నం, అమలాపురం, కాకినాడల్లో కూడా నెలకొల్పింది. ఈ ఎలిసా ప్రయోగశాలల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించింది. ఆ సంస్థలు పరీక్షలు సక్రమంగా చేయడంలేదు. ఈ కారణంగానే విదేశాలకు పంపిన సమయంలో మన ప్రాంత రొయ్యల్లో యాంటీబయోటిక్స్ అవశేషాలు ఉన్నట్లు తేలుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది ఆక్వా రంగం మనుగడకే ముప్పుగా మారడంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ఎలిసా ప్రయోగశాలల నిర్వహణను ఎంపెడాకు అప్పగించింది. ఇక నుంచి ప్రతి దశలోను ఎంపెడా తగిన జాగ్రత్తలు తీసుకుంటేనే డాలర్ల పంటకు మనుగడ. ఎంపెడాకు సిబ్బంది కొరత ఉంది. ఈ కారణంగానే గతంలో ప్రైవేటు సంస్థలకు పరీక్షలు నిర్వహించే బాధ్యత ప్రభుత్వం అప్పగించింది. కొత్త నిర్ణయం తీసుకోవడమే కాదు దాన్ని పూర్తిగా అమలు చేసేందుకు అవసరమైన సిబ్బందిని నియమించాలి. మౌలిక వసతుల ఏర్పాటుపై తక్షణం ప్రభుత్వం దృష్టి సారించాల్సి ఉంది.



పట్టుబడి పట్టిన రొయ్యలు

ఫీజులు కూడా తగ్గింపు

ఎలిసా ప్రయోగశాలల్లో రొయ్యల నమూనాల పరీక్షకు సాగుదారులు కొంత రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఆ ఫీజులను గతంలో కన్నా ఇప్పుడు తగ్గిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఎంపెడా అధికారులు చెబుతున్నారు. గతంలో ఒక నమూనాను పరీక్షించేందుకు రూ.2478 తీసుకునేవారు. ప్రస్తుతం దానిని రూ1500 తగ్గించారు. భీమవరంలో కొన్ని ఎగుమతి సంస్థలు సొంతంగా ఎలిసా పరీక్ష పరికరాలు సమకూర్చుకున్నాయి. ఆయా సంస్థలు కూడా సొంతంగా మరో సారి నమూనాలను పరీక్షించిన తర్వాతే రొయ్యలను కొనుగోలు చేసుకుంటున్నాయి. పరీక్ష పరికాల విలువ ఎక్కువ. పైగా వాటిని వి దేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి.

ప్రతి ఒక్కరి బాధ్యత



ఆక్వా రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దానిపై ఆధారపడిన ప్రతి ఒక్కరిపై ఉంది. ప్రస్తుతం ఎగుమతిదారులు, రైతులు, సంబంధిత శాఖల అధికారులు దృష్టి సారించాలి. ప్రధానంగా రైతులు సాగులో జాగ్రత్తలు తీసుకోవాలి. ఇతర దేశాలకు ఎగుమతి చేయడం ఒక్కటే మార్గం కాబట్టి ఆ దిశగా అందరూ ఆలోచించాలి. ఎప్పటికప్పుడు నిపుణుల సలహాలతో సాగు చేయాలి. ఈ రంగాన్ని కాపాడుకునేందుకు మా వంతుగా మేము కూడా కృషి చేస్తున్నాం. గతంలో యాంటీబయోటిక్స్ వల్ల జపాన్, ఆస్ట్రేలియా మార్కెట్‌లను కోల్పోయాం. ప్రస్తుతం యూరోపియన్, అమెరికా మార్కెట్‌లు తిరస్కరిస్తే ఆక్వా రంగానికి మనుగడ ఉండదు.

- తోట జగదీష్, రొయ్య ఎగుమతిదారుల జాతీయ సంఘం ప్రతినిధి (ఏపీ రీజియన్), భీమవరం

దళారుల మాటలు నమ్మవద్దు: డీసీహెచ్‌ఎస్

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: స్టాఫ్‌నర్సుల నియామకాల ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని.. ఈ విషయంలో ఎవరూ దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయ అధికారి(డీసీహెచ్‌ఎస్) కె.శంకరరావు తెలిపారు. ఒప్పంద పద్ధతిలో 25 మంది స్టాఫ్‌నర్సుల నియామకానికి ప్రకటన ఇవ్వగా గడువు నాటికి 2,115 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వీటిని పరిశీలించి త్వరలో మెరిట్‌లిస్టు పెడతామన్నారు. కొన్ని ధ్రువీకరణ పత్రాలు సమర్పించని వారు ఉంటే అలాంటి వారికి వాటిని అందజేసేందుకు అవకాశం ఇస్తామని, అభ్యంతరాలున్నా తెలియజేయవచ్చని తెలిపారు.



దరఖాస్తులను పరిశీలిస్తున్న డీసీహెచ్‌ఎస్ శంకరరావు

వైద్యుల నియామకాలకు 23న ముఖాముఖీలు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఇద్దరు గైనకాలజిస్టులు, ఏడుగురు చిన్నపిల్లల వైద్యుల నియామకానికి ఈనెల 23న ముఖాముఖీలు జరుగుతాయని డీఎంహెచ్‌వో కోటేశ్వరి తెలిపారు. అభ్యర్థులు ఆరోజు ఉదయం 10 గంటలకు ఏలూరులోని జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయానికి ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

స్నేహితుడు లేడని... మేమున్నామని..

కొవ్వూరు గ్రామీణ(మెరకవీధి), న్యూస్‌టుడే: అకాల మరణం చెందిన స్నేహితుని కుటుంబానికి ఆ విద్యార్థులు ఆసరాగా నిలిచారు. స్థానిక ఏబీఎన్, పీఆర్ఆర్ కళాశాలలో బీఎస్సీ మూడవ సంవత్సరం చదువుతున్న జి.సత్తిపండు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ తెలిసిన కళాశాలలోని తోటి విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఆ కుటుంబానికి అందె వచ్చిన కొడుకు చేజారిపోయాడని తల్లడిల్లిపోయారు. చేయి చేయి కలిపారు. విరాళాలు సేకరించారు. కళాశాల అధ్యాపకులతో సహా కొంత సొమ్మును ఇచ్చారు. మొత్తం రూ.61,200 నగదును సేకరించారు. కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థుల ఐకమత్యాన్ని అభినందించారు. తానే స్వయంగా సత్తిపండు స్వగ్రామమైన దేవరపల్లి మండలం త్యాజంపూడికి వెళ్లి తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు, వెంకట లక్ష్మిలకు అందచేశారు.



సూరాపురం వద్ద అరటి పంటలోకి చేరిన నీరు

నీటమునిగిన పంట చేలు

ఉద్ధృతంగా ప్రవహిస్తున్న తాడిపూడి కాలువ

సూరాపురం(నిడదవోలు), న్యూస్‌టుడే: తాడిపూడి కాలువ నుంచి నీటి ఉధృతి పెరగడంతో నిడదవోలు మండలంలోని సూరాపురం తదితర గ్రామాల్లోని పంటచేలు నీట మునుగుతున్నాయి. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత వారం రోజులుగా నీరంతా పంటచేలలోకి చేరడంతో అరటి పంట దెబ్బతినే పరిస్థితి నెలకుంది. అరటి పంట నీటిలో ఉండటంతో చెట్లు వడలి కుళ్లిపోతున్నాయి. వరిపంట కూడా చాలా వరకు నీటిలోనే ఉంది. రైతులు ఎరువులు వేయలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం పంట చాలా కీలక దశలో పిలకలు తొడుగుతుంది. పంటను ఇప్పుడు సంరక్షించుకోలేక పోతే పంటకు తీవ్ర నష్టం వాటిల్లి దాని ప్రభావం దిగుబడిపై చూపుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోకో పంటకు కూడా నష్టం తప్పదని రైతులు వాపోతున్నారు. కాలువలను పూర్తి స్థాయిలో తవ్వక పోవడమేన దీనికి కారణమని రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం పంటచేలు ముంపునకు కారణమైన కాలువను యర్నగూడెం రహదారి వరకు మాత్రమే తవ్వి వదిలేశారు. అక్కడి నుంచి శంకరాపురం వరకు తవ్వాల్సి ఉంది. కానీ తవ్వకపోవడంతో ఈ నీరంతా తిరిగి వెనక్కి వస్తోంది. అరటిపంటకు నష్టం వాటిల్లుతుండటంతో కొందరు రైతులు ఇంజన్‌లు ఏర్పాటు చేసుకుని నీటిని బయటకు తోడుతున్నారు. రోజుకు పది లీటర్ల వరకు డీజిల్ ఖర్చుతుందని ఆవేదన చెందుతున్నారు.

పర్యాటక కేంద్రంగా పేరుపాలెం తీరం: మంత్రి పైడికొండల

పేరుపాలెంసౌత్ (మొగల్తూరు), న్యూస్‌టుడే: పేరుపాలెం సౌత్‌లోని తీరప్రాంతం ఆధ్యాత్మికంగా, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందనుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. బుధవారం గ్రామంలోని కనకదుర్గాబీచ్‌లో రూ.కోటితో నిర్మించనున్న మత్స్యనారాయణస్వామి, అష్టలక్ష్మి ఆలయాల నిర్మాణానికి ఎంపీ గోకరాజు గంగరాజు, శాసనసభ్యుడు బండారు మాధవనాయుడితో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం తీరంలో రూ.1.50కోట్లతో ఏర్పాటు చేస్తున్న రిసార్ట్సు నిర్మాణాలను మంత్రి పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. పారాదీప్ నుంచి చెన్నై పోర్టు వరకూ ఉన్న తీరప్రాంత గ్రామాల్లో మత్స్యనారాయణస్వామి దీక్ష చేసిన వారంతా ఇక్కడకు వచ్చేలా సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. తీరానికి వచ్చే పర్యాటకుల పట్ల ప్రేమతో ఉండాలని, పర్యాటకం అభివృద్ధి చెందితే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. దేవాదాయశాఖ నిబంధనల మేరకు ఆలయ నిర్మాణంలో 33శాతం ప్రజా విరాళాలు ఉండాలన్నారు. మత్స్యనారాయణ స్వామి ఆలయ నిర్మాణం పూర్తిగా దేవాదాయ శాఖే భరిస్తుందన్నారు. ఆలయ నిర్వహణ బాధ్యతలను స్థానికులే చూసుకోవాలని ఆయన సూచించారు. నరసాపురం వద్ద వశిష్ఠ గోదావరిపై వంతెన నిర్మాణం చేయడానికి నిధులు మంజూరైనా అది పూర్తవడానికి ఏడేళ్ల వరకూ పట్టే అవకాశం ఉందన్నారు. ఈ లోపు ప్రజలు ఇబ్బంది పడకుండా ఫ్లోటింగ్ వంతెన నిర్మాణానికి కృషిచేయాలని వేదికపై ఉన్న ఎంపీ గంగరాజును మంత్రి మాణిక్యాలరావు కోరారు. స్థానిక ఎమ్మెల్యే మాధవనాయుడు చిరునవ్వుతో నియోజకవర్గ అభివృద్ధికి వందల కోట్ల నిధులు తీసుకువస్తున్నారని కితాబిచ్చారు. ఎంపీ గంగరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పర్యాటక కేంద్రాల జాబితా చదివారని, దానిలో పేరుపాలెం తీరం ప్రస్తావన లేకపోవడం తనను బాధించిందన్నారు. ఇది చెన్నైలోని మెరీనా తీరం కంటే అహ్లాదకరమైందన్నారు. ప్రమాద ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపడితే అంతర్జాతీయంగా పర్యాటకులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాంతంలో తాను కొనుగోలు చేసిన నాలుగు ఎకరాల్లో పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేసి దానిపై వచ్చే ఆదాయాన్ని ఈ ప్రాంత అభివృద్ధికే వెచ్చిస్తామన్నారు. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవద్దని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన వివరించారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తీరం అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాలని ఎమ్మెల్యే మాధవనాయుడు ఎంపీ, మంత్రిలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కత్తిమండ ముత్యాలరావు, జడ్పీటీసీ సభ్యుడు గుబ్బల నాగరాజు, సర్పంచులు మేళం బన్ను, కవురు ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.



మత్స్యనారాయణస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి మాణిక్యాలరావు

భీమవరం పట్టణంలోని ఏ వార్డులో పరిశీలించినా నీరందడం లేదని, నీరు దుర్వాసన వస్తుందని ప్రజలు ఆరోపిస్తుంటారు. దీనికి అధికారులు ఏం చెబుతారంటే చర్యలు తీసుకుంటాం.. సమస్య పరిష్కరిస్తాం. వారి మాటల్లో నిజం లేదని చెప్పేందుకు ఇవే నిదర్శనం.

చిత్త 'శుద్ధి ఉంటే కదా'

ఇది భీమవరంలో మంచినీటి వ్యవస్థ తీరు

ఓవర్ బ్రిడ్జి దిగువన ఉన్న ట్యాంకు



ఈ చిత్రంలో ఉంది ఒకటో పట్టణ పరిధిలోని ఓవర్ బ్రిడ్జి దిగువన ఉన్న ట్యాంకు. 1982లో అప్పటి పురపాలక సంఘాధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు హయాంలో నిర్మించారు. దీనిని ప్రతి నెలా శుభ్రం చేయాలి. ట్యాంకు పైకి ఎక్కే మెట్లు శిథిలమైపోయాయి. గతంలో ఇనుప ఊచలతో మెట్లు ఏర్పాటు చేశారు. ఈ ట్యాంకు ఎలాగో శిథిలమైంది. ఎప్పుడైనా కూలిపోయేలా ఉంది. దాంతో ఎక్కేవారు లేకపోవడంతో నీరు శుభ్రం చేయకుండానే విడుదల చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అందుకే ఎప్పుడు శుభ్రం చేశారో, మళ్లీ ఎప్పుడు చేస్తారో తెలిపే బోర్డు కూడా ఖాళీగా దర్శనమిస్తుంది.



ఖాళీగా ట్యాంకును శుభ్రం చేసే వివరాలు బోర్డు



విరిగిపోయిన మెట్లు



బుధవారం మార్కెట్‌లోని ట్యాంకు

ఈ చిత్రం చూడండి.. బుధవారం మార్కెట్‌లోని ట్యాంకు. 1975లో నిర్మించారు. దీని పైకి ఎక్కాలంటే సాహసం చేయాల్సిందే. ఎందుకంటే మెట్ల భాగం ట్యాంకు నుంచి వేరైంది. దాంతో శుభ్రం చేయకుండానే నీటిని వదులుతున్నారని, వాటిని వాడకానికి ఉపయోగించుకుని తాగేందుకు కొనుగోలు చేస్తున్నామని ప్రజలు వాపోతున్నారు.

- ఈ రెండు ట్యాంకుల ద్వారా పట్టణంలోని 28 వార్డుల్లో సుమారు 90 వేల మందికి నిత్యం తాగునీటిని సరఫరా చేస్తుంటారు.



నిరుపయోగంగా ఉన్న ఇనుప మెట్లు

చేయాల్సింది ఇలా

నిబంధనలు అనుసరించి నెలకోసారి ట్యాంకులను శుభ్రం చేయాల్సి ఉంటుంది. నాచు, మట్టి, ఇసుక, చెత్త, బ్లీచింగ్ తెట్టు తొలగించాలి. మెట్లు ఎక్కేందుకు లేవంటూ వదిలేస్తున్నారు. నేరుగా కుళాయిలకు నీటిని విడుదల చేయడంతో దుర్వాసన తప్పడం లేదు.

నిర్మిస్తాం.. బాగు చేయిస్తాం

13వ ఆర్థిక సంఘ నిధులు రూ.2.5 కోట్లతో ఓవర్‌బ్రిడ్జి దిగువన ఉన్న ట్యాంకు స్థానంలో కొత్తది నిర్మించనున్నాం. ఈ పనులను త్వరలోనే ప్రారంభిస్తాం. బుధవారం మార్కెట్‌లోని ట్యాంకు మెట్లు వెంటనే మరమ్మతులు చేయిస్తాం.

- టీవీ నారాయణరావు, పురపాలక డీఈ

మనం ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తే దానిని ఎంతో జాగ్రత్తగా చూసుకుంటాం. రూ.లక్షల విలువైంది అయితే చెప్పనవసరం లేదు. మరి.. భీమవరం పట్టణంలో చూడండి ఎంత విలువైన పరికరం అయినా గాలికి వదిలేస్తారు.



రూ.10 లక్షల విలువైన జనరేటర్ ఇలా

ఎందుకంటే అది ప్రజల సొమ్మే కదా.. భీమవరం హెడ్ వాటర్ వర్క్స్‌లో రూ.10 లక్షలతో 250 కేవీ జనరేటర్‌ను నాలుగేళ్ల క్రితం కొనుగోలు చేశారు. అప్పట్నుంచి ఇప్పటి వరకు దానికి రక్షణ లేకపోవడంతో తరచూ మరమ్మతులకు గురవుతుంది. ప్రస్తుతం దానిపై ఒక బరకం రక్షణగా ఉంచడం కొసమెరుపు.

బుధవారం మార్కెట్‌లోని సర్వీస్ రిజర్వాయర్ పక్కన రూ.7 లక్షలతో 125 కేవీ జనరేటర్ పరిస్థితి మరీ దారుణం. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తోంది. విద్యుత్తు కోతల సమయంలో మంచినీటి సరఫరా కోసం ఈ జనరేటర్లను కొని ఇలా వదిలారు.



బుధవారం మార్కెట్‌లో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ..

ఈ విషయమై పురపాలక డీఈ తోట నారాయణరావు మాట్లాడుతూ రక్షణ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని పురపాలక సంఘ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు ఆదేశించారని చెప్పారు. ప్రస్తుతం జనరేటర్లు వినియోగంలో ఉన్నాయని వివరించారు.

- న్యూస్‌టుడే, భీమవరం పట్టణం

ఈ షెడ్డును చూడండి. భీమవరం పట్టణంలోని లక్షలాది మందికి మంచినీటిని సరఫరా చేసే అధికారి కార్యాలయం. దీనిని చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే. బుధవారం మార్కెట్‌లోని ట్యాంకు పక్కన ఉన్న ఈ షెడ్డు కొంత కాలం క్రితమే శిథిలమైంది. రేకులు విరిగిపోవడంతో పైకప్పును కొబ్బరి ఆకులతో కప్పారు. వర్షం కురిస్తే గొడుగు వేసుకుని షెడ్డులో కూర్చోవాల్సిందే. దస్త్రాలు ఎండకు ఎండుతూ, వర్షానికి తడుస్తూ పడి ఉండటం కొసమెరుపు. నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో పరిశీలనకు వచ్చే అధికారులు అందులోనే ఉంటూ హాజరు, వివరాలు నమోదు చేసుకుని వెళ్తుండటం విశేషం. దీనిపై డీఈ టీవీ నారాయణరావు మాట్లాడుతూ రూ. 4.5 లక్షలతో శాశ్వత భవనం నిర్మించేందుకు నిధులు కేటాయించారని, పనులు త్వరలో చేపడతామన్నారు.



ఇదే అధికారుల కార్యాలయం



లోపల శిథిలమై రేకులు ఇలా, ఆకులు వేసిన దృశ్యం



విజ్జేశ్వరం హెడ్‌స్లూయిస్ నుంచి విడుదల చేస్తున్న సాగునీరు

సాగునీటి విడుదల పెంపు

నిడదవోలు, న్యూస్‌టుడే: పశ్చిమడెల్టా కాలువలకు సాగునీటి విడుదలను క్రమంగా పెంచుతున్నారు. జిల్లాలో అక్కడక్కడ కురుస్తున్న వర్షాల కారణంగా ముందస్తు చర్యల్లో భాగంగా డెల్టా కాలువలకు నీటి విడుదలను నియంత్రించారు. దీనిలో భాగంగా బుధవారం ఉదయం 5000 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేయగా, సాయంత్రానికి మరో 1000 క్యూసెక్కులు అదనంగా పెంచి 6000 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేస్తున్నారు. గోదావరి పరిధిలోని మూడు డెల్టాలకు 12900 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేస్తున్నారు. దీనిలో భాగంగా పశ్చిమడెల్టా పరిధిలోని ఏలూరు కాలువకు 825 క్యూసెక్కులు, అత్తిలి కాలువకు 355 క్యూసెక్కులు, జిఅండ్‌వి కాలువకు 721 క్యూసెక్కులు, నరసాపురం కాలువకు 1469 క్యూసెక్కులు, ఉండి కాలువకు 1584 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేస్తున్నారు. ఇదిలా ఉండగా గోదావరికి అదనపు జలాలు వచ్చి చేరుతుండటంతో ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి బుధవారం 1,40,966 క్యూసెక్కుల అదనపు జలాలను సముద్రంలోకి వదులుతున్నారు. దీనిలో భాగంగా ధవళేశ్వరం ఆర్మ్ వద్ద 10.20 అడుగులకు నీటి మట్టం చేరింది. ధవళేశ్వరం ఆర్మ్ నుంచి 42559 క్యూసెక్కులు, ర్యాలీ ఆర్మ్ నుంచి 50741 క్యూసెక్కులు, మద్దూరు ఆర్మ్ నుంచి 26837 క్యూసెక్కులు, విజ్జేశ్వరం ఆర్మ్ నుంచి 20829 క్యూసెక్కుల అదనపు జలాలను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.



అధికారులతో మాట్లాడుతున్న మత్స్యశాఖ జేడీ

మత్స్యకారుల అభ్యున్నతి కోసమే కేజ్‌కల్చర్

మత్స్యశాఖ జేడీ అంజలి

ఎర్రకాలువ జలాశయం(జంగారెడ్డిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రభుత్వం మత్స్యకారుల అభ్యున్నతికి ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎస్.అంజలి తెలిపారు. జంగారెడ్డిగూడెం మండలంలోని ఎర్రకాలువ జలాశయం వేగవరం సమీపంలో రూ.80 లక్షలతో ఏర్పాటు చేసిన కేజ్ కల్చర్ రెండో యూనిట్ పనులను మంగళవారం సాయంత్రం జేడీ పరిశీలించారు. నిర్మాణంలోని లోపాలను గమనించి వారనాసి నుంచి వచ్చిన టెక్నీషియన్ ధసన్‌కుమార్‌తో చర్చించి త్వరితగతిన యూనిట్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ గతంలో ప్రయోగాత్మకంగా జలాశయంలో కేజ్‌కల్చర్ ఏర్పాటు చేసి, తిలాపియా చేపల పెంపకం ప్రారంభించామని అయితే వాటి దిగుబడి ఆశాజనంగా లేక పోవడంతో ఈ ఏడాది మేజరు క్రాప్ (శీలావతి, బచ్చు,గడ్డు) జాతులకు చెందిన చేపపిల్లల పెంపకం చేపడుతున్నట్లు వివరించారు. అనంతరం మత్స్యకారులకు, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీవో మస్తాన్ రామ్‌ప్రసాద్, ఎంపీఈఏలు, మత్స్యకారులు పాల్గొన్నారు.

దెందులూరు

గ్రామదర్శిని

కాట్లంపూడి: కాట్లంపూడిలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట గల రోడ్డులో మురుగునీరు పోయే సిమెంటు తూరలు శిథిలమై మురుగు నీరు రహదారిమీదకు ప్రవహిస్తోండటం వల్ల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కరించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

మాదేపల్లి: మాదేపల్లిలో పోణంగిపుంతకు కల్వర్టు నిర్మాణం పూర్తయినా రహదారి పనులు చేపట్టకపోవటం వల్ల తాత్కాలిక రహదారిలో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

చాటపర్రు: చాటపర్రు కొమడవోలు అడ్డరోడ్డు కూడలిలో ప్రధాన రహదారి గుంతలు పడి ప్రమాదకరంగా మారిందని, రహదారికి మరమ్మతులు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

పెదపాడు, న్యూస్‌టుడే:

కేశవరాయుడుపాలెం, రామచంద్రపురం (పెదపాడు), న్యూస్‌టుడే: గ్రామంలోని పలు కాలనీల్లో వీధి దీపాలు వెలగడం లేదని కాలనీవాసులు తెలిపారు. మరమ్మతులు చేయించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. మరమ్మతులు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని సర్పంచి ఖండవల్లి ఏసుకుమారి తెలిపారు.

పాతముప్పర్రు, జయపురం: పాతముప్పర్రు నుంచి జయపురం వెళ్లే జడ్పీ రహదారి అధ్వానంగా తయారైందని గ్రామస్థులు తెలిపారు. రహదారిని నిర్మించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సర్పంచి కొండే జ్యోజిలత తెలిపారు.

జాన్ ములగాడ సేవలు నిరుపమానం

దుగ్గిరాల(పెదవేగి)న్యూస్‌టుడే: పేద ప్రజలకు బిషప్ జాన్ ములగాడ అందించిన సేవలు నిరుపమానమని ఆర్‌సీఎం సంస్థల వికార్ జనరల్ ఫాదర్ తోట గాబ్రియేలు అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాలలోని సెయింట్ జోసెఫ్ దంత వైద్య విద్య కళాశాలలో బిషప్ దివంగత జాన్ ములగాడ 9వ వర్ధంతి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్, కార్యదర్శి ఫాదర్ నెల్లి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాన్ ములగాడ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్య, వైద్యం, సేవా కార్యాక్రమాల ద్వారా ఉభయ గోదావరి జిల్లాల్లో ఎంతో మందికి జీవనోపాధి కల్పించారన్నారు. కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ అమృతరాజు, ఏవో బల్తజార్, ప్రిన్సిపల్ డాక్టరు ఎన్. స్లీవరాజు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



జాన్ ములగాడ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఫాదర్‌లు తోట గాబ్రియేలు, నెల్లి జార్జి

వేధింపుల భర్తపై కేసు నమోదు

గుడిపాడు (పెదపాడు), న్యూస్‌టుడే: అదనపు కట్నం తీసుకురమ్మంటూ వేధింపులకు పాల్పడుతున్న భర్తపై కేసు నమోదు చేసినట్లు పెదపాడు ఎస్సై కె.రామకృష్ణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుడిపాడు గ్రామానికి చెందిన ఘంటసాల బాపూజీ తన భార్య రజనీని గత కొంతకాలంగా అదనపుకట్నం తీసుకురావాలంటూ తల్లిదండ్రులతో కలిసి శారీరకంగా మానసికంగా వేధిస్తున్నాడు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో భర్తతోపాటు అత్తమామలపై బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

సినిమాలు

ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	**నేనే రాజు నేనే మంత్రి**
విజయలక్ష్మి విమ్యాక్స్2	**గ్రీన్‌కార్డు**
అంబిక లిటిల్	**టాయిలెట్**
అంబిక డీలక్స్	**నేనే రాజు నేనే మంత్రి**
అంబికామినీ	**జయ జనాకి నాయక**
సత్యనారాయణ మినీ	**గౌతమ్‌నంద**
సత్యనారాయణ	**లై**
సాయిబాలాజీ	**లై**
బాలాజీ	**జయ జనకి నాయక**
క్రాంతి	**జయ జనకి నాయక**

కైలాస భూములపై కనికరం..

అభివృద్ధికి నిధులు

పెదపాడు, న్యూస్‌టుడే:

ప్రతి గ్రామ పంచాయతీలోని శ్మశానవాటికల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చేయూతనిస్తోంది. ఉపాధి హామీ పథకం నిధులతో కనీస వసతులు కల్పించాలన్న సంకల్పంతో మండలంలోని 23 పంచాయతీలకు నిధులు విడుదల కానున్నాయి. గతంలో కొన్ని గ్రామాల్లో పంచాయతీలు శ్మశానవాటికల అభివృద్ధికి తాత్కాలికంగా చర్యలు తీసుకున్నారు. అవి పూర్తిస్థాయిలో జరగకపోవడంతో ఇప్పుడు ప్రభుత్వం ఇస్తున్న నిధులతో శ్మశానవాటికల్లో మౌలిక వసతులు ఏర్పాటు కానున్నాయి.

కనీస వసతుల ఏర్పాటు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఒక్కొక్క శ్మశానవాటికలో అభివృద్ధికి రూ.6.20లక్షల నుంచి రూ. 6.40 లక్షల వరకు కేటాయించనున్నారు. ఆ నిధులతో సుమారు 40 అడుగుల మేర ప్రహరీ, ఆర్చి నిర్మించి గేట్ ఏర్పాటు చేయాలి. లోపలి వైపు షెడ్లు, ప్లాట్‌ఫాం, దుస్తులు మార్చుకునేందుకు రెండు గదులు మధ్యలో మొక్కల పెంపకం చేపట్టాలి. దాతల సహకారం లభిస్తే మూడువైపులా ప్రహరీ నిర్మాణంతోపాటు మరిన్ని సౌకర్యాలు కల్పించుకోవచ్చు. దాతల సహకారం లభించకపోతే శ్మశానం ఆక్రమణలు జరగకుండా మూడువైపులా మొక్కలతో కూడిన కంచెను ఏర్పాటు చేస్తారు.

శ్మశాన వాటికలను అభివృద్ధి చేసుకోవాలి: ప్రభుత్వం అందించే ప్రోత్సాహంతో మండలంలోని 23 పంచాయతీలు శ్మశానవాటికల అభివృద్ధికి ముందుకు రావాలి. అందుకు అనుగుణంగా వారితో సమావేశం ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని కోరతామని ఎంపీడీవో ఎస్.ఆశీర్వాదం తెలిపారు.



పాతపెదపాడులో అభివృద్ధి చేయాల్సిన శ్మశానవాటిక



కొత్తముప్పర్రులో ముళ్లకంపలతో శ్మశానవాటిక

ఆకట్టుకున్న కోలాట నృత్యాలు

గార్లమడుగు(పెదవేగి)న్యూస్‌టుడే: పెదవేగి మండలం గార్లమడుగు పంచాయతీ శివారు వెంకట కృష్ణాపురంలోని కృష్ణుని ఆలయం వద్ద మంగళవారం రాత్రి చేసిన కోలాట నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కృష్ణాష్టమి సందర్భంగా పెదవేగి, సూర్యారావుపేట, కూచింపూడి, న్యాయంపల్లి గ్రామాలకు చెందిన భజన సమాజ బృందాలకు చెందిన 250 మంది ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. భక్తి గీతాలకు అనుబంధంగా చేసిన వివిధ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెదవేగి సహకార సంఘం అధ్యక్షులు ఉండవల్లి వెంకట్రావు, తెదేపా నాయకులు తాతా సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



కోలాట నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

విద్యార్థులకు బూట్లు, బెల్టులు,. టైలు పంపిణీ

శ్రీరామవరం(దెందులూరు)న్యూస్‌టుడే: దెందులూరు మండలం శ్రీరామవరంలోని రెండు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు మొత్యారి నరసింహ శోభన్‌బాబు(నాని) బూట్లు, టైలు, బెల్టులను బుధవారం అందించారు. మొత్తం 120 మంది విద్యార్థులకు సంబంధించి రూ.32 వేలు వ్యయంతో వీటిని సమకూర్చారు. బుధవారం ఆయా పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంఈవో ఎస్.సత్యనారాయణతో కలిసి వీటిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎంఈవో మాట్లాడుతూ గ్రామాల్లో దాతలు ఇలా ముందుకు వస్తే విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు ఏర్పడతాయన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.రత్నప్రసాద్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు టైలు, బెల్టులు, బూట్లు అందిస్తున్న శోభన్‌బాబు, సత్యనారాయణలు

18న తపాల స్టాంపుల ప్రదర్శన

ఏలూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: తపాలశాఖ ఆధ్వర్యంలో ఈనెల 18న సత్రంపాడు సిద్ధార్థ విద్యాలయలో స్టాంపుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తపాలశాఖ ఏలూరు డివిజన్ పర్యవేక్షకుడు ఎస్ఎమ్ఎస్ఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. ఈ ప్రదర్శనలో వివిధ రకాల తపాలా స్టాంపులు, మైస్టాంపులను ఉంచుతామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శ్రీవారికి వెండి అభిషేక పాత్రలు

ఆర్‌ఆర్‌పేట ఏలూరు ఆధ్యాత్మికం న్యూస్‌టుడే: ఆర్‌ఆర్‌పేట శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి స్థానికులు బొప్పన వెంకటరాజా, వాణి దంపతులు 800 గ్రాముల బరువున్న రెండు వెండి అభిషేక పాత్రలు సమర్పించారు. ఆలయ ఛైర్మన్ శలా మాణిక్యాలరావు, ఈవో భూపతిరాజు కిషోర్‌కుమార్, అర్చకుడు కిళాంబి మారుతీ శ్రీనివాసరామానుజాచార్యులకు బుధవారం వీటిని అందజేశారు. వీటి విలువ రూ.32,800లు ఉంటుందని ఆలయ ఈవో తెలిపారు.

వైభవంగా నందోత్సవం

అగ్రహారం(ఏలూరు ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యాన అగ్రహారంలోని గీతా భవనంలో బుధవారం నందోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఇస్కాన్ ప్రతినిధి రాధావల్లభ్‌దాస్ ఈ సందర్భంగా శ్రీలప్రభుపాదుల చరితను వివరించారు. ఉదయం బలరామకృష్ణులకు, శ్రీలప్రభుపాదులకు పుష్పాభిషేకం చేశారు. భక్త బృందం ఆధ్వర్యంలో కీర్తనలను గానం చేశారు. అనంతరం మహాన్నప్రసాద వితరణ చేశారు.

నేటి నుంచి స్వయం ఉపాధి సోపానం ముఖాముఖీలు

పెదపాడు, న్యూస్‌టుడే: మండలంలోని స్వయం ఉపాధి సోపానం కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 17వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ముఖాముఖీలు జరుగుతాయని ఎంపీడీవో ఎస్.ఆశీర్వాదం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 23 పంచాయతీలకు గాను మొత్తం 13 బ్యాంకుల అధికారులు ముఖాముఖీలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ఆయన వెల్లడించారు. కాపు రుణాల కోసం 100 యూనిట్లు, బీసీ కార్పొరేషన్‌కు 126 యూనిట్లు, ఎస్సీ వారికి 172 యూనిట్లు, ముస్లిం మైనారిటీ వారికి 6 యూనిట్లు, క్రిస్టియన్ మైనారిటీ వారికి 37 యూనిట్లు, ఎస్టీ వారికి 28 యూనిట్లు, వడ్డెర వారికి 2 యూనిట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులకు ఇప్పటికే సమాచారం అందించామని ముఖాముఖీలకు ఆయా తేదీల్లో ఆయా గ్రామాల అభ్యర్థులు హాజరుకావాలని ఆయన కోరారు.

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: స్వయం ఉపాధి సోపానంలో ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ల నుంచి రుణాలు పొందేందుకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 17 నుంచి 31 వ తేదీ వరకు ముఖాముఖీలు నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న బ్యాంకులు సూచించిన తేదీల వారీగా ముఖాముఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖాముఖీలకు హాజరయ్యే అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తుతోపాటు రేషన్, ఆధార్, బ్యాంకు, కుల ధ్రువీకరణ పత్రాల నకళ్లు తీసుకురావాలని కోరారు.

పెదవేగి, న్యూస్‌టుడే: స్వయం ఉపాధి సోపానంలో రుణాలు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 17వ తేదీ నుంచి స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ముఖాముఖీలు నిర్వహించనున్నారు. 17వ తేదీన పెదవేగి ఇండియన్ బ్యాంకు పరిదిలోని గార్లమడుగు, కొప్పులవారిగూడెం, పెదవేగి, లక్ష్మీపురం గ్రామాలకు చెందిన వారికి 18వ తేదీన ఇదే బ్యాంకు పరిధిలోని కూచింపూడి, న్యాయంపల్లి, రామశింగవరం గ్రామాలకు చెందిన వారికి, 19వ తేదీన విజయరాయి ఎస్‌బీఐ పరిదిలోని బాపిరాజుగూడెం, నడిపల్లి, జానంపేట, కొండలరావుపాలెం, రాట్నాలకుంట, రాయన్నపాలెం గ్రామాలకు చెందిన వారికి ముఖాముఖీలు నిర్వహిస్తారు.

దెందులూరు మండలంలో ..

దెందులూరు, న్యూస్‌టుడే: దెందులూరు మండలంలో స్వయం ఉపాధి సోపానం పథకంలో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 17వ తేదీ నుంచి ముఖాముఖీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వేణుగోపాల్ తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖీముఖీల తేదీల వివరాలు ఇలా ఉన్నాయి. 17వ తేదీన ముండూరు యూనియన్ బ్యాంకు పరిదిలోని జోగన్నపాలెం, గంగన్నగూడెం, అక్కిరెడ్డిగూడెం గ్రామాల్లోని లబ్ధిదారులకు. , 18న పోలసానిపల్లి యూనియన్ బ్యాంకు పరిదిలోని తిమ్మనగూడెం, ముప్పవరం, కొత్తగూడెం గ్రామాల్లోని లబ్ధిదారులకు, 19న కొవ్వలి ఆంధ్రాబ్యాంకు పరిధిలోని పోతునూరు, దోసపాడు, కొవ్వలిలోని లబ్ధిదారులకు, 21న గోపన్నపాలెంలోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు పరిధిలోని సోమవరప్పాడు, గోపన్నపాలెం, గాలాయగూడెంలోని లబ్ధిఆరులకు ముఖాముఖీలు నిర్వహిస్తారు.

దెందులూరు

ఐదు గ్రామాల్లో ఎంఆర్ వ్యాక్సిన్‌లు

గోపన్నపాలెం, వేగవరం, గాలాయగూడెం, సానిగూడెం, జోగన్నపాలెం(దెందులూరు)న్యూస్‌టుడే: దెందులూరు మండలంలోని ఐదు గ్రామాల్లో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్‌లను బుధవారం వేసినట్లు ఎంపీఈవో ప్రభాకర్ తెలిపారు. గోపన్నపాలెం, గాలాయగూడెం, వేగవరం, సానిగూడెం, జోగన్నపాలెం గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులకు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు వేశామన్నారు.

పెదచెరువు గండి పూడ్చివేత



గండిని పూడ్చివేసి సిమెంటు చేయిస్తున్న దృశ్యం

వట్లూరు (పెదపాడు), న్యూస్‌టుడే: పెదచెరువుకు పెట్టిన గండిని సాగునీటి సంఘం ఆధ్వర్యంలో పూడ్చివేశారు. వట్లూరు పరిధిలోని పెదచెరువుకు వెమ్ ఏరోసిటీ సంస్థ ప్రతినిధులు ఈ నెల 12వ తేదీ రాత్రి పెదచెరువుకు గండికొట్టిన విషయం విదితమే. 13న తాత్కాలికంగా గండికి అడ్డుకట్టవేశారు. సంస్థ ప్రతినిధులతో మాట్లాడిన పెదచెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడు కొమ్మన లక్ష్మణమోహన్ యుద్ధప్రాతిపదికన సిమెంటు రాళ్లతో పటిష్ఠంగా పూడ్చివేసేందుకు చర్యలు తీసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ఉంటామని కంపెనీ ప్రతినిధుల నుంచి హామీని పొందినట్లు లక్ష్మణమోహన్ తెలిపారు.

సొంతింటి కల నెరవేరుస్తాం: చింతమనేని



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న చింతమనేని ప్రభాకర్

కొప్పాక(పెదవేగి)న్యూస్‌టుడే: పేదవాడి సొంతింటి కల నెరవేర్చడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం కొప్పాకలో ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకంలో 29 గృహాలు నిర్మాణానికి సామూహిక శంకుస్థాపన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సర్పంచి గిరిడి అచ్చియ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడ స్థలం ఇచ్చినా అక్కడికి వెళ్లి ఇల్లు కట్టుకునే వారికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. స్థలం ఇస్తే సకాలంలో ఇల్లు కట్టుకోని కారణంగా అందులో చెట్లు మొలుస్తున్నాయి. కొందరు అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం ఇచ్చే మొత్తానికి మరో లక్ష ఉండే ఇంటి నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎవరు ముందు రూ. లక్ష తీసుకువస్తారో వారికి స్థలాలు, ఇల్లు ఇస్తున్నామన్నారు. ఇంట్లో యజమాని ఏడాది పాటు తాగుడు మానితే ఇల్లు కట్టుకోవచ్చున్నారు. వచ్చే నవంబరు నాటికి గృహాల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. సిమెంటు బస్తా రూ. 250లకే ఇప్పిస్తానన్నారు. నేను ఇసుక. గ్రావెలు అమ్ముకుంటున్నాని కొందరు అసత్యప్రచారం చేస్తున్నారన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని వారు ఇలా చేస్తున్నారన్నారు. ప్రస్తుతం బీసీ, ఓసీలకు ఇచ్చామని, ఎస్సీలకు గ్రామానికి సమీపంలో ఇవ్వడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. పోలవరం కుడికాలువ 170 కిలో మీటర్లు పొడవున ఎక్కడా లేని విధంగా అంకన్నగూడెంలో షట్టర్లు ఏర్పాటు చేశామన్నారు. దీని వల్ల ఇక్కడ పంటలకు నీటి కొరత ఉండదన్నారు. అన్ని గృహాలు ఒకే సారి ప్రారంభిస్తామన్నారు. అప్పుడు ఉచితంగా భోజనాలు పెట్టిస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవరపల్లి బక్కయ్య, ఎంపీటీసీ సభ్యురాలు పరసా వీరవెంకమ్మ, సహకార సంఘాల అధ్యక్షులు చల్లగోళ్ల వెంకటేశ్వరరావు(భూస్వామి), బొప్పన సుధాకర్, పలుశాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రాజకీయంగా అభివృద్ధి సాధించాలి



మాట్లాడుతున్న సిరిబత్తిన రామ్మోహన్

కూచింపూడి(పెదవేగి)న్యూస్‌టుడే: గౌడ సంఘీయులకు సమాజంలో గుర్తింపు తీసుకురావడంలో గౌతు లచ్చన్న చేసిన కృషి మరువలేనిదని గౌడ సంఘం జిల్లా కార్యదర్శి శిరిబత్తిన రామ్మోహన్ అన్నారు. గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా పెదవేగి మండలం కూచింపూడిలో గౌడ సంఘం సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించడానికి చర్యలు చేపట్టాలన్నారు. సంఘటితంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం సులభం అవుతుందన్నారు. ఒకరికి ఒకరు సహకారం అందించుకుంటూ ఐకమత్యంగా ముందుకు సాగాలన్నారు. లచ్చన్న పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచి బొల్లా హనుమంతరావు, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు పామర్తి రాంబాబు, పడమటి గిరి, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న వేణుగోపాల్

దెందులూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో వేణుగోపాల్ అన్నారు. దెందులూరులో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. దెందులూరు మండల కన్వీనరు బట్టు స్వర్ణకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, వాటికి కావాల్సిన అర్హతలు, మీకున్న అర్హతలు సరిపోతాయా లేదా తదితర విషయాలను తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి రుణం పొంది చేసే వ్యాపారంపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు కట్టుకోవడంతో పాటు వాటిని నూటికి నూరుశాతం వాడాలన్నారు. జిల్లా కన్వీనరు శింగవరపు జ్యోతి మాట్లాడుతూ భూమి కొనుగోలు పథకం అమలు చేయడం ద్వారా పేదలకు భూములు వచ్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బలగం అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌పై ఆర్డీవో విచారణ

పెదపాడు, న్యూస్‌టుడే: పెదపాడు తహశీల్దార్ జి.జె.ఎస్. కుమార్ పనితీరుపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందడంతో ఏలూరు ఆర్డీవో చక్రధరరావు పెదపాడు తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం విచారణ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలను విడివిడిగా రెండు గంటలకు పైగా విచారించారు. విచారణ సందర్భంగా ఎవ్వరిని అనుమతించకపోవడంతో ఏమి జరిగిందనే విషయం ఎవ్వరికీ తెలియరాలేదు. నివేదికను రూపొందించి జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్‌కు అందజేయనున్నట్లు ఆర్డీవో విలేకరులకు తెలిపారు.



మాట్లాడుతున్న తహశీల్దారు సత్యనారాయణ

అర్హత ఉన్న వారికి ఇంటి స్థలం

గంగన్నగూడెం, గాలాయగూడెం, అక్కిరెడ్డిగూడెం, నాగులదేవుపాడు(దెందులూరు)న్యూస్‌టుడే: అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి ఇంటి స్థలం ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని తహశీల్దారు సత్యనారాయణ అన్నారు. దెందులూరు మండలం గంగన్నగూడెం, గాలాయగూడెం గ్రామాల్లో గ్రామసభలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థలాలున్నవారు ఇంటి స్థలం కోసం దరఖాస్తులు చేయరాదన్నారు. స్మార్ట్ సర్వేలో ఇంటి స్థలాలు అవసరమని గుర్తించిన వారికి సంబంధించి పరిశీలన చేశారు. గాలాయగూడెం, నాగులదేవుపాడు, అక్కిరెడ్డిగూడెం గ్రామాల్లో 630 మంది ఇళ్ల స్థలాలు అవసరమని గుర్తించిన వారికి సంబంధించి పరిశీలన చేయగా 145 మందికి మాత్రమే స్థలాలు అవసరమని గుర్తించాలమన్నారు. గంగన్నగూడెంలో 120 మందిలో 15 మందికి మాత్రమే అవసరమని గుర్తించామన్నారు. కార్యక్రమంలో సర్పంచి సత్యనారాయణ, వీఆర్వోలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

AGRIBUSINESS

పశువులకు, చేపలకు, ఈము పక్షులకు, నాణ్యమైన స్వచ్ఛమైన ఎక్స్‌పోర్ట్ క్వాలిటి ప్రత్తి గింజల చెక్క అమ్మబడును. రాఘవేంద్ర ఆయిల్ & ఆగ్రో ప్రోడక్ట్స్, చేబ్రోలు. ✆ 92465 24659.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

చేపల మేతల కొరకు డీలర్స్ కావలెను. DOB స్లపయర్స్‌కు సువర్ణ అవకాశం. 20% తో DOB కి ఆల్టర్నేట్ (20% అధికమైన) ప్రొడక్ట్ కొరకు. ✆ 70936 73914, 73964 44432.

BUSINESS OFFER

పార్టనర్స్ కావలెను. Rjy, Kkdలో మార్బుల్స్, గ్రానైట్స్, శానిటరీ మరియు మాడ్యులర్ కిచెన్స్ వ్యాపారం నందు 10 లక్షలు ఆపైన పెట్టుబడి పెట్టగల వ్యాపార భాగస్వాములు కావలెను. ✆ 93932 99666, రాజమండ్రి.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయివిగ్నేష్ ఏజెన్సీస్. ✆ 90302 68788.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) తయారు చేయండి, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. ✆ 90302 68788, రాజమండ్రి.

EDUCATION

DISTANCE EDUCATION

ONE SITTING: Year wise 10th, Inter, Degree/PG, B.A., B.Com, B.Sc., M.A, M.Com, M.Sc., MBA, Diploma, B-Tech, Lotus, Jrg ✆ 91105 66764, 94417 60820.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్రః 96030 55647,79953 92747.

మీ ఇంట్లో త్రాగుడుకు బానిసైన వారు ఉన్నారా? త్రాగేవారికి తెలియకుండా త్రాగుడు గ్యారంటీగా మాన్పించవచ్చు. ఈ మందుతో వేలాదిమంది త్రాగుడు మానేశారు. సంప్ర: 96660 70552, 96664 91238.

WEIGHT LOSS CENTER

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776.

PEOPLE CARE

OLD AGE HOME

సత్యం ఓల్డేజ్ హోం సత్రంపాడు, ఏలూరు, వృద్ధులు, పక్షవాతం మంచాన ఉన్నవారికి అన్ని సదుపాయాలతో సం॥ 84659 22333/ 72889 54321.

శ్రీనివాస ఓల్డేజ్ హోం & హోం కేర్ సర్వీస్: వృద్ధులు, బెడ్ పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.

REAL ESTATE

FLAT FOR SALE

1 లక్షకే తూ॥ఫే 2 BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నల్లజర్లలో మిగిలిన అమౌంట్‌కి బ్యాంక్ లోన్ సదుపాయం ఏవరికైనా!!! 93937 22222, 93942 36699.

HOUSE FOR SALE

భీమవరం దగ్గరలో పాలకోడేరు మండల ఆఫీసు ఎదురుగా అన్ని వసతులు కలిగిన కొత్త బిల్డింగ్ అమ్మబడును. వివరాలకు ✆ 94401 31093, 95058 79994.

PLOT FOR SALE

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 96403 08635.

రాజమండ్రి అతిదగ్గరలో నామవరం ఊరిని ఆనుకుని DTCP అప్రూవ్డ్ అన్ని ఫేసింగ్‌ల ప్లాట్స్ అమ్మకం. పొలంపై ఫైనాన్స్ సౌకర్యం కలదు. ✆ 76600 54949, 83414 22111.

కొవ్వూరు మండలం, కొత్తనందమూరు చివర Idea టవర్ పక్కన 146 చ॥గ॥ S/F స్థలం అమ్మకమునకు కలదు. Cont. Cell: 77310 61453, 99084 72114.

REPAIRS

LED, LCDలు A/cలు ఫ్రిజ్‌లు, మైక్రోఓవెన్స్ అన్ని కంపెనీల సీనియర్ టెక్నీషియన్‌తో మీఇంటి వద్దనే రిపేరు Specialist: LED, LCDలు గ్యారంటీగా చేయబడును, బాలాజీ ఎలక్ట్రానిక్స్ ✆ 74163 46036.

TO-LET

COMMERCIAL

రాయలం గాంధీ బొమ్మలు ఎదురుగా శివాలయం వీధిలో రెండు షాపులు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 90322 40207, 92474 85018.

JOBS

Direct Job for Freshers Earn 10,000/- PM With Free Accomm, Age: 18-28. Qly: Inter or Any Degree/ Diploma ✆ 74166 37956.

Wanted Marketing Executives Fresh/ Exp. Qul: 10th - Degree, Sal: 8K - 12K+ TA, DA. ✆ 99127 55111, 93955 96096.

JOB for freshers. Required freshers in MNC. (Age below 27), Earnings upto 15000, Qul: Any, Free Accommodation. Cont: Anjali, ✆ 91003 60506.

Wanted Managers with Experience in Recoveries for Banks. Mail: kishore-gopalss@gmail.com ✆ 90306 20000 (10 to 6 pm).

అర్జెంట్‌గా కావలెను. హైద్రాబాద్, రాజమండ్రి, వైజాగ్, నక్కపల్లిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కం॥లో హెల్పర్స్, ప్యాకర్స్, సె॥గార్డ్స్, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీ॥ 12,600/- to 18,000/- ✆ 7661801231

శ్రీ సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ లి. తణుకు వార్కి 6వ తరగతి పాసై 26 సం॥లలోపు వయస్సు వర్కర్లు కావలెను. జీతం రోజుకి రూ. 300, పర్మినెంటు 3 సం॥లకు జీతం నెలకు రూ. 13,000.

డైరెక్ట్ జాబ్ నర్సింగ్ కేర్, పేషెంట్ కేర్ (M/F) స్టాఫ్ కావలెను. జీ॥ 8000-16000/- వరకు ఉచిత వసతి + భోజనం చదువున్నా లేకున్నా ✆ 9966310431/ 9010137634.

తాడేపల్లిగూడెం, పాలకొల్లు ఏరియాలలో పనిచేయుటకు అంబులెన్స్ డ్రైవర్లు కావలెను. ✆ 92464 77594, 93944 78999.

శ్రీరాఘవేంద్ర ITI భీమవరం వారికి ఎలక్ట్రికల్, మెకానికల్, ఆటోమొబైల్ నందు డిప్లోమో గాని, ఇంజనీరింగ్ గాని పూర్తిచేసినవారు ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేయుటకు కావలెను. ✆ 94408 44990.

ఏలూరు RRపేటలోని ప్రముఖ హోమియో హాస్పటల్‌లో పనిచేయుటకు 10th ఆపైన చదివి R.Rపేట దగ్గరలో ఉండే పెళ్లికాని స్త్రీ అభ్యర్ధులు కావలెను. ✆ 9440183626.

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201.

ముసలివారికి మంచాన ఉన్నవారికి 24 గం॥లు సేవలు చేయటకు స్త్రీ/పురుషులు కావలెను. భోజనం+ వసతి+ జీతం. ✆ 91216 39596, 90630 10428.

రాజమండ్రి, తంటికొండ, కాకినాడ, తునిలలో ప్ర॥ కం॥లు, ATMsలో సెక్యూరిటీ గార్డ్స్, సె॥సూ॥, డ్రైవర్స్ - జీ: 6500 to 9500/-, రూం+భో+వ. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, Rjy, ✆ 93922 69369.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

ఏలూరు పవన్ హోండా షోరూంకు CRM (F), టెలికాలర్స్ (F), షోరూం సేల్స్ స్టాఫ్ (F), సేల్స్ స్టాఫ్ (M), బ్యాక్ ఆఫీసు స్టాఫ్ (F), రిసెప్షనిస్ట్ (F) కావలెను. Ph: 93933 41699.

పాలకొల్లులో ప్రముఖ మల్టీక్యూషన్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు ఇండియన్, చైనీస్, తందూరి మాస్టర్స్ వెంటనే కావలెను. ✆ 94932 21313.

RELANCE, BIGBAZARలోకి (సిట్టింగ్, నో టార్గెట్ జాబ్స్) రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, ఫ్లోర్ ఎగ్జిక్యూటివ్స్, క్యాషియర్స్ కావలెను. M/F, Q: SSC - డిగ్రీ, వ: 19-28. ✆ 99664 03491.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు, భో+వసతి ఫ్రీ. ✆ 70320 25222.

MARKETING/SALES

MARKETING EXECUTIVE WANTED to work in Reputed Industrial Spares Shop. No Experience Needed. Should be willing to Travel East + West Godavari Dists. Contact with photo. Sree Rama Mill Stores, Opp. Hotel Challa Residency, Jos Alukkas Jewellery Opp. Road, T.Nagar, Rjy.

DRIVERS

డ్రైవర్స్ కావలెను. 12 టైర్స్ యాసిడ్ ట్యాంకర్స్‌కు హెవీ లైసెన్స్‌తో పాటు హజర్డ్ యస్(ఎక్స్‌పోజల్) డ్రైవర్స్ ఈ క్రింది నెంబర్‌కు సంప్ర॥ సగ్గొండ, ✆ 80965 66540, 77290 75650.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ కోడిగ్రుడ్ల ధర

గోదావరి జోన్
రైతు ధర రూ. 3.59 పై॥
తూర్పుగోదావరి జోన్
రైతు ధర రూ. 3.59 పై॥

రాట్నాలమ్మ ఆలయ పునర్నిర్మాణానికి రూ.3 లక్షల విరాళం

రాట్నాలకుంట(పెదవేగి) న్యూస్‌టుడే: పెదవేగి మండలం రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ ఆలయం పునర్నిర్మాణానికి ఏలూరుకు చెందిన గ్రంధి రామ్మోహనరావు రూ. 3 లక్షల ఒక్క రూపాయి విరాళాన్ని బుధవారం అందించారు. తల్లిదండ్రులు గ్రంధి చిన రమణయ్య, రంగనాయకమ్మల జ్ఞాపకార్థం ఈ మొత్తాన్ని అందించారు. ఆలయానికి విచ్చేసిన ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల విజయ వెంకట భాస్కరరావుకు అమ్మవారి సమక్షంలో ఈ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు, దర్మకర్తలు, కార్యనిర్వహణాధికారి ఎం. అరుణ్‌కుమార్, అర్చకులు ఆయనను ఘనంగా సత్కరించి, తీర్థప్రసాదాలు అందించారు.



అమ్మవారి సమక్షంలో విరాళం అందిస్తున్న రామమోహనరావు

ఈ ఏడాది నుంచి సెమిస్టర్ విధానం

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 'సెమిస్టర్' విధానానికి శ్రీకారం చుట్టిందని అధ్యయన కేంద్రం సమన్వయకర్త జి. రాంబాబు చెప్పారు. అధ్యయన కేంద్రం అకడమిక్ కౌన్సెలర్‌లకు సీబీసీఎస్ విధానంపై అవగాహన సదస్సును ఏలూరు సీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ 2017-18 విద్యాసంవత్సరం నుంచి విశ్వవిద్యాలయం ద్వారా డిగ్రీ కోర్సులు అభ్యసించే విద్యార్థులు ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ విధానం ద్వారా సబ్జెక్టుల్ని ఎంచుకోవాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులు ఏడాది కాలానికి బదులుగా ఆరు నెలలకు ఒకసారి పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశానికి ఈనెల 24వ తేదీ వరకు గడువుందని పేర్కొన్నారు.

చేపల ధరలు (భీమవరంలో)

(కిలో రూపాయల్లో)

శీలావతి	– రూ.100
బొచ్చె	– రూ.100
మోసు	– రూ.65
ఫంగస్	– రూ.60
కొర్రమేను	– రూ.450
పండుగొప్ప	– రూ.500
పీతలు	– రూ.600

వెనామీ రొయ్యలు

20 కౌంటు	– రూ.710
30 కౌంటు	– రూ.420
40 కౌంటు	– రూ.370
50 కౌంటు	– రూ.330
60 కౌంటు	– రూ.320
70 కౌంటు	– రూ.270
80 కౌంటు	– రూ.270
90 కౌంటు	– రూ.260
100 కౌంటు	– రూ.230

నిమ్మకాయల ధరలు

ఏలూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం నిమ్మకాయల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

గరిష్ఠం	రూ. 2500
మోడల్(సగటు)	రూ. 1500
కనిష్ఠం	రూ. 1000

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(వెన్‌కాబ్) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర -78, రిటైల్ ధర -92, చికెన్ విత్ స్కిన్ - 129, చికెన్ స్కిన్‌లెస్ - 152

బంగారం, వెండి ధరలు

10 గ్రాములు	16–08–17	14–08–17
22 క్యారెట్ల బంగారం	రూ. 27,640	రూ. 27,800
24 క్యారెట్ల బంగారం	రూ. 29,560	రూ. 29,730
వెండి కిలో	రూ. 38,870	రూ. 39,710

పాలకొల్లు కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (వెయ్యింటికి రూ. లలో)
పాత కాయ పెద్దసైజు	8,200
పాత కాయ చిన్నసైజు	7,000
పాత కాయ రాశి (పెద్ద,చిన్నసైజు)	9,000
కొత్త కాయ పెద్దసైజు	7,500
కొత్త కాయ చిన్నసైజు	5,000
కొత్త కాయ రాశి (పెద్ద, చిన్నసైజు)	8,000
కురుడి	
గండేరా పెద్దసైజు	6,600
గటగట పెద్దసైజు	5,200

పొగాకు ధరలు

జిల్లాలోని అన్ని పొగాకు వేలం కేంద్రాల్లో బుధవారం జరిగిన పొగాకు అమ్మకాలధరలు కేజీ ఒక్కింటికి రూ.లలో.

వేలం కేంద్రం	గరిష్ఠ ధర	కనిష్ఠ ధర	సగటు ధర
దేవరపల్లి	191	105	166.33
గోపాలపురం	186	100	166.48
కొయ్యలగూడెం	195	108	171.82
జంగారెడ్డిగూడెం–1	191	100	162.33
జంగారెడ్డిగూడెం–2	192	108	169.50



వసతి.. రూ.500: అక్టోబరు 11, 15, 16, 25 నుంచి డిసెంబరు 7 వరకు ఖాళీలున్నాయి.

రూ.100: అక్టోబరు 11, 15, 16, 25 నుంచి డిసెంబరు 7 వరకు ఖాళీలున్నాయి. **రూ.50:** ఖాళీలు లేవు.

శ్రీనివాసం(రూ.200): సెప్టెంబరు 17, 18 నుంచి 20 వరకు, అక్టోబరు 4, 8 నుంచి డిసెంబరు 7 వరకు ఖాళీలున్నాయి.

దర్శనం.. రూ.300 (శీఘ్ర దర్శనం): ఆగస్టు 23, 27 నుంచి సెప్టెంబరు 4 వరకు, 6 నుంచి 18 వరకు, 20 నుంచి 26 వరకు, 27 నుంచి నవంబరు 31 వరకు ఖాళీలున్నాయి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు ఏలూరు: 08812-232073

ప్రతి మంగళవారం సెలవు వెబ్‌సైట్: www.ttdsevaonline.com

బిడ్డలకు డబ్బులిచ్చి పాడుచేయవద్దు

గరికిపాటి

జువ్వలపాలెం రోడ్డు (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: తల్లిదండ్రులు బిడ్డలకు డబ్బులిచ్చి పాడు చేయవద్దని, ప్రేమతో పెంచి పెద్ద వారిని చేయమని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకుడు గరికిపాటి నరసింహారావు సూచించారు. శ్రావణమాసం పురస్కరించుకుని జువ్వలపాలెం రోడ్డులోని డీజేఆర్ సత్రం అనుబంధ సంస్థ పద్మావతి వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం రాత్రి గరికిపాటి ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. పిల్లలకు డబ్బులు ఇవ్వడం వల్ల జబ్బులు వస్తున్నాయని, ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో సుమారు 1300 మంది పిల్లలు డ్రగ్స్‌కు బానిసలు అయినట్లు అధికారులు చెప్పారని అన్నారు. రెండు రోజుల పాటు ప్రవచనం జరగనుంది. మొదటిరోజు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో మావుళ్లమ్మ ఆలయ పాలకమండలి మాజీ సభ్యుడు పేరిచర్ల లక్ష్మణవర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ వబిలిశెట్టి కనకరాజు, చిన్మయప్రభ అధ్యక్షుడు బొండా వెంకటసుబ్బారావు, సత్రం ధర్మకర్త మంతెన రామ్‌కుమార్‌రాజు, ఆలయ ఈవో రుద్రరాజు గంగాశ్రీదేవి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


ప్రవచనం చేస్తున్న నరసింహారావు


అలంకరణలో ఏడుకొండలస్వామి

గోదావరిలో దూకి వ్యక్తి గల్లంతు

కొవ్వూరు నేరవిభాగం, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వ్యక్తి బుధవారం గోదావరి నదిలో దూకి గల్లంతయ్యాడు. స్థానికుల వివరాల ప్రకారం ఉదయం 10గంటల సమయంలో మండలంలోని ఆరికిరేవుల ఏటిగట్టు వద్ద మోటారు సైకిల్‌పై వచ్చిన వ్యక్తి మోటారు సైకిల్‌ను ఒడ్డుపై ఉంచి నదిలోకి దూకాడు. ఎంత సేపటికీ పైకి రాకపోవడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లుగా భావించిన స్థానికులు పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. మోటారు సైకిల్‌పై ఉన్న నెంబర్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గల్లంతయిన వ్యక్తి ఎవరనేది సమాచారం సాయంత్రం వరకూ లభించలేదు.

లక్ష్యాల సాధనపై నివేదికలు ఇవ్వండి: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఆయా శాఖలవారీగా నిర్దేశించిన లక్ష్యాల సాధనపై నివేదికలను తనకు అందజేయాలని కలెక్టర్ భాస్కర్ అధికారులను ఆదేశించారు. ప్రాధాన్య రంగాల అధికారులతో కలెక్టరేట్‌లో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ లక్ష్యాల సాధన కోసం కిందిస్థాయి అధికారుల పనితీరును జిల్లా స్థాయి అధికారులు పరిశీలించాలన్నారు. జిల్లాలో ఐదువేల ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటుచేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు చెప్పారు. వీటి కోసం ఇంతవరకు 3,636 ఎకరాలను గుర్తించగా అందులో 2645 ఎకరాలు పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు పనికిరావని నివేదిక ఇవ్వడంపై పశుసంవర్థక శాఖ జేడీ డాక్టర్ జి.విజయమోహన్‌ను ప్రశ్నించారు. పశుగ్రాసాన్ని పెంచడానికి కూడా భూములు పనికిరావంటూ తప్పుడు నివేదికలు ఇచ్చిన కిందిస్థాయి అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా అంతటా ఇప్పటికే వరినాట్లు పూర్తి కావాల్సి ఉండగా అనేక ప్రాంతాల్లో ఈ దిశగా రైతులను చైతన్యపరచలేకపోయినందుకు సంబంధిత వ్యవసాయాధికారులపై చర్యలు తీసుకోవాలని ఆ శాఖ జేడీ గౌసియాబేగంను ఆదేశించారు. అధికారులు పనిచేసే ప్రాంతంలో నివాసం ఉండకపోవడం, క్షేత్రస్థాయిలో పర్యటించకపోవడం వల్ల లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయలేకపోతున్నారన్నారు. ఉద్యాన శాఖ జంగారెడ్డిగూడెం ఏడీ దుర్గేష్ ఏలూరులో నివాసం ఉండటం, మరో ఏడీ బాలాజీకుమార్, ఉద్యాన శాఖ డీడీ షాజానాయర్‌లు విజయవాడలో నివాసం ఉండటం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ముగ్గురు అధికారులు వచ్చే శుక్రవారంలోగా ఏలూరులో నివాసం ఉండకపోతే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు.

జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ రకాల పరిశ్రమల స్థాపన కోసం అందిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి అర్హతగల వాటికి తగు అనుమతులను మంజూరు చేయాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలిలో పెండింగులో ఉన్న 6 దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్నారు. నీటిపారుదల శాఖలో పెండింగులోవున్న ఒక దరఖాస్తును వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో మూతపడిన పరిశ్రమలను పునరుద్ధరించేందుకు అవసరమైన సహాయ సహకారాలను అందించాలన్నారు.


ప్రాధాన్య రంగాల అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ భాస్కర్



బస్సు కింది పడి ధ్వంసమైన ద్విచక్రవాహనం


ఏలూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

జాతీయ రహదారిపై లారీ బీభత్సం

ఏలూరు ఆశ్రం ఆసుపత్రి మలుపు వద్ద ఘటన

బాలుడి సహా ఏడుగురికి గాయాలు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఏలూరు సమీపాన ఆశ్రం ఆసుపత్రి వద్ద జాతీయ రహదారిపై ఉన్న మలుపువద్ద బుధవారం ఓ లారీ బీభత్సం సృష్టించింది. కారు, ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో పాటు రహదారి పక్కన ఉన్న ప్రయాణికులపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో తొమ్మిదేళ్ల బాలుడు, అతడి తల్లి సహా ఏడుగురు గాయాల పాలయ్యారు. పోలీసులు, ప్రత్యక్షసాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. పంజాబ్ రాష్ట్రానికి చెందిన ఎనిమిది చక్రాల లారీ చేపల లోడుతో విశాఖపట్నం వైపు వెళ్తుంది. ఏలూరు ఆశ్రం ఆసుపత్రి సమీపాన ఓ కారు ఈ లారీని తప్పించి ముందుకు వెళ్లింది. ఇదే సమయంలో తణుకు వెళుతున్న ఆర్టీసీ పల్లెవెలుగు బస్సు రోడ్డు దాటి తాడేపల్లిగూడెం వెళ్లే రోడ్డులోకి ప్రవేశించి ప్రయాణికులను ఎక్కించుకోవడానికి ఆగింది. దీనిని గమనించిన కారు డ్రైవరు వేగం తగ్గించడంతో వెనక వస్తున్న లారీ దానికి ఢీకొట్టింది. దీంతో కారు రహదారికి ఓ పక్కగా వెళ్లిపోగా లారీ అదే వేగంతో వెళ్లి ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. దీంతో బస్సు రోడ్డుకు అడ్డంగా తిరిగిపోయింది. లారీ మాత్రం అక్కడే ఉన్న ప్రయాణికులపైకి దూసుకుపోయింది. హఠాత్తుగా జరిగిన పరిణామంతో ఉలిక్కిపడ్డ ప్రయాణికులు జాతీయ రహదారి కంచెను దాటేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఏడుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను హైవే పోలీసులు, 108 సిబ్బంది, ఏలూరు గ్రామీణ పోలీసులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వీరంతా చికిత్స పొందుతున్నారు. ఆర్టీసీ ఏలూరు ఆర్ఎం మధుసూదనరావు, ఏలూరు గ్రామీణ సీఐ నాగమురళి, ఎస్ఐ సుభాష్‌లు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్రేన్‌లను రప్పించి రహదారికి అడ్డంగా ఉన్న ఆర్టీసీ బస్సును, లారీని తొలగింపజేశారు.

బతుకు జీవుడా..

ప్రమాదస్థలిని చూస్తే ఎవరైనా గుండెలు పట్టుకోవాల్సిందే. చాలా మంది ప్రాణాలు కోల్పోయారనిపిస్తుంది. అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగలేదు. క్షతగాత్రుల్లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఉన్నారు. గణపవరం మండలం కేశపాడు గ్రామానికి చెందిన అంబటి పుష్ప తన వదిన ఆసుపత్రిలో ఉండటంతో చూసేందుకు కుమారుడైన తొమ్మిదేళ్ల అభి, కుమార్తె 11 ఏళ్ల హారికతో కలసి దెందులూరు వచ్చారు. ఆశ్రం వద్ద బస్సు కోసం నిరీక్షిస్తుండగా లారీ దూసుకురావడంతో అంబటి పుష్పతో పాటు ఆమె కుమారుడు అభిలు గాయపడ్డారు. రాజమహేంద్రవరానికి చెందిన వృద్ధురాలు ఉడతా వెంకటరమణ శుభకార్యానికి హాజరయ్యేందుకు ఏలూరు తూర్పువీధిలో బంధువుల ఇంటికి వచ్చారు. ఆమెను తిరిగి రాజమహేంద్రవరం పంపేందుకు సోదరుడు కడారి ఈశ్వర సంజీవరావు ద్విచక్రవాహనంపై ఆశ్రం మలుపు వద్దకు తీసుకువచ్చారు. వాహనాన్ని అక్కడ నిలిపి బస్సు కోసం ఎదురుచూస్తున్న సమయంలో లారీ దూసుకువచ్చింది. దీంతో రెయిలింగ్‌ను దాటే ప్రయత్నంలో సంజీవరావు కాలు ఇరుక్కుపోయింది. వారిరువురికీ గాయాలయ్యాయి. దెందులూరుకు చెందిన సిరిపురపు లక్ష్మణనాయుడు రెండ్రోజులుగా ఆశ్రం ఆసుపత్రిలో పనికి వస్తున్నారు. పని ముగించుకుని ఆశ్రం మలుపులో ఆటో కోసం ఎదురుచూస్తున్న సమయంలో లాకీ ఢీకొట్టిన బస్సు తగిలి గాయపడ్డారు. ఇదే ప్రమాదంలో పైడితల్లి అంపోలు, మజ్జి ఉపేంద్రలు గాయాలపాలయ్యారు. వీరందరికీ ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

ప్రమాదస్థలి.. పట్టించుకునేవారేరీ..

ఆశ్రం ఆసుపత్రి వద్ద మలుపును గతంలోనే పోలీసులు ప్రమాదాలు జరిగే ప్రాంతాల జాబితాలో చేర్చారు. అక్కడ తగిన సూచికలు లేకపోవడం, ప్రయాణికులు బస్సుల కోసం అక్కడే నిరీక్షించడం, మలుపులో దుకాణాలు ఏర్పాటు చేయడంతో జాతీయ రహదారిపై వస్తున్న వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.



చివటం వద్ద గోస్తనీకాలువపై ఉన్న వంతెన

తణుకు వెళ్లాలంటే..

ఎక్కడ : ఉండ్రాజవరం మండలం చివటం వద్ద
వంతెన : గోస్తనీ కాలువపై
ఎప్పుడు నిర్మించారు : 1940
ప్రాధాన్యం : చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తణుకుకు రాకపోకలు సాగించడానికి ఇదే ఆధారం.
కాలం చెల్లి ఎంత కాలం : 20 ఏళ్లు

కాలం చెల్లిన శిథిల వంతెనలు ప్రజల పాలిట ప్రాణ సంకటంగా తయారయ్యాయి. జిల్లాలోని పలు కాలువలపై బ్రిటిష్ హయాంలో నిర్మించిన వంతెనలు కాలక్రమంలో పటుత్వం కోల్పోయి అధ్వానంగా మారాయి. ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితుల్లో ఉన్న వంతెనలపై రాకపోకలు సందర్భంగా ప్రజలు ప్రాణాలు చేతపట్టుకోవాల్సి వస్తోంది. వందేళ్ల కిందట నిర్మించిన వంతెనలు జిల్లాలో సుమారు 40 వరకు ఉన్నాయి. ఇవి ఏ క్షణంలోనైనా కూలడానికి సిద్ధంగా ఉన్నాయి.

– న్యూస్‌టుడే, నిడదవోలు, భీమడోలు, భీమవరం అర్బన్, పాలకొల్లు, తణుకు, జంగారెడ్డిగూడెం అర్బన్, గణపవరం



ఒక్కసారిగా కూలి


గూట్లపాడు గ్రామం వద్ద ఇటీవల హఠాత్తుగా కూలిపోయిన వంతెన

వంతెన : భీమవరం మండలం గూట్లపాడు
ఎక్కడ : మందచేడు డ్రెయిన్
నిర్మాణం : 60 ఏళ్ల క్రితం
ప్రాధాన్యం : భీమవరం పట్టణం నుంచి మండలంలోని తీర గ్రామాలకు వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. గూట్లపాడు, కొత్తపూసలమూరు, పాతపూసలమూరు, దొంగపిండి ప్రజలు రాకపోకలు సాగేది ఇలాగే. చేపలు, రొయ్యల లారీలు ఇదే మార్గంలో వెళ్తుంటాయి. ఇటీవల హఠాత్తుగా కూలిపోవడంతో తాత్కాలికంగా పక్కన మట్టితో పూడ్చి మార్గాన్ని ఏర్పాటు చేశారు.
కాలం చెల్లి ఎంత కాలం : 15 ఏళ్లు.

శిథిల వారధి.... కూలితే దారేది..?

నిడదవోలు, న్యూస్‌టుడే: డెల్టా ఆధునికీకరణలో భాగంగా వంతెనలను నిర్మించాలనే ప్రతిపాదన కూడా ఉంది. అయితే ప్రస్తుతం విజ్జేశ్వరం నుంచి ఏలూరు వరకు జలరవాణాలో భాగంగా కాలువలను అభివృద్ధి చేయనున్నారు. దీనిలో భాగంగా ప్రస్తుతం ఉన్న కాలువ వెడల్పు మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో ప్రస్తుతం కాలువలపై ఉన్న వంతెనలన్నింటిని తొలగించి కొత్తగా నిర్మించాల్సి ఉంది. జలరవాణా అభివృద్ధిలో ఈ వంతెనలు నిర్మించడానికి కూడా ప్రతిపాదనలు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న వంతెనలు కూలితే రాకపోకలు స్తంభించినట్లే.

నిడదవోలు పట్టణంలోని అప్పారావు ఛానల్‌పై సుమారు 86 ఏళ్ల కిందట నిర్మించిన గడ్డరు వంతెన గతంలో కూలిపోయింది. దీనిని సుమారు రూ.91 లక్షలతో మరమ్మతులు చేశారు. జిల్లాలో ఈ డిజైన్ గల వంతెనలు మూడు మాత్రమే ఉన్నాయి. వీటిలో రెండు నిడదవోలులో ఉండగా, జంగారెడ్డిగూడెం వద్ద ఎర్రకాలువపై ఒకటి ఉంది. ఇంకా జిల్లాలో గణపవరం, ఉంగుటూరు, తాడేపల్లిగూడెం, భీమవోలు, పెరవలి, ఉండ్రాజవరం, నిడదవోలు, పెనుగొండ, పెనుమంట్ర, భీమవరం, పాలకొల్లు ఇతర డెల్టా మండలాల్లో కాలువలపై చాలా వరకు ఈ వంతెనలు ఉన్నాయి. ఆ మండలాల్లో వంతెనల్లో చాలా వరకు పురాతనమైనవే.



విరిగిన రెయిలింగ్

ప్రతిపాదనలు పంపించాం

రహదారులు భవనాలు శాఖ భీమవరం డివిజన్‌లో ఉన్న శిథిల వంతెనల స్థానంలో కొత్త వాటిని నిర్మించాలని కోరుతూ ప్రతిపాదనలను గతంలోనే ఉన్నతాధికారులకు పంపించాం.

- వర్మ, డీఈ, రహదారులు భవనాలు శాఖ, భీమవరం

జాతీయ రహదారిని కలుపుతూ..

ఎక్కడ: ఏలూరు కాలువపై నారాయణపురం వద్ద
ఎప్పుడు నిర్మించారు : 1919 ప్రాంతంలో నిర్మించారు.



ప్రాధాన్యం: 16వ నెంబరు జాతీయరహదారిని కలుపుతూ నారాయణపురం మీదుగా నిడమర్రు, గణపవరం మండలాల మీదుగా భీమవరం పట్టణానికి చేరుకునేందుకు ఇదే ప్రధాన మార్గం.
కాలం చెల్లి ఎంత కాలం : దశాబ్దంన్నర

పదుల సంఖ్యలోని గ్రామాలు, పట్టణాలకు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతాయి. ఈ ప్రాంతంలోని ఆక్వా పరిశ్రమలకు, ఇతర పరిశ్రమలకు రాకపోకలు దాదాపు నిలిచిపోతాయి.

పునరాలోచన చేస్తున్నారు..

ఏలూరు కాలువపై బ్రిటిష్ పాలకుల హయాంలో నిర్మించిన వంతెనలన్నీ పునర్నిర్మించాల్సి ఉంది. ఆనాటి అవసరాలకు అనుగుణంగా వీటిని నిర్మించారు. ప్రస్తుతం పెరిగిన వాహనాల రద్దీకి వంతెనల సామర్థ్యం చాలటంలేదు. వాటి స్థానే కొత్త వంతెనల నిర్మాణాలకు అవసరమైన ప్రతిపాదనలు ఉన్నాయి. అయితే ఇటీవల ఏలూరు కాలువను విస్తరించడానికి జరుగుతున్న ఏర్పాట్ల నేపథ్యంలో నూతన వంతెనల ప్రతిపాదనపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు పునరాలోచన చేస్తున్నారు.

- శ్రీనివాసవిజయ్, ఏఈ, ర.భ.శాఖ, భీమడోలు.



(స్టీల్) ఐనార్క్ స్కాట్లాండ్ బ్రిడ్జి

వంతెన: ఐనార్క్ (స్కాట్లాండ్)
ఎక్కడ: జంగారెడ్డిగూడెం (బయినేరు వాగుపై)
ఎప్పుడు నిర్మించారు: 18వ శతాబ్దం
ప్రాధాన్యం: విశాఖపట్టణం నుంచి తెలంగాణ రాష్ట్రం వెళ్లడానికి ఇదే ప్రధాన రహదారి.
కాలం చెల్లి ఎన్నాళ్లు: 10 ఏళ్లు
ప్రాధాన్యం: విశాఖపట్టణంతో పాటు తూర్పుగోదావరి జిల్లాల నుంచి హైదరాబాదు వెళ్లడానికి ఇదే ప్రధాన మార్గం. అప్పట్లో బయినేరు కాలువ ఉండటంతో బ్రిటీషు వారు స్టీల్ వంతెనను నిర్మించారు.

అధికారి వివరణ

ఐనార్క్ వంతెన పక్కనే రూ.9 కోట్లతో నూతన వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. వంతెన కాలం చెల్లి దాదాపు పదేళ్లు అయింది. సామర్థ్యం ఉండటంతో ఇంకా పటిష్ఠంగా ఉంది.

- పి.ఎస్.అనిల్‌కుమార్, డీఈ ఆర్‌అండ్‌బీ

తీర గ్రామాలకు..

వంతెన : భీమవరం పట్టణ సమీపం
ఎక్కడ : జీఅండ్‌వీ కెనాల్ **నిర్మాణం** : 35 ఏళ్లు
ప్రాధాన్యం : భీమవరం నుంచి మొగల్తూరు, కాళీపట్నం, పేరుపాలెంతో పాటు తీర గ్రామాల వాసులు ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తుంటారు. ఈ మార్గంలోనే ఆక్వా ఉత్పత్తుల ఎగుమతి ఇలా జరుగుతుంది. ఆక్వా పరిశ్రమలు ఉన్నాయి.
కాలం చెల్లి ఎంత కాలం : 7 ఏళ్లు



కూలిపోయే దశలో ఉన్న యనమదుర్రు వంతెన

ఉభయ గోదావరికి కీలకం

వంతెన : పశ్చిమడెల్టా ప్రధాన కాలువపై
ఎక్కడ : నిడదవోలు మండలం సమిశ్రగూడెం వద్ద
ఎప్పుడు నిర్మించారు : 1932
ప్రాధాన్యం : ఉభయగోదావరి జిల్లాల ప్రజల రాకపోకలు సాగించడానికి ఎంతో కీలకం. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తాయి
కాలం చెల్లి ఎంత కాలం : పదేళ్లు, అప్పట్లో రూ.40 లక్షలతో తాత్కాలిక మరమ్మతులు చేశారు.

కూలిందంటే చాలు ఉభయగోదావరి జిల్లాల్లోని సుమారు సగం పైగా ట్రాఫిక్ నిలిచిపోతుంది. వంతెనపై పలు ప్రాంతాల్లో బీటలు వారింది. పలుచోట్ల ఊచలు బయటకు దర్శనమిస్తున్నాయి.

ప్రతిపాదనలు సిద్ధం చేశాం : మార్టేరు-ప్రక్కిలంక రహదారిలో సమిశ్రగూడెం వద్ద పశ్చిమడెల్టా ప్రధాన కాలువపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన వంతెన నిర్మాణానికి రూ.23కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదించాం. -నందకిషోర్, ఆర్‌అండ్‌బి, ఏఈ, నిడదవోలు



సమిశ్రగూడెం వద్ద ప్రధానకాలువపై వంతెన

లంక గ్రామాలకు వెళ్లాలంటే ...

ఎక్కడ: ఏలూరు కాలువపై గుండుగొలను వద్ద ఉన్న వంతెన
ఎప్పుడు నిర్మించారు: 1917



ఏలూరు కాలువపై ఉన్న గుండుగొలను వంతెన

ప్రాధాన్యం: 16వ నెంబరుజాతీయ రహదారి మీదుగా గుండుగొలను నుంచి కొల్లేరు లంక గ్రామాలకు వెళ్లాలంటే ఈవంతెన మీదుగానే ప్రయాణించాలి.
కాలం చెల్లి ఎంత కాలం : దశాబ్దం

పడిపోతే ఇబ్బందులు: గుండుగొలనుతో పాటు, కొల్లేరు లంక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయి. ఈ ప్రాంతంలో వేలాది ఎకరాల్లో విస్తరించి ఉన్న చేపల చెరువుల నుంచి ఎగుమతులు, దిగుమతులు ఆగిపోతాయి.

మరమ్మతులు ఎప్పుడో..?

వంతెన : బొబ్బిలి వంతెన
ఎక్కడ : గణపవరం వెంకయ్య వయ్యేరు కాలువపై
ఎప్పుడు నిర్మించారు : 1934లో నిర్మాణం, బొబ్బిలి రాజులు ప్రారంభం.
ప్రాధాన్యం : 30 కొల్లేరు గ్రామాలతో పాటు పిప్పర, ఆచంట, ఉండి, భీమవరం వెళ్లే ప్రధాన రహదారి
కాలం చెల్లి : దాదాపు దశాబ్దం... 1981లో వంతెన కూలిపోవడంతో అవే ఫిల్లర్లపై శ్లాబును నిర్మించి రాకపోకలు సాగిస్తున్నారు.

గణపవరం పట్టణంతో సుమారు 26 గ్రామాలకు సంబంధాలు తెగిపోతాయి. వ్యాపార, వాణిజ్యపరంగా పెద్దఎత్తున నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.

నివేదికను అందించాం: వంతెనను నిపుణుల బృందం పరిశీలించింది. ప్రస్తుతమున్న వంతెనకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపడితే మరికొన్ని సంవత్సరాలు దీని సేవలు పొందే అవకాశం ఉందని నిర్ధరించారు. మరమ్మతులకు అంచనాలను సిద్ధం చేయాల్సిందిగా సూచించడంతో ఉన్నతాధికారులకు నివేదికను అందించా.

- ప్రసాదరాజు, ర.భ.శా, ఏఈ, గణపవరం.



దెబ్బతిన్న గణపవరం బొబ్బిలి వంతెన

నిరుప యోగంగా..



శిథిల దశలో ఎర్రవంతెన

వంతెన : ఎర్ర వంతెన.
ఎక్కడ : పాలకొల్లు పట్టణం
ఎప్పుడు నిర్మించారు : సుమారు 70 ఏళ్ల కిందట
ప్రాధాన్యం : పాలకొల్లు పట్టణవాసులతో పాటు పరిసర గ్రామస్థులు రాకపోకలకు ఉపయోగపడుతుంటుంది. ప్రధానంగా వడలివానిపేట, నాగరాజుపేట, క్రిస్టియన్‌పేట ప్రాంతాలకు వెళ్లేందుకు నడకదారి.
కాలంచెల్లి ఏన్నాళ్లు : సుమారు పదేళ్ల నుంచి.

నిలిచిన రాకపోకలు : వంతెన శిథిల దశకు చేరుకోవడంతో దాదాపు రాకపోకలు నిలిచిపోయాయి. ఏ క్షణంలో కూలిపోతుందోననే ప్రమాద పరిస్థితికి చేరుకుంది. ఓఎన్‌జీసీ తాత్కాలిక చర్యలు చేపట్టిన అవి దెబ్బతిన్నాయి. ప్రస్తుతం ఎటువంటి ఉపయోగం లేకుండా ఉంది.

పాలకవర్గం దృష్టికి తీసుకెళ్తాను: ఆంగ్లేయుల కాలంనాటి ఎర్ర వంతెన శిథిల దశకు చేరుకుంది. దీని వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే. ఈ వంతెనకు ఇరువైపులా కొంత దూరంలో వంతెనలు విస్తరించి ఉండడంతో ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతున్నాయి. ఈ వంతెన మరమ్మతుల విషయమై పాలకవర్గ దృష్టికి తీసుకెళ్తాను.

- ఎ.రామమోహన్‌రావు, పురపాలక కమిషనర్, పాలకొల్లు

లింగపాలెం మండలం నరసన్నపాలెం గ్రామంలో రెండేళ్ల చిన్నారి ఇంట్లో చురుకుగా ఆటలాడుతుండేది. ఏ వస్తువు కనిపించినా పట్టుకుని చూసే వరకూ వదిలిపెట్టదు. నెల రోజుల కిందట ఇంట్లో సీసాలో ఉంచిన పెట్రోలును తల్లిదండ్రులు లేని సమయంలో తాగేసింది. పెట్రోలు చిన్నారి ఊపిరితిత్తులకు చేరడంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రిలో వారం రోజులు అత్యవసర విభాగంలో ఉంచి చికిత్స చేశారు. పది రోజుల తరువాత చిన్నారి కోలుకోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

జంగారెడ్డిగూడెం మండలంలో సంతోష్ అనే మూడేళ్ల బాలుడు వయస్సుకు మించి తెలివితేటలతో ప్రవర్తిస్తుంటాడు. చిన్ననాటి నుంచే అతి చురుకుతనంతో అన్ని విషయాలపై సంతోష్‌కు శ్రద్ధ ఉండేది. ఇంట్లో తల్లిదండ్రులు పనుల్లో నిమగ్నమైన సమయంలో సౌండ్ స్టీరియోను కిందకు లాగాడు. స్టీరియో పెట్టె పొరపాటున చిన్నారిపై పడడంతో పెను ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గాయపడిన సంతోష్ ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ముక్కుపచ్చలారని చిన్నారి అకస్మాత్తుగా అనుకోని రీతిలో మృతి చెందడంతో ఆ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

చిచ్చర 'పిడుగులు'



చిన్నారుల భద్రత.. మనందరి బాధ్యత..!

లింగపాలెం, జంగారెడ్డిగూడెం - న్యూస్‌టుడే

బుడిబుడి అడుగుల బుజ్జాయిలు.. సొట్టబుగ్గల బోసి నవ్వులు.. అమాయకపు చూపులు.. స్వచ్ఛమైన మనసులు.. ముద్దులొలికే చూపులు.. తెలిసీతెలియని మాటలు.. కవ్వించే అల్లరి చేష్టలు.. ఇంట్లో చిన్నపిల్లలు ఉంటే ఆ సందడే వేరు.. చిట్టిపొట్టి అడుగుల వేస్తూ ఇల్లంతా కలియతిరుగుతూ సందడి చేసే చిన్నారులను ముద్దాడనివారే ఉండరంటే అతిశయోక్తి కాదు. తల్లిదండ్రులకే కాకుండా బంధువులకు, ఇరుగుపొరుగు వారి మనసులకు చిన్నపిల్లలు ఇట్టే హత్తుకుపోతారు. నేటి ఆధునిక యుగంలో చిన్నారులకు చురుకుతనం ఎక్కువగా ఉంటోంది. జన్యుపరమైన మార్పులు, తల్లిదండ్రుల స్వభావం వంటి అనేక కారణాలతో చిన్నారుల్లో అతి చురుకుతనం కలిగి ఉండటం ఇటీవల సర్వసాధారణమై పోయింది. అయితే అతి చురుకుతనం (హైపర్ యాక్టివిటీ) ఉన్న చిన్నారుల చర్యలు, అల్లరి వలన అంతే స్థాయిలో ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారు. ఎంతో ప్రేమగా అల్లారుముద్దుగా చూసుకునే చిన్నారికి అనుకోని రీతిలో అపాయం కలిగితే.. పొరపాటున ఏదైనా ప్రమాదం జరిగితే.. ఊహించటానికే భయంకరంగా ఉంటుంది. ఇంట్లో చిన్నారులను ఒంటరిగా ఉంచిన సమయంలోనో, ఏమరపాటుగా పనిలో నిమగ్నమైన సందర్భంలోనో చిన్నపిల్లలు తెలిసీ తెలియక తుంటరి పనులు చేస్తుంటారు. అటువంటి సంఘటనల కారణంగా పలువురు చిన్నారులు ఏటా ప్రమాదాలకు గురౌతున్నారు. ఈ నేపథ్యంలో ఇంట్లో చిన్నారుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే ప్రమాదాలను అధిగమించవచ్చు.

చిన్నపిల్లలకు సాధారణంగా చురుకుదనం ఎక్కువ ఉంటుంది. అయితే వయసుకు మించి చురుకుదనం, తెలివితేటలు కలిగి ఉండే చిన్నారులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎక్కువగా కనిపిస్తున్నారు. అతి చురుకుదనం కలిగి ఉండే చిన్నారుల అల్లరి, తుంటరి చేష్టలు చూడడానికి ముద్దుగా ఉన్నా కొన్ని సందర్భాల్లో ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. పాఠశాల స్థాయికి చేరకముందే చిన్నారులు అత్యంత ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని కలిగి ఉంటున్నారు. నేటి తరం పిల్లల్లో 70 శాతం మంది సాధారణ స్థాయికి మించి తెలివితేటలను కలిగి ఉంటున్నారని పలు అధ్యయనాల్లో తేలింది. ఇటువంటి పిల్లలు కనిపించిన ప్రతి వస్తువును ఆసక్తితో పట్టుకోవటం, ప్రమాదకర కీటకాలు, జంతువులు, పశువులను భయపడకుండా పట్టుకోవడం వంటి పనులు చేస్తున్నారు. దీంతో తల్లిదండ్రులకు లేనిపోని సమస్యలు ఎదురవుతున్నాయి.

ఆలోచనలు మళ్లించాలి...

అతిచురుకుదనం కలిగిన చిన్నారుల ఆలోచనలను మళ్లించాలని చిన్నపిల్లల నిపుణులు సూచిస్తున్నారు. చిన్న పిల్లలు వద్దన్న పనులే ఎక్కువ చేస్తుంటారు. కాబట్టి వారిని జాగ్రత్తగా పర్యవేక్షించాలని వారు చెబుతున్నారు. 0-5 ఏళ్ల లోపు ఉన్న చిన్నారులకు అనుక్షణం పెద్దలు చెంతనే ఉండాలని వారిని ఒంటరిగా వదిలి పెట్టకూడదని వారు చెబుతున్నారు. నర్సరీ విద్యకు వెళ్లే సమయం నుంచి చిన్నారుల్లో పోటీ తత్వం పెంపొందుతుంది. దీంతో వారిలో పలు అంశాలపై ఆసక్తి, అన్ని విషయాల్లో తామే గొప్పగా ఉండాలనే తపన ప్రారంభం అవుతోంది. అటువంటి చిన్నారులను నైపుణ్య ప్రమాణాల్లో నిష్ణాతులను చేసేందుకు వీలుంటుందని మానసిక వైద్య నిపుణులు చెబుతున్నారు. వారికి పాఠశాల స్థాయి నుంచి వివిధ అంశాల్లో సాధన, నైపుణ్య శిక్షణ అందిస్తే ప్రమాదాలు తగ్గి సత్ఫలితాలు వస్తాయి. వీటికి తోడు ఇంట్లో ఆట వస్తువులను చిన్నారులకు అందుబాటులో ఉంచాలని, ప్రమాదకర వస్తువులు, హానికారక మందులు, పొలాలకు అవసరమయ్యే పరికరాలు అటకలపై భద్రపరచాలని పేర్కొంటున్నారు.



రహదారులపైకి ఆటలాడుతూ చేరిన చిన్నారులు



పాఠశాలకు వెళ్తున్న పిల్లలు



నీళ్ల బకెట్‌తో బాలుడు



రహదారిపై సైకిల్ నేర్చుకుంటూ...



సాధారణంగా చిన్నారులకు వ్యాపించే వ్యాధులు, జ్వరాలతో ఆసుపత్రులకు వచ్చే పిల్లల సంఖ్యతో పోలిస్తే ఆకస్మిక ప్రమాదాలతో ఆసుపత్రులను ఆశ్రయించే వారి సంఖ్య ఏటా పెరుగుతున్నాయి. గడిచిన మూడేళ్లలో జిల్లాలో జరుగుతున్న ప్రమాదాల పరిస్థితి ఇలా ఉంది..

సంవత్సరం	సాధారణ వ్యాధులు	ప్రమాదాలు
2014–2015	51	49
2015–2016	45	55
2016–2017	41	59

24 శాతం చిన్నారులు...

జిల్లా జనాభాలో సుమారు 24 శాతం మంది 17 ఏళ్లలోపు చిన్నారులు ఉన్నారు. జిల్లాలో చిన్నారుల సంఖ్యను పరిశీలిస్తే..

వయస్సు	బాలురు	బాలికలు
0-5	1,09,094	1,05,369
5-14	2,69,470	2,60,748
15-17	1,01,575	98,672

అతి చురుకుతనంతో అనర్థాలు

అజాగ్రత్తలు, ఏమరపాటుతో ప్రమాదాలు

అప్రమత్తంగా వ్యవహరిస్తే మేలు

గడిచిన నాలుగేళ్లలో జిల్లా వ్యాప్తంగా జరిగిన కొన్ని సంఘటనలు పరిశీలిస్తే..

రంగాపురం గ్రామానికి చెందిన ప్రతాప్ కుటుంబ సమేతంగా ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తుండగా ముందు కూర్చున్న చిన్నారి వాహనం డిస్క్ బ్రేక్‌ను నొక్కాడు. దీంతో వాహనం అదుపు తప్పి చిన్నారికి, తల్లిదండ్రులకు తీవ్రగాయాలయ్యాయి. ప్రాణాపాయం నుంచి తృటిలో తప్పించుకున్నారు.

కె.గోకవరం శివారు అన్నపనేనివారిగూడెంలో రెండేళ్ల బాలుడు నేలకు సమాంతరంగా ఉన్న తొట్టెలో పడి ఇటీవల మృతి చెందాడు.

చింతలపూడిలో మెరకవీధిలో రహదారిపై ఆటాలాడుతున్న చిన్నారిని కుక్కలు కరవడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు.

జంగారెడ్డిగూడెంలో నాలుగేళ్ల ప్రణీత్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ద్విచక్రవాహనం ఎక్కి ఆడుతుండగా వాహనం బాలుడిపై పడింది. దీంతో చిన్నారికి కాలు విరిగింది.

ములగలంపాడు గ్రామంలో ఇంట్లో ఆడుకుంటున్న చిన్నారి ప్రాంగణంలోని పొయ్యి వద్దకు వెళ్లింది. తల్లిదండ్రులు చూడకపోవడంతో మండే కర్రను పట్టుకుని చేతిని కాల్చుకుంది.

మాదేపల్లి గ్రామంలో ఏడాది చిన్నారిని ఇంటికి వచ్చిన బంధువులు ముద్దాడుతున్న సమయంలో వారి చేతినుంచి కిందకు పడింది. చిన్నారి కాలికి గాయం అవడంతో ఆసుపత్రిలో చేర్చారు.

తల్లిదండ్రులే గుర్తించాలి....

చిన్నారులు ఇంట్లో ఒంటరిగా ఉంటే తంటాలు తప్పవని పలు సంఘటనలు రుజువు చేస్తున్నాయి. తల్లిదండ్రులు చిన్నారులను ఒంటరిగా వదలకుండా వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చు. పిల్లల్లో ఉండే అతి చురుకుదనం, దుడుకు, ఉత్సాహం, ఉత్తేజం వలన ఎంత ప్రయోజనం ఉందో పొరపాట్లు జరిగితే అంతే ప్రమాదం ఉంది. చిన్నారుల ఆలోచనా సరళి, వారి తెలివితేటలు తల్లిదండ్రులు గుర్తించి వారి దృష్టిని, ఆలోచనల్ని మళ్లించాలి. చురుకుగా ఉండే పిల్లలను పర్యవేక్షించి వారికి చిన్ననాటి నుంచి నైపుణ్య శిక్షణవైపు మళ్లిస్తే అద్భుత ఫలితాలు ఆవిష్కృతమౌతాయి.

- జి.నాగభూషణం, మానసిక వైద్య నిపుణులు

వెంటనే స్పందించాలి...

గ్రామాల్లో ఉండే నేల బావులు, నీటి తొట్టెల్లో పిల్లలు పడిపోవడం, గ్రామీణ, పట్టణ రహదారులపైకి చిన్నారులు పరుగులు తీయడం, ఇంట్లో హానికారక మందులు, పెద్దల అరుకు మందులు తాగేయడం, వాహనాల పక్కన ఆటలాడుతూ ప్రమాదాలకు గురవడం, డాబాలు, మెట్లు ఎక్కి కిందపడడం, పశువుల, కుక్కల దాడుల్లో గాయాలపాలవడం, బరువైన వస్తువులను మీదపడేసుకోవటం వంటి సంఘటనలు జిల్లాలో ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. ప్రమాదాలు జరిగిన సమయంలో ఆలస్యం అవడం వలన పరిస్థితి విషమిస్తోంది. అందుబాటులో ఉన్న వాహనాలు, 108 వాహనాలకు సమాచార మందించి వైద్య శాలలకు వెంటనే చిన్నారులను తీసుకురావాలి. చిన్న ప్రమాదాలే, నొప్పులే కదా అని అశ్రద్ధ చేయకూడదు. చిన్నారులు తల్లిదండ్రులకు భయపడి కొన్ని ఇబ్బందులను, నొప్పులను దాచిపెడతారు. అటువంటి సందర్భాల్లో ఆలస్యం అయ్యి సమస్య తీవ్రమౌతోంది.

- డా.అశోక్‌కుమార్, వైద్యాధికారి, కె.గోకవరం

హాయ్! బుజ్జీ!!



మన జీవిత లక్ష్యం ఆనందం కాదు, దానికి తగిన అర్హత సంపాదించుకోవడం

- ఎమర్సన్




రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

పదసంపద!

- push = తోయు
- మకరం = మొసలి

కొండల్లో ఇల్లంట.. ప్రపంచంలో మిన్నంట!!



ప్రపంచంలో ఎత్తయిన ఆకాశహర్మ్యం ఏదంటే... బుర్జ్‌ఖలీఫా అని ఠక్కున చెప్పేస్తాం. మరి ప్రపంచంలో ఎత్తయిన ఇల్లేదంటే చెప్పగలరా? తెలియకపోతే ఇది చదివేయాల్సిందే.

- మనం పది పదిహేను అంతస్తులుండే అపార్ట్‌మెంట్లు బోలెడు చూస్తుంటాం. అందులో చాలా కుటుంబాలు నివాసముంటాయి. అయితే ప్రపంచంలో ఒకే కుటుంబం ఉండే ఎత్తయిన ఇల్లొకటుంది. పేరు 'ఫాల్కన్ నెస్ట్'.
- అమెరికాలో ఆరిజోనా రాష్ట్రం ఉంది. అక్కడన్నీ చాలామటుకు రాతి కొండలు. అలాంటి చోటుందీ ఇల్లు.
- ఇది 6,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. 10 అంతస్తుల్లో ఉన్న దీని ఎత్తు 124 అడుగులు. అంటే ఓ పన్నెండు అంతస్తుల అపార్ట్‌మెంట్ అంత.
- ఈ ఇంట్లోంచి 360 డిగ్రీల్లో చూట్టూ ఏ ప్రదేశమైనా చక్కగా కనిపిస్తుంది. ఇంకా చెప్పాలంటే ఆరిజోనా పక్క రాష్ట్రం కాలిఫోర్నియాలోని పర్వతాలు సైతం ఈ ఇంట్లోకి కనిపిస్తాయి. దీని నిర్మాణమే ఆ రకంగా చేశారన్నమాట.
- ఇంత పెద్ద ఇంట్లో బోలెడన్ని పడకగదులు ఉంటాయనుకుంటారేమో. దీంట్లో ఉన్నది మూడు పడకగదులు, నాలుగు బాత్రూమ్‌లే. మిగిలిన స్థలమంతా బయటి ప్రకృతి అందాలు ఎక్కడికక్కడ కనిపించేలా అద్దాలతో ఉంటుంది.
- ఇల్లు వేసవిలో చల్లగా, శీతకాలంలో వెచ్చగా ఉండేలా ప్రత్యేక విద్యుత్ వ్యవస్థ ఉంది.
- దీని యజమాని ఎంతో ఇష్టంతో 1994లో దీన్నిలా కట్టించుకున్నారు. ఆయన భార్య చనిపోవడంతో ఇప్పుడు దీన్ని అమ్మకానికి పెట్టారు. ప్రపంచంలోనే ఎత్తయిన ఇల్లు అమ్మకానికి వచ్చిందంటూ ఇది ఇప్పుడు మళ్లీ వార్తల్లోకొచ్చింది.

కథ



ధ్రువ ప్రాంత ఎలుగుబంట్లు వాసన చూడటంలో మహా దిట్టలు. ఆహారం మంచులో దాగి ఉన్నా ఇవి 20 మైళ్ల దూరం నుంచే పసిగట్టేస్తాయి.

నోటు పాట్లు!

ఒక అరటి పండ్లు అమ్మే వాడి డబ్బుల డబ్బాలోకొచ్చి పడిందో పది రూపాయల కాగితం. సరికొత్తగా మెరిసిపోతోంది. అయితే దాని ముఖంలో విచారం పరుచుకుని ఉంది.

ఆ డబ్బాలో ఉన్న మిగతా డబ్బు కాగితాలు, నాణేలు మొదట ఈ కొత్త నేస్తాన్ని కుతూహలంగా చూశాయి. దాని దిగులు ముఖం చూసి ఏమైందని అడిగాయి.

"ఊహ తెలిసినప్పటి నుంచి ఒక ఇనుప పెట్టెలో ఊపి రాడక బతికాను. ఈ రోజు ఒక షావుకారు దయవల్ల బయట పడ్డాను. ఊపిరి పీల్చుకోబోయానో లేదో అతగాడు నన్ను ఒక బిచ్చగత్తె జోలెలో పడేశాడు. ఆమె దగ్గరున్న సొట్టలు పడిన సత్తు గిన్నెలోకి చేరుకున్నాను. అలాంటి చోట బతకాలంటే ఎంత కంపరమనిపించిందో. ఇంతలో ఆమె అరటిపండ్లు కొనడంతో మళ్లీ ఈ పెట్టెలో కొచ్చి పడ్డాను. మళ్లీ చీకటి, ఇరుకు, ఉక్కపోత. ఇక్కడి నుంచి ఎవడి చెమట జేబులోకి వెళ్తానో, వాడు నన్ను ఎవరి పరం చేస్తాడో, ఇలా ఎన్ని చేతులు మారాలో తలుచుకుంటేనే గాబరాగా ఉంది". అని వాపోయింది.

పక్క డబ్బులన్నీ దీని వాలకానికి నిరుత్సాహ పడ్డాయి. ఇక దాని జోలికి పోకుండా తమలో తాము కబుర్లాడుకోసాగాయి.

ఇంతలో ఆ పెట్టెలోకి చేరింది మరో పది కాగితం. చాలా ముడతలు పడి మురికిగా, చిరగడానికి సిద్ధంగా ఉన్నట్లుంది. అయితే దాని ముఖం కళకళలాడుతోంది. వచ్చిన కాసేపటికే అన్ని రకాల డబ్బులనూ నవ్విస్తూ వాటికి మంచి నేస్తమయిపోయింది.

ఈ కొత్త కాగితాన్ని కూడా పలకరించింది. కానీ అది నవ్వలేదు సరికదా! మరింత ముఖం ముడుచుకుని 'మాసిపోయిన నీ వాలకం చూస్తుంటే కొన్నాళ్లకి నా గతీ ఇంతేనేమో అని ఏడుపొస్తోంది' అంది దీనంగా.


నవ్వుతూ వింటున్న పాత నోటుని నీకథేమిటంది ఆగలేక.

'మొదట నేనూ కొన్నాళ్లపాటు ఇనపపెట్టెలో ఊపిరాడకుండానే ఉన్నాను. కానీ ఒక కుటుంబానికి భద్రతనిస్తున్నాననే ఆనందంతో బాధ అనిపించలేదు. ఈ రోజు ఒక చెప్పులు కుట్టే మనిషి చేతికి వచ్చాను. ఇందాక అతను తన వణుకుతున్న చేతులతో చెమటతో తడిచిన జేబులోంచి నన్ను తీసి ఇచ్చి అరటిపళ్లు కొని ఒకటి ఆత్రంగా తిన్నాడు. అతని ఆకలి తీర్చగలిగాననే ఆనందం ఎంత బాగుందో! ఎందరివో చెమట, మురికి అంటుకుని ఇలా అయిపోయాను. నా జీవితంలో ఎన్ని మలుపులో! ఎన్ని మజిలీలో! అయినా నాకు అడుగడుగునా ఆనందమే'. చెబుతున్న పాత నోటును ఒక చెయ్యి పైకి లాగింది.

'మరెవరి అవసరమో తీర్చే అవకాశం మళ్లీ వచ్చింది నాకు. టాటా' అని వీడ్కోలు పలుకుతూ వెళ్లిపోయింది పాత నోటు.

అసలైన ఆనందం తారసపడిన పరిస్థితుల్ని బట్టి కాదు, అలవరుచుకున్న వైఖరిని బట్టి ఉంటుందని తెలుసుకుంది కొత్తనోటు. దాని మనసు కలత తీరి తేటపడింది.

- గుడిపూడి రాధికారాణి



నవ్వుల జల్లులు!



టీచర్: హోం వర్కులో ఎవరైనా తప్పులు చేస్తే వాళ్లకు రేపు గట్టిగా దెబ్బలు పడతాయి...

చింటు: అయితే రేపు మా అన్నను తప్పకుండా తీసుకొస్తాను టీచర్!

- జీవీయస్ ప్రియంవద, అరసవెల్లి

భార్య: ఏవండీ నేనీరోజు గారెలు చేశాను...

భర్త: అయితే పళ్ల డాక్టరు అపాయింట్‌మెంట్ తీసుకొస్తాను..



భార్య: ఎందుకండీ?

భర్త: అవి తిన్నా, తినకపోయినా తర్వాత ఏం జరుగుతుందో నాకు తెలుసు కాబట్టి!

- అంజి, చౌడేపల్లి

జతపరచండి!

ఇక్కడ సినిమా పేర్లు అసంపూర్ణంగా ఉన్నాయి. పక్కనున్న పదాల్లో ఏది సరిపోతుందో కనిపెట్టి జత చేయగలరా?


1. స్వామి	ఎ. కోరి
2. ఇట్లు	బి. వేడుక చూద్దాం
3. రారండోయ్	సి. రారా
4. నిన్ను	డి. శ్రావణి సుబ్రమణ్యం

చిలిపి ప్రశ్న

రాత్రిళ్లు కూడా పగలు కనిపించేదెప్పుడు?

- ఎ. వెంకట అమ్మిరాజు, పేరూరు

దారేది?



గబగబా అనండి

నత్త నడక
చిరుత ఉరక

- ఎం.సాయిచేతన్, హైదరాబాద్

ఎవరు నేను?

నేను ఏడక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 1,3,6,7 అక్షరాలు కలిపితే పద్యం అని అర్థం, 2,3,5,6– పాత్ర, 7,3,4– గుంపు అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

1	2	3	4	5	6	7

జవాబులు: చిలిపి ప్రశ్న: కలగన్నప్పుడు! ఏది భిన్నం: C జతపరచండి: 1.సి 2.డి 3.బి 4.ఎ ఎవరు నేను: Problem

ఏది భిన్నం?







ఉండి, ఆకివీడు, న్యూస్‌టుడే

సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టి పంటలను కాపాడుకుందాం. ఎలుకల వల్ల కలిగే నష్టాలను పూర్తిగా అరికట్టేందుకు రైతులతో కలిసి వ్యవసాయాధికారులు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలి. రెండు దఫాలుగా ఈకార్యక్రమాన్ని అమలుచేయండి.

- ఇటీవల వ్యవసాయశాఖ సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించిన కలెక్టర్ కాటంనేని భాస్కర్



ఎలుకలు కొరికిన వరిచేను (దాచిన చిత్రం)

ఎలుకే కదా అని వదిలేయొద్దు!

గతేడాది రూ. 141 కోట్ల మేర పంట నష్టం
రేపటి నుంచి జిల్లాలో సామూహిక నిర్మూలన కార్యక్రమం
నేడు అన్ని చోట్లా అవగాహన కార్యక్రమాలు



జిల్లాలో మరో పర్యాయం సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమానికి ఏర్పాట్లు చేశారు. ఈనెల 18,19 తేదీల్లో తొలి దఫా, సెప్టెంబర్ 5,6 తేదీల్లో మలి దఫా బ్రోమోడయలోన్ విషపు ఎరను ఎలుకల బొరియల్లో పెట్టి సామూహిక నిర్మూలనకు యంత్రాంగం సిద్ధమైంది. ఒక పంట కాలంలో రెండు దఫాలుగా ఈకార్యక్రమాన్ని అమలు చేయడానికి కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తుండటం ఇదే తొలి సారి. గతంతో పోల్చితే ఈఏడాది ఖరీఫ్ ప్రారంభం నుంచే ఎలుకల బెడద ఉన్నట్లు రైతులు వాపోతున్నారు.

544 గ్రామాల్లో బొరియల గుర్తింపు

జిల్లాలోని 12 వ్యవసాయ సబ్‌డివిజన్లలో 10 చోట్ల సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టడానికి యంత్రాంగం సన్నద్ధమైంది. తాడేపల్లిగూడెం, తణుకు, మార్టేరు, ఆకివీడు, భీమవరం, పాలకొల్లు, కొవ్వూరు, నరసాపురం, ఏలూరు, భీమడోలు వ్యవసాయ సబ్ డివిజన్ల పరిధిలోని 32 మండలాల్లో 544 గ్రామాలను ఎంపిక చేశారు. ఖరీఫ్‌లో 2017లో సాధారణ వరి విస్తీర్ణం 4,53,930 ఎకరాలుగా తేల్చారు. కాగా పంట పొలాలు, బంజరుభూములు, పోరంబోకు భూములతో కలుపుకొని మొత్తంగా 4,99,332 ఎకరాల్లో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. హెక్టారుకి సుమారు 56 వరకూ బొరియలు ఉంటాయని అంచనా వేశారు. ఈప్రకారంగా చూసుకుంటే జిల్లాలో 77,40,718 బొరియలుండొచ్చని భావిస్తున్నారు. ఈకార్యక్రమం అమలులో భాగంగా తొలుత ప్రతీ రైతు క్షేత్రంలో కచ్చితమైన బొరియల సంఖ్య తేల్చనున్నారు. ఆరకంగా గుర్తించిన వాటిని ఈనెల 18న మట్టితో పూడుస్తారు. మరుసటి రోజు తెరిచిన బొరియల్లో నూకలు, నూనె కలిపిన బ్రోమోడయలోన్ విషపు ఎర పొట్లాలను ఉంచి మట్టితో పూడ్చుతారు.

విషపు ఎర తయారీ విధానం

ప్రతీ కిలో విషపు ఎర తయారీకి 960 గ్రాములు వరి నూకలు, 20 గ్రాముల వంట నూనె, 20 గ్రాములు బోమోడయలోన్ మందు కలపాలి. తయారు చేసిన విషపు ఎరను 10 గ్రాముల చొప్పున పొట్లాలుగా చేసి ఎలుకలున్నట్లు గుర్తించిన బొరియల్లో పెట్టి మట్టితో పూడ్చాలి. విషపు ఎర తయారుచేసే సమయంలో ఆరు బయట ముఖానికి, చేతులకు ప్రత్యేక తొడుగులు ధరించాలి.

కేవీకే శాస్త్రవేత్త ఏమంటున్నారంటే..



విషపు ఎరను వ్యవసాయ క్షేత్రంలోనే కాకుండా పంట వేయని భూములు, పుంత, పోరంబోకు భూముల్లో సామూహికంగా చేపడితే మంచి ప్రయోజనం లభిస్తుంది. వారానికి ఒకసారి ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టాలి. పొలం గట్లపై పచ్చ గడ్డి లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కలుపుమొక్కల నివారణకు అవసరమైన రసాయన మందులు పిచికారి చేయాలి. ఎలుకల బొరియల్లో పొగపెట్టే యంత్రం ద్వారా వివిధ దశల్లో ఎలుకలను నిర్మూలించవచ్చు. బుట్టల వినియోగం ద్వారా కూడా వీటిని సమర్థవంతంగా అరికట్టవచ్చు. ఎలుకల నిర్మూలనలో ఏమాత్రం అజాగ్రత్త వహించినా పంటలో 10 శాతానికి పైబడే దిగుబడిలో నష్టం వాటిల్లుతుందని రైతులు గ్రహించాలి. సామూహిక నిర్మూలన చర్యలతో పంట దిగుబడిలో సత్ఫలితాలు సాధించవచ్చు.

-డాక్టర్ పి.సుధా జాకబ్, శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, ఉండి

పకడ్బందీగా అమలు

ఎలుకల వల్ల ఖరీఫ్ పంటకు నష్టం వాటిల్లకుండా రైతులంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. జిల్లాలో రెండు దఫాలుగా సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపడతాం. బ్రోమోడయలిన్ మందును గుర్తించిన బొరియల్లో పెట్టి పకడ్బందీగా ఈకార్యక్రమం చేపట్టాలని సూచించాం.

- గౌసియా బేగం, జేడీఏ, ఏలూరు

ఎలుకల వల్ల కలిగే నష్టం

పెరుగుతున్న వరి నారును విచక్షణా రహితంగా కొరికి వేస్తాయి. నాట్లు వేసిన వెంటనే వాటిని పీకేస్తాయి. వరి పిలకలు తొడిగే దశ నుంచి పొట్ట దశ వరకూ దుబ్బులను కొరికేస్తాయి. పైరు కోతకు వచ్చే దశలో కంకులను కత్తిరించి బొరియల్లో ఆపంటను ఆహారంగా దాచుకుంటాయి. గోదాముల్లో ధాన్యాన్ని నష్టపరచడం. వరి పైరుపై పొలం ఎలుక, చిట్టెలుక అనే రెండు రకాల వాటి వల్ల నష్టం కలుగుతుంది. పొలం ఎలుకను సకాలంలో అరికట్టకపోతే పంట సీజన్‌లో సాధారణంగా 5-10 శాతం వరకూ దిగుబడి తగ్గే అవకాశాలున్నాయి. 2016 ఖరీఫ్‌లో 5,67,602 ఎకరాల్లో వరి సాగవ్వగా ఎకరానికి 30 బస్తాల చొప్పున దిగుబడి చూసుకుంటే సుమారు 12.77 లక్షల మెట్రిక్ టన్నులొచ్చింది. ఆసీజన్‌లో ముందుగానే సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టినప్పటికీ పంట చేతికొచ్చే సమయంలో ఎలుకల బెడద కొంత కనిపించింది. ఎలుకల వల్ల ఎకరానికి కనీసం రూ.2,500 వేల చొప్పున దిగుబడి తగ్గినట్లు లెక్కించినా 5,67,602 ఎకరాల్లోని రైతులు రూ.141.90 కోట్ల ఆదాయాన్ని కోల్పోయినట్లు అంచనా. ఆ సీజన్‌లో ఎలుకల నిర్మూలనకు సీజన్‌లో 4-5 పర్యాయాలు చర్యలు చేపట్టేందుకు రూ.1,500 చొప్పున వెచ్చించారు. ఆపెట్టుబడే రూ.85.14 కోట్లకు మించి ఉందంటే రైతులు ఎలుకల ఎన్ని అనర్థాలు ఎదుర్కొంటున్నారనేది స్పష్టమవుతుంది.

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే

"నరసాపురం పట్టణానికి చెందిన ఓ యువతి కళాశాలలో పీజీ చదివే రోజుల్లో తీసుకున్న చరవాణి చిత్రాల ఆధారంగా తోటి విద్యార్థి మార్ఫింగ్ చేసి బ్లాక్‌మెయిల్‌కు పాల్పడ్డాడు. తట్టుకోలేని ఆ యువతి గోదావరిలో దూకి ఆత్మహత్యకు యత్నించింది. స్థానికులు రక్షించి పోలీసులకు సమాచారం ఇవ్వగా.. యువతి నుంచి విషయం రాబట్టిన పోలీసులు సదరు యువకుడి(ప్రస్తుతం ఓ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు)పై కేసు నమోదు చేశారు. ఇదంతా స్మార్ట్‌ఫోన్ ఫొటోలు, సామాజిక మాధ్యమాల ప్రభావమేనని తేలింది."

యువత.. త'స్మార్ట్' జాగ్రత్త!

చరవాణి కెమేరాలతో మహిళలకు పొంచి ఉన్న ఇబ్బందులు
సామాజిక మాధ్యమాలలో వ్యక్తిగత ఫొటోలతో ప్రమాదాలు

నయనం నిక్షిప్తం చేసుకునే చిత్రం మెదడుకు సంబంధించింది. ఒక వ్యక్తి జ్ఞాపకాలపై ఆధారపడి ఉంటుంది. అదే కెమేరా తీసే చిత్రం కొన్నేళ్లపాటు పదిలంగా ఉంటుంది. ఇక చరవాణితో తీసే చిత్రాలైతే మంచితో పాటు చెడునూ కలిగిస్తున్నాయి. యువత అనాలోచితంగా సామాజిక మాధ్యమాల్లో పెట్టే స్వీయ చిత్రాలు (సెల్ఫీ), చరవాణి చిత్రాలు కొందరి తలరాతను నిమిషాల్లో మారుస్తున్నాయి. మంచి చేసే లక్షణాలతో పాటు చెడును క్షణాల్లో వ్యాపింపచేసే అవలక్షణాన్నీ కలిగి ఉన్న స్మార్ట్ ఫోన్లు జీవితాలను సర్వనాశనం చేస్తున్నాయి. యువత వేలంవెర్రిగా వెంటపడుతున్న కెమేరా కళ్లతో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

యువత చేతిలో స్మార్ట్‌ఫోన్లు



జిల్లాలో పది లక్షల మందిపైనే యువత ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. వీరిలో అత్యధిక శాతం మంది స్మార్ట్‌ఫోన్ వినియోగదారులే. జిల్లాలో దాదాపు 14 లక్షల మంది చరవాణి కనెక్షన్లు కలిగి ఉన్నట్లు అంచనా. వాటిలో సుమారు 11 లక్షలపైనే కెమేరా ఉన్న చరవాణిలు ఉన్నాయి. ఎక్కువ మెగా పిక్సెల్ కెమేరాలున్న స్మార్ట్‌ఫోన్లు దాదాపు 5 లక్షలు ఉంటాయని అంచనా. పెరిగిన సాంకేతికత, వేగవంతమైన నెట్ సౌకర్యంతో సమస్త సమాచారమంతా చిటికెలో అందుబాటులోకి వస్తోంది. ఇలా అశ్లీల వెబ్‌సైట్లలో వీడియోలు, చిత్రాలు చూడటం ఎక్కువైందని కొన్ని సర్వేల్లో తేలింది. సామాజిక మాధ్యమాల్లో యువతలో దాదాపు 80 శాతం మంది అకౌంట్లు కలిగి ఉండటం పరిస్థితికి అద్దం పడుతోంది. పాఠశాల విద్యార్థులూ సామాజిక మాధ్యమాల్లో ఖాతా కలిగి ఉండటం ఆందోళన కలిగిస్తోంది.

చేతిలోనే చెడు ప్రపంచం



మనం నిత్యం వాడే సెల్‌ఫోన్లు యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇక చరవాణిలతో అవతలి వ్యక్తికి తెలియకుండా చిత్రాలు తీసి వాటిని వెబ్ సైట్‌లు, సామాజిక మాధ్యమాలలో పెట్టడం ఎక్కువైంది. ప్రయాణాల సమయంలో యువతులు, మహిళలకు తెలియకుండా వివిధ భంగిమల్లో ఫొటోలు తీసి వాటిని ఆన్‌లైన్‌లో పెట్టే ప్రబుద్ధులు ఎక్కువయ్యారు. యువతులు అనాలోచితంగా అప్‌లోడ్ చేసే వీడియోలు, చిత్రాల కారణంగా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటిలో కొన్ని సైబర్ క్రైం కేసులు నమోదవుతున్నా.. వెలుగు చూడనివే ఎక్కువని అంటున్నారు. ఈ ఘటనలన్నీ విద్యార్థినులు, మహిళలు, వారి కుటుంబసభ్యులను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. అంతర్జాలంలో ఫేస్‌బుక్ ద్వారా ఎక్కడో స్నేహితుడు, కుటుంబ సభ్యుల మాటలను అక్షర, చిత్రరూపంలో తెలుసుకోగలం. దీనివల్ల ఎన్ని ఉపయోగాలున్నాయో అన్ని ఇబ్బందులూ ఉన్నాయి. ముక్కుమొహం తెలియని వారిని నమ్మి మోసపోయిన వారే అధికం. అమ్మాయిల ఐడీతో యువతులతో పరిచయం పెంచుకుని నెట్‌లో వారు పంపిన స్వీయచిత్రాలతో వారినే బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు గుంజిన ఉదంతాలెన్నో వెలుగు చూశాయి. వెలుగు చూడని సంఘటనలైతే కోకొల్లలు. కొందరు వివాహం చేసుకున్న తర్వాత అన్ని విషయాలు బయటపడి తమ జీవితం నాశనమైందని మదనపడుతున్న వారున్నారు. సైబర్‌క్రైం నేరగాళ్ల బాధలు భరించలేక ఆత్మహత్య చేసుకున్న యువతులు ఉన్నారు.

సమస్యలు కొనితెచ్చుకోవద్దు



ఆధునిక సాంకేతికతను సక్రమమైన పనులకు వినియోగించాలి. అంతర్జాలం, సామాజిక మాధ్యమాలను అవసరమైనంత వరకే ఉపయోగించుకోవాలి. నైపుణ్యాలకు సానబెట్టే ఎన్నో అంశాలు అంతర్జాలంలో ఉన్నాయి. ఆన్‌లైన్ పరీక్షలు, అభ్యాసం, గ్రంథాలయం, ఈబుక్‌లు ఇలా ఎన్నెన్నో. విజ్ఞానాభివృద్ధికి దోహదపడే అంతర్జాలాన్ని వినాశనానికి వాడటం మంచి పరిణామం కాదు. అపరిచితులతో సామాజిక మాధ్యమాల్లో పరిచయాలు పెంచుకొని సమస్యలు కొని తెచ్చుకోవద్దు. మహిళలు, యువతులు తమ ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పెట్టవద్దు. తల్లిదండ్రుల్లో సఖ్యత లేకపోతే పిల్లలపై విపరీత ధోరణుల ప్రభావం ఉంటుంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉన్నతి కోసం వాడాలే తప్పితే దుర్వినియోగం చేస్తే చట్టరీత్యా నేరం. సైబర్‌క్రైం కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తు పాడవుతుందని యువత గుర్తించాలి. ఎలాంటి సమస్య ఎదురైనా ధైర్యంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారమిస్తే చర్యలు తీసుకుంటాం.

- జి.పూర్ణచంద్రరావు, డీఎస్పీ, నరసాపురం

అడ్డుకట్ట వేయాలి

ఇంట్లో యువత అంతర్జాలం వినియోగించే సమయంలో తల్లిదండ్రులు పరిశీలించాలి. వారు చూసే సైట్లు, బ్రౌజింగ్ చేసే అంశాలను తెలుసుకోవాలి.

ఇంటర్నెట్ వినియోగంపై ఓ కన్నేసి ఉంచాలి. ఎంత జీబీ వాడుతున్నారో తెలుసుకోవడం సులభమే. మితిమీరిన అంతర్జాల వినియోగం మంచిది కాదని వివరించాలి.

సామాజిక మాధ్యమాల్లో పోస్టింగ్‌లు పెట్టడంలో నియంత్రణ పాటించాలని పిల్లలకు వివరించాలి. స్వీయచిత్రాలను, ఇతర చిత్రాలను పొందుపరచడం మంచిది కాదని తెలియజేయాలి. ప్రొఫైల్‌లో ఫొటో పెట్టడం అంటే మన చిత్రాన్ని ప్రపంచానికి అందుబాటులో ఉంచినట్లేనని తెలియజెప్పాలి.

ఒకవేళ ఇంటిలో నెట్ సౌకర్యం లేకపోతే.. ఇంటర్‌నెట్ సెంటర్‌లలో అంతర్గత కేబిన్లు లేనివి ఎక్కడైనా ఉంటే వాటిలో మాత్రమే నెట్ చేసుకునేలా చూడాలి.

మహిళలు, యువతులు వృత్తి, ఉద్యోగం, విద్యాభ్యాసం రీత్యా వేర్వేరు ప్రాంతాలకు తిరగాల్సి వస్తోంది. చరవాణి కెమేరా కళ్లు వీరిని ఓ కంట కనిపెడుతూనే ఉంటున్నాయి. ట్రయల్‌రూంల దగ్గర్నుంచి రెస్టారెంట్‌ల వరకు, బస్సులు, రైళ్లు, ఆటోల్లో ఇలా ఎక్కడైనా అసభ్యంగా చిత్రీకరించే ప్రబుద్ధులున్నారని గుర్తుంచుకోవాలి. పరిసరాలను పరిశీలించడం మంచి విధానమని నిపుణులు సూచిస్తున్నారు.

చరవాణి మరమ్మతులకు ఇచ్చినప్పుడు సరదాగా తీసుకున్న వ్యక్తిగత ఫొటోలు పరుల చేతుల్లో పడే అవకాశం ఉంది. అంతర్గత మెమొరీ మోడల్ ఫోన్లు కాకుండా మెమొరీ కార్డు ఉండే ఫోన్‌లను వినియోగించడం మేలని సూచిస్తున్నారు. ఒకవేళ ఫోన్ మరమ్మతుకు గురైతే మెమొరీ కార్డు తొలగించి ఇచ్చే సౌలభ్యం ఉంటుంది.

హాజరు మినహాయింపు దరఖాస్తుకు 31 వరకు గడువు

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: హాజరు మినహాయింపు కోరే ఇంటర్ విద్యార్థులు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈనెల 31 లోపు దరఖాస్తు చేసుకోవచ్చని ఆర్ఐవో ఎస్‌ఏ ఖాదర్ తెలిపారు. రూ.200 అపరాధ రుసుంతో సెప్టెంబరు 11వ తేదీలోగా దరఖాస్తులను సమర్పించవచ్చన్నారు. కార్యదర్శి, ఇంటర్ విద్యామండలి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ చిరునామాతో రూ.1000 డీడీ తీసి దరఖాస్తుకు జతచేయాలని చెప్పారు. దరఖాస్తు నిమిత్తం రూ.10 చెల్లించాలన్నారు. www.bieap.gov.in వెబ్‌సైట్ నుంచి దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఇతర వివరాల కోసం సమీప జూనియర్ కళాశాలల ప్రధానాచార్యులను సంప్రదించవచ్చన్నారు.

టెన్నికాయిట్ పోటీలకు ఎంపిక

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ టెన్నికాయిట్ ఎంపికలను ఏలూరు సెయింట్ థెరిసా జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించారు. బాలికల విభాగంలో జి.హేమమాధురి, పి.రమ్య, ఎన్.సుమకవిత, ఎ.రేవతి, ఎస్‌ఏ సలీమాతస్వీర్ ఎంపికయ్యారని సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.తిరుమలరావు తెలిపారు. బాలుర విభాగంలో కె.లావణ్యకుమార్, కె.అర్జునబాబు, కె.నాగేంద్రబాబు, జి.జనార్ధనరావు, కె.అబ్దుల్‌రహీం ఎంపికైనట్లు పేర్కొన్నారు. వీరు ఈనెల 19 నుంచి 21 వరకు అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

భీమవరంలో రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ టోర్నీ

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ ఆవరణలో ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు 73వ సౌత్‌జోన్ ఇంటర్ రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహించనున్నట్లు క్లబ్ కార్యదర్శి తటవర్తి కృష్ణమూర్తి బుధవారం తెలిపారు. క్లబ్ గౌరవాధ్యక్షుడు ఉద్దరాజు కృష్ణప్రసాద్, అధ్యక్షుడు గోకరాజు రామరాజు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. టోర్నీలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన 168 మంది క్రీడాకారులు పాల్గొంటారని చెప్పారు. క్రీడాకారులతో పాటు వారితో పాటు వచ్చే శిక్షకులకు ఉచిత భోజన, వసతి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: శిరిడిసాయి అనుగ్రహం కోసం గురువారం పాటించాల్సిన నియమాలు...?, ఇంట్లో ఉండాల్సిన లక్ష్మీప్రదమైన వస్తువులు.., 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: జగన్మోహిని (నరసింహరాజు, ప్రభ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమ ఘుమలు 'చెనా బీట్‌రూట్ మసాలా', మీచేతి వంట 'పాలక్‌పకోడీ కర్రీ', 'బీరకాయ బొబ్బర్ల కర్రీ', జస్ట్ ఎ మినిట్ 'క్యాబేజ్ శాండ్‌విచ్' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జీన్స్-2(రిపీట్), 05-30: ఆడాళ్ళా మజాకా: (రావులపాలెం అతివల అల్లరి ఆటల సందడి), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ (ఖతర్నాక్ కామెడీ షో): వినోదాల విందు... 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందో బ్రహ్మ రిపీట్
01:15 డీజే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందో బ్రహ్మ
10:15 డీజే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
అమృతం (ఉ.8:00, మ. 12:30, రా. 8:00)
హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ. 01:00, రా. 8:30)
ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ.10:00, మ. 2:30, రా. 9:30).
విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగల దోపిడి (కృష్ణ, దీప), 10-00: మార్నింగ్ షో: అమ్మో బొమ్మ (రాజేంద్ర ప్రసాద్, ఉమా శంకరి), మధ్యాహ్నం: 1-00: మాటినీ: వంశానికొక్కడు (బాలకృష్ణ, ఆమని), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దేవా ది గ్రేట్ (సత్యరాజ్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పంతాలు – పట్టింపులు (శోభన్‌బాబు, వాణిశ్రీ), 10-00: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఎగ్ ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఓట్స్ అండ్ వెజిటబుల్ బాత్ & ఓట్స్ లీఫీ అండ్ ఆలూ పరోటా, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – చల్ల ఉండలు & స్వీట్ పనియారం, ఉ.11.00, రా.10.45: గోరుముద్దలు – మంగుళూర్ బన్స్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పాలక్ రాజ్మా కర్రీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - సగ్గుబియ్యం పెరుగు వడలు & టమోట రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (గోవన్ – హిందు క్యూసైన్) - గోవన్ కోకోనట్ కేక్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – పాలకాయలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఆచారి రోస్టెడ్ చికెన్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – ఆహాతీర్ తుకా హష్య & బోహేమనియన్ డ్రెస్సింగ్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - శెనగల బిళ్ళల కర్రీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – తెరియాకి చికెన్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ పకోడి, సా.5.15: స్నాక్స్ – టమాటో పాస్తా.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: కడుపులో సునామీ... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ షిర్డీసాయిబాబా మందిరం సుజాతానగర్, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, దేశ్‌ముఖ్, రంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: కడుపులో సునామీ... 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 17-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రీపీట్), **సాయంత్రం:** 04-30 అష్టలక్ష్మి అనుగ్రహం శ్రీ మాచిరాజు కిరణ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం..

ఉదయం: 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీ వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 సాయిగీతామృతం, 06-00 సద్గురుస్తోత్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: రెడీ, 11-00 కామెడీ ఖిలాడీలు (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడీ ఖిలాడీలు, 05-00 జైకృష్ణ ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తులసి.

ఉదయం: 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: నమో వెంకటేశ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 04-00 సినిమా: ఊహలు గుసగుసలాడే, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్ .

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ముగ్గురు మొనగాళ్ళు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: పందెంకోడి, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు,10-00 సినిమా: శౌర్యం.

పాడి పశువులకు కాల్షియం ప్రాధాన్యం


పాల జ్వరంతో నీరసించిన ఆవు

పాడి పశువులకు అవసరమయ్యే స్థూల ధాతువులలో కాల్షియం ముఖ్యమైనది. పశువు శరీరంలో ఉండే కాల్షియంలో 99 శాతం ఎముకలు, దంతాల నిర్మాణంలో ఉంటుంది. పశువుల శరీరంలో కాల్షియం తగ్గితే నీరసించిపోవడం, ఆకలి మందగించడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని పొదిలి పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కె.బేబిరాణి తెలిపారు.

కాల్షియం పశువు పాల ఉత్పత్తికి, కండరాల సంకోచ, వ్యాకోచాలకు, ఎంజైములు, హార్మోన్లు సక్రమంగా పనిచేయడంలోను, నరాలను ఉత్తేజపరచడంలోను, దెబ్బల నుండి స్రవించే రక్తం గడ్డకట్టడంలోను సహకరిస్తుంది. సాధారణంగా పాడి పశువులకు రోజుకు సుమారు 120 -150 గ్రా. కాల్షియం అందించాల్సి ఉంటుంది.

పచ్చిక బయళ్లలో మేసే, వరిగడ్డి తినే పశువులకు సరిపడా కాల్షియం అందదు. కాయ జాతి పశుగ్రాసాలైన పిల్లిపెసర, అలసంద, జనుము, లూసర్న్ వంటి గ్రాసాలను కనీసం 5-10 కిలోలు మేపినప్పుడు కాల్షియంతోపాటు ఇతర ధాతువులు కూడా అందుతాయి. పశువుల ఆహారంలో కాల్షియం, భాస్వరం ధాతువుల నిష్పత్తి 2:1 ఉంటే అవి సక్రమంగా వినియోగించబడతాయి. పశువుల రక్తంలో, లీటరుకు 80-120 మి.గ్రా. కాల్షియం ఉంటుంది. రక్తంలో ఉండవలసిన ఈ కాల్షియం మోతాదును భాస్వరం ధాతువుతో పాటు ఇతర అంశాలు కూడా ప్రభావితం చేస్తాయి. కాల్షియం ధాతువు లోపం వలన పశువులలో వివిధ రకాలైన రుగ్మతలు కనిపిస్తాయి. అధిక పాల ఉత్పత్తి గల పశువుల్లో కాల్షియం లోపిస్తే పాలజ్వరం వచ్చే ప్రమాదం ఉంది. పశువు నీరసించి ఉంటుంది. ఒక్కోసారి కోమాలోకి వెళ్లి పశువు చనిపోయే ప్రమాదం ఉంది. కాల్షియం తగ్గితే పశువుకు ఇంట్రావీనస్ కాల్షియం ఇంజక్షన్లు ఇవ్వాలి. దాణాలో ఖనిజ లవణ మిశ్రమం రోజుకు 50-75 గ్రాములు కలిపి ఇవ్వాలి. **– న్యూస్‌టుడే, పొదిలి**

కనకాంబరానికి పురుగుల బెడద



తూర్పు, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, తదితర జిల్లాల్లో పూలసాగు ఎక్కువ. కనకాంబరంలో పురుగుల బెడద ఎక్కువని ఉద్యాన అధికారి ఎం.బబిత తెలిపారు. నివారణకు చేపట్టాల్సిన చర్యలను సూచించారు.

నులి పురుగులు: ఇవి మొక్కల వేర్లకు రంధ్రాలు చేసి బుడిపెలను కలుగజేస్తాయి. దీని వల్ల వేర్లు నీటిని, పోషకాలను కావాల్సిన మేర మొక్కకు అందించలేవు. అందువల్ల ఆకులు ముడుచుకుని ఊదా రంగుకు మారుతాయి. మొక్కలు గిడసబారతాయి. పూల పరిమాణం తగ్గుతుంది. నులి పురుగులు చేసిన రంధ్రాల గుండా శిలీంధ్రాలు వేర్లలోకి చేరి ఎండుతెగులు సోకే అవకాశం ఉంది. మొక్కలు ఎండిపోతాయి.

నివారణ చర్యగా నులిపురుగులున్న పొలంలో కనకాంబరం పూలసాగు చేపట్టే ముందు, సూర్యరశ్మీకరణ చేయాలి. నాటేముందు ఎకరాకు 200 కిలోల వేపపిండి వేసుకోవాలి. నాలుగు కిలోల ఫోరేట్ లేదా 10 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలు ఇసుకతో కలిపి చల్లాలి. నులిపురుగులు సోకిన మొక్కల్ని పెరికి నాశనం చేయాలి. బంతి పూలతో పంటమార్పిడి చేస్తే నేలలో నులిపురుగుల సంఖ్య తగ్గుతుంది.

పిండినల్లి: లేత కొమ్మలు, ఆకులు, పూమొగ్గలపై తెల్లని పొర కప్పినట్టుగా ఉండే పురుగులు గుంపులుగా చేరి రసం పీల్చడంతో ఆకులు పసుపురంగుకు మారి మొక్కలు గిడసబారతాయి. ఇవి విసర్జించే తియ్యని పదార్థంపై నల్లని బూజు పెరుగుతుంది. దీని వల్ల ఆకుల్లో కిరణజన్య సంయోగక్రియ జరగక మొక్కల పెరుగుదల తగ్గుతుంది. నివారణకు లీటరు నీటికి 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ కలిపిన ద్రావణాన్ని రెండుసార్లు 15 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన నారు నాటడం లేదా సాగుచేసిన పొలంలో శిలీంధ్రాలు ఉండటం వల్ల ఈ తెగులు వ్యాప్తి చెందుతుంది. ఈ శిలీంధ్రానికి నులిపురుగులు తోడైనప్పుడు మొక్కలు తొందరగా ఎండిపోతాయి. ఆకులు ముందుగా కిందికి వాలుతాయి. తరువాత పసుపు రంగుకు మారి కొమ్మల చివర్లు కిందికి వంగుతాయి. మొదట వేర్ల చివర్ల వద్ద తర్వాత నేల మట్టం వద్ద కాండం కుళ్లిపోతుంది. దీన్ని కాండంకుళ్లు అంటారు. లీటరు నీటికి 3 గ్రాములు కాంటాఫ్ కలిపిన ద్రావణాన్ని మొక్క మొదలు చుట్టూ భూమి తడిచేలా పోసి ఎండు తెగులును నివారించవచ్చు.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరిజిల్లా)


రహదారుల స్థాయి మార్పుతో అవస్థలు

భవిష్యత్తులో తప్పని ఇబ్బందులు

భీమవరం

రాష్ట్రప్రభుత్వం రహదారుల స్థాయి తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం వల్ల భవిష్యత్తులో అనేక రకాల సమస్యలు ఎదురయ్యే ప్రమాదం కనిపిస్తోంది. మద్యం దుకాణాల ఏర్పాటుకు ఉన్న నిబంధనల అడ్డంకిని తొలగించడం దీని ఉద్దేశం. ఈ పనే చేయకుంటే ఈ రంగం నుంచి వచ్చే ఆదాయం తగ్గిపోతుందని భావించి రహదారుల స్థాయి తగ్గించారు.

జాతీయరహదారులు, రాష్ట్ర ప్రధాన రహదారులపై మద్యం అమ్మకాలను నిలిపివేయాలంటూ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. రహదారులపై జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది జులై ఒకటో తేదీ నుంచి జాతీయ రహదారులపై అమ్మకాలు నిలిపివేశారు. కార్పొరేషన్లు, పురపాలకసంఘాలు, మండల కేంద్రాల పరిధిలో ఉన్న రాష్ట్ర ప్రధాన రహదారులను వాటి స్థాయి తగ్గించి జిల్లా మేజరు రహదారులుగా ప్రభుత్వం మార్చింది. ప్రత్యామ్నాయం లేక రాష్ట్ర ప్రధాన రహదారులను జిల్లా మేజరు రహదారులుగా మార్చింది. భీమవరం ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం పరిధిలో ఇలా స్థాయి తగ్గించిన రహదారులు 21 వరకు ఉన్నాయి. భీమవరం-గుడివాడ రహదారి, భీమవరం-కాళీపట్నం రహదారి, భీమవరం-నరసాపురం రహదారి, తణుకు-భీమవరం రహదారి, భీమవరం-దొంగపిండి రహదారి, నరసాపురం-అశ్వారావుపేట రహదారి, మేడపాడు-నరసాపురం రహదారి, పాలకొల్లు-దొడ్డిపట్ల రహదారి, చేబ్రోలు-ఉండి రహదారి, మార్టేరు-కోడేరు రహదారి, పాలకొల్లు-ఆచంట రహదారి, పెనుమంట్ర-వీరవాసరం రహదారి వంటివి ఇలా మార్చిన వాటిలో ఉన్నాయి. పురపాలక సంఘాలు, మండల కేంద్రాలు మీదుగా వెళ్లిన రాష్ట్రప్రధాన రహదారులను జిల్లా మేజరు రహదారులగా మార్చేశారు.



ట్రాఫిక్ ఆధారంగా ..

ఓ రహదారిపై వెళ్లే రహదారి ఆధారంగా దాని సామర్థ్యాన్ని గుర్తిస్తారు. గతంలో జిల్లా మేజరు రహదారులుగా ఉండే వాటిని రాష్ట్ర ప్రధాన రహదారులుగా మార్చాలంటూ అనేక మంది సిఫార్సులు చేసేవారు. రాష్ట్ర ప్రధాన రహదారులుగా ఉండేవాటికి నిర్మాణానికి, జిల్లా మేజరు రహదారుల నిర్మాణానికి స్పష్టమైన తేడా ఉంటుంది. రాష్ట్ర ప్రధాన రహదారులను 500 మిల్లీమీటర్ల మందంతో నిర్మిస్తారు. జిల్లా మేజరు రహదారులకైతే 325 మిల్లీమీటర్ల మందంతో నిర్మిస్తారు. రాష్ట్ర ప్రధాన రహదారుల స్థాయి మార్చినంత మాత్రాన ట్రాఫిక్ తగ్గిపోదు. రహదారి అంటే ఎలాగూ మరమ్మతులకు గురవుతూ ఉంటుంది. రహదారుల మరమ్మతులకు ప్రాధాన్య వారీగా ప్రభుత్వం కూడా నిధులు మంజూరు చేస్తుంది. ప్రధాన రహదారులగా ఉన్న వాటిని జిల్లా మేజరు రహదారులగా మార్చిన నేపథ్యంలో వాటికి నిధుల మంజూరులో జాప్యంతో పాటు తగ్గిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే అనేక చోట్ల నిధులు మంజూరు కాక అనేక రహదారులు మరమ్మతులు గురై ప్రయాణికులకు నరకాన్ని చూపిస్తున్నాయి. భవిష్యత్తులో మరింత ఇబ్బంది పడే అవకాశం ఉంది.

ఆర్అండ్‌బీ మూడు రకాలు

రాష్ట్ర రహదారులు - భవనాలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే రహదారులు మూడు రకాలు ఉన్నాయి. ఒకటి రాష్ట్ర ప్రధాన రహదారులు, రెండోవి జిల్లామేజరు రహదారులు, మూడోది గ్రామీణ రహదారులు. ఈ మూడింటి నిర్వహణ కూడా ఆర్అఈండ్‌బీ శాఖే చూస్తుంది. ఇవి కాకుండా జాతీయ రహదారులు గురించి అందరికీ తెలిసిందే. ఇవికాక పంచాయతీ రహదారులు, జిల్లాపరిషత్ రహదారులు కూడా ఉంటాయి. పురపాలక సంఘాల పరిధిలోని రహదారులు వాటి పరిధిలోకే వస్తాయి. రాష్ట్ర ప్రధాన రహదారుల స్థాయిని తగ్గించి జిల్లా మేజరు రహదారులుగా మార్చారు. రాష్ట్ర ప్రధాన రహదారులను కొన్నింటిని జాతీయ రహదారులుగా గతంలో మార్చారు. దీనివల్ల కేంద్రమే రహదారుల నిర్వహణ బాధ్యత చూసుకుంటుంది. దానివల్ల రాష్ట్రానికి కాస్త భారం తగ్గుతుంది. గతంలో జిల్లా మేజరు రహదారులను రాష్ట్ర ప్రధాన రహదారులుగానూ మార్చారు. ఇలా మార్చడం వల్ల రహదారుల నిర్వహణకు అధిక నిధులు మంజూరు చేయించేందుకు అవకాశం ఉంటుందని స్థానిక ప్రజాప్రతినిధులు పట్టుపట్టేవారు. గతంలో ఎప్పుడూ కూడా వీటి స్థాయి పెంచారు కానీ తగ్గించలేదు. ప్రస్తుతం వీటన్నింటికీ విరుద్ధంగా మద్యం దుకాణాలకోసమే వీటి స్థాయి తగ్గించారు. భవిష్యత్తులో వీటి నిర్వహణ ఇబ్బందిగా మారనుంది.

నిర్వహణ బాధ్యత మాదే

రాష్ట్ర ప్రధాన రహదారులను జిల్లా మేజరు రహదారులుగా మార్చినా వాటి నిర్వహణ మేమే చూస్తాం. వాటికి ఎటువంటి ఇబ్బంది ఉండదు.

- విజయరత్నం, కార్యనిర్వాహక ఇంజినీరు, రహదారులు - భవనాలశాఖ, భీమవరం

విరిగిన రైల్వేగేటు... నిలిచిన ట్రాఫిక్

రైల్వేగేటుప్రాంతం(నిడదవోలు), న్యూస్‌టుడే: నిడదవోలు రైల్వేగేటును బుధవారం సాయంత్రం లారీ ఢీ కొనడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీనికి తోడు కొన్ని రైళ్లను ఔటర్‌లో ఆపి మళ్లీ పంపించారు. నిడదవోలు నుంచి తాడేపల్లిగూడెం వైపు వెళ్లుతున్న లారీ నిడదవోలు వైపు ఉన్న గేటును ఢీకొంది. దీంతో గేటు వంగిపోవడంతో చాలా సేపటి వరకు ట్రాఫిక్ నిలిచిపోయింది. రైల్వే సిబ్బంది వచ్చి గేటుకు మరమ్మతులు చేపట్టారు. ఆ సమయంలో తాత్కాలికంగా మరో గేటును ఏర్పాటు చేసి రైళ్లు వస్తున్న సమయంలో వేసి.. అనంతరం దాని ద్వారానే ట్రాఫిక్‌ను నియంత్రించారు. నిడదవోలు వైపు ఆర్వోబీ, తాడేపల్లిగూడెం వైపు నీటి పారుదలశాఖ కార్యాలయం వరకు ట్రాఫిక్ నిలిచిపోయింది. రైల్వే సిబ్బంది మరమ్మతులు ప్రారంభించారు.



గేటుకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

మైనార్టీల ఆర్థిక సంస్థ ఈడీగా సాంబశివరావు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా మైనార్టీల ఆర్థిక సంస్థ ఈడీగా పి.సాంబశివరావు నియమితులయ్యారు. కడప జిల్లాలో పనిచేస్తున్న ఆయనను పశ్చిమగోదావరి జిల్లాలో నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన గురువారం ఇక్కడ బాధ్యతలు స్వీకరించనున్నారని సమాచారం. ప్రస్తుతం ఈ స్థానంలో ఎఫ్ఏసీ హోదాలో తూర్పుగోదావరి జిల్లాలో పనిచేస్తున్న వీఎస్ సుబ్రహ్మణ్యశాస్త్రి విధులు నిర్వర్తిస్తున్నారు.

కొత్త ధరలతో ఎరువులొచ్చాయ్..!

జీఎస్టీతో తగ్గిన భారం నూతన ఎమ్మార్పీలతో అన్నదాతకు ఊరట

పెంటపాడు, న్యూస్‌టుడే

జీఎస్టీ ప్రభావంతో ఎరువులు కొంతమేర తగ్గుముఖం పట్టాయి. ఎరువులపై గతంలో ఐదు శాతం వ్యాట్, ఒక శాతం ఎక్సైజ్ డ్యూటీ మొత్తం ఆరు శాతం పన్ను చెల్లించాల్సి వచ్చేది. జీఎస్టీ అమల్లోకి వచ్చిన మొదట్లో ఎరువులపై పన్నును 12 శాతంగా నిర్ణయించారు. ఈ నేపథ్యంలో రైతులు ఆందోళన చెందడం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రానికి లేఖ రాయడం తదితర పరిణామాలతో దాన్ని ఐదు శాతానికి జీఎస్టీ మండలి తగ్గించింది. దీంతో గతంతో పోల్చినపుడు ఒక శాతం ధరలు తగ్గినట్లయింది. మొన్నటి వరకు పాత స్టాకును వ్యాపారులు విక్రయించారు. ఇటీవల నూతన ఎమ్మార్పీలతో ఎరువులను కొన్ని కంపెనీలు సరఫరా చేశాయి.. ఫలితంగా ఒక్కో బస్తాపై రూ.3 నుంచి రూ.110 వరకు ధరలు తగ్గినట్లు స్పష్టమైంది. మొత్తం మీద జీఎస్టీ ప్రభావంతో జిల్లాలో ప్రధాన పంటలు సాగు చేసే రైతులకు రూ.7.50 కోట్లకు పైగా లబ్ధి చేకూరనుంది.



కొత్త ఎమ్మార్పీతో వచ్చిన బస్తా



ఎరువుల బస్తాలు

జిల్లాలో సుమారు మూడు లక్షల మంది రైతులు వ్యవసాయ, ఉద్యాన పంటలు సాగుచేస్తున్నారు. ఇందుకోసం ఏడాదికి యూరియా 1.50 లక్షల మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు లక్ష టన్నులు, మ్యూరేట్ ఆఫ్ పొటాష్(ఎంవోపీ) 50 వేల టన్నులు, సింగిల్ సూపర్ పాస్ఫేట్(ఎస్ఎస్‌పీ) 30 వేల టన్నులు మొత్తమ్మీద 3.30 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగిస్తారని అంచనా.

తగ్గించి విక్రయం

జీఎస్టీ ప్రభావంతో ఎరువుల ధరలు కొంతమేర తగ్గినా ప్రస్తుతం కంపెనీలు ఎమ్మార్పీ కంటే తక్కువ ధరకే డీలర్లకు సరఫరా చేస్తున్నాయి. మూడేళ్లుగా వర్షాభావ ప్రభావంతో కొన్నిచోట్ల సాధారణ సాగు విస్తీర్ణం తగ్గడం, కంపెనీలు మాత్రం ఎప్పటిలా విస్తీర్ణానికి తగ్గట్లుగా ఎరువులను ఉత్పత్తి చేయడంతో భారీగా నిల్వలు పెరిగిపోవడంతో ఇలా చేస్తున్నాయి. దీనిలో భాగంగా జిల్లాలో గత జూన్‌లో పాత స్టాకు రెండు లక్షల టన్నులు మిగిలిపోయింది. మన జిల్లా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్(డీబీటీ) జాబితాలో ఉండడంతో జిల్లాలో డీలర్లు వేరే జిల్లాకు ఎరువులు విక్రయించే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఎమ్మార్పీ కంటే బస్తాకు రూ.20 నుంచి రూ.25 వరకు తగ్గించి అమ్ముతున్నారు.

జిల్లాలో ఖరీఫ్ సాగు వివరాలు

పంట	విస్తీర్ణం ఎకరాల్లో	మిగులు (రూ.ల్లో)
వరి	5,46,091	—
చెరకు	45,190	68,01,095
పత్తి	17,032	9,36,760
మినుము	7954	44,542
మొక్కజొన్న	7,210	3,96,550

జీఎస్టీ ప్రభావంతో జిల్లాలో కేవలం వరి పంటకు ఖరీఫ్, రబీల సాగు నిమిత్తం రూ. 6,74,42,238 ఆదా అవనుంది.

ఎరువుల ధరలు తగ్గుదల (రూపాయల్లో) ఇలా

ఎరువు	పాత ధర	కొత్త ధర	వ్యత్యాసం
యూరియా	298	295	3
డీఏపీ	1092	1081	11
28-28-0	1134	1122	12
14-35-14	1134	1122	12
20-20-0	882	873	9
10-26-26	1154	1044	110
ఎంవోపీ	577	575	2
సింగిల్ సూపర్ పాస్ఫేట్	358	361	3

విభిన్న ప్రతిభావంతులకు శిక్షణ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: నిరుద్యోగులైన విభిన్న ప్రతిభావంతులకు యూత్ ఫర్ జాబ్స్ అనే సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ అందిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ వి.ప్రసాదరావు తెలిపారు. అంధులకు కంప్యూటర్ టైపింగ్‌లో, బధిర మహిలలకు బ్యూటీషియన్, బీపీవో, డీటీపీ తదితర అంశాల్లో శిక్షణ ఇస్తారన్నారు. పదో తరగతి, ఆపై కోర్సులు చదివి 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. 40 శాతం వైకల్యం కలిగినట్లు ధ్రువపత్రం పొంది ఉండాలన్నారు. అభ్యర్థులకు రెండు నెలలపాటు శిక్షణ ఇచ్చి వివిధ సంస్థల్లో ఉద్యోగావకాశాలను కల్పిస్తారని చెప్పారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన, వసతి కల్పిస్తారన్నారు. అభ్యర్థుల ఎంపిక కోసం ఈనెల 19న ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో, 22న తాడేపల్లిగూడెం పురపాలక కార్యాలయంలో, 23న కొవ్వూరు పురపాలక కార్యాలయంలో, 26న భీమవరం పురపాలక కార్యాలయంలో మౌఖిక పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

ఏపీయూడబ్ల్యూజే 60 వసంతాల వేడుకలు ప్రారంభం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏపీయూడబ్ల్యూజే 60 వసంతాల వేడుకలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సంఘం నాయకులు, సభ్యులు నగరంలో ప్రదర్శన నిర్వహించారు. స్థానిక సమాచార శాఖ కార్యాలయం నుంచి ద్విచక్ర వాహనాలపై ప్రదర్శనగా బయలుదేరి పాత బస్టాండ్ సెంటర్‌కు చేరుకున్నారు. అక్కడ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం ప్రదర్శనగా స్థానిక కస్తూరిబా నగరపాలక బాలికోన్నత పాఠశాలకు చేరుకున్నారు. ఆ పాఠశాలలో విద్యార్థినులు ఏపీయూడబ్ల్యూజే అక్షరాల ఆకృతిలో కూర్చొని పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు జీవీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ 60వ వసరత్సోవాన్ని పురస్కరించుకుని ఏలూరు సెయింట్ థెరిసా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో గురువారం సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మాజీ సైనికుల పిల్లలకు ఉపకార వేతనాలు

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: మాజీ సైనికుల పిల్లలకు ఉపకారవేతనాల మంజూరు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సైనిక సంక్షేమ అధికారి వి.వి.రాజారావు తెలిపారు. ఒకటో తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న విద్యార్థులకు నెలకు రూ.1000 చొప్పున ఉపకార వేతనాలు మంజూరవుతాయన్నారు. పూర్తి వివరాలకు జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో గానీ, 08812-253687కు ఫోన్ చేసి సంప్రదించవచ్చన్నారు.

దిల్లీ వెళ్లిన కలెక్టర్ భాస్కర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: దిల్లీలో గురువారం జరిగే అటవీ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు కలెక్టర్ కె.భాస్కర్ బుధవారం సాయంత్రం ఇక్కడి నుంచి బయలుదేరి వెళ్లారు. సమావేశం అనంతరం బయలుదేరి జిల్లాకు తిరిగి వస్తారు. శుక్రవారం ఉదయం నుంచి కలెక్టర్ భాస్కర్ యథావిధిగా విధులకు హాజరవుతారని కలెక్టరేట్ వర్గాలు తెలిపాయి.



ప్రతిభ

ముఖ్యమైన తేదీలు

★ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పోస్టులకు: *9* సెప్టెంబరు
★ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు: *12* సెప్టెంబరు
★ వైద్య విధాన పరిషత్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులు, లెక్చరర్ పోస్టులు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టులకు: *15* సెప్టెంబరు

1857 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు

టీఎస్‌పీఎస్‌సీ

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిరుద్యోగులకు తీపి కబురు ప్రకటించింది. మొత్తం 2345 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ శాఖల్లో జనరల్ రిక్రూట్‌మెంట్ కింద ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఖాళీలు, అర్హతలు, ఎంపిక విధానం మొదలైన వివరాలు..

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

మొత్తం ఖాళీలు: 1857
వయసు: 18 నుంచి 31 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతన శ్రేణి: రూ.16,400 - 49,870
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించిన 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభం.

చివరి తేది: 12 సెప్టెంబరు

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు

★ మొత్తం ఖాళీలు: 205.

★ విభాగాల వారీగా ఖాళీలు: అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 41, పీడియాట్రిక్స్ - 27, అనెస్తీషియా - 39, ఆర్థోపెడిక్స్ - 5, ఈఎన్‌టీ - 20, డెర్మటాలజీ - 1, పాథాలజీ - 16, జనరల్ మెడిసిన్ - 34, సైకియాట్రిక్ - 3, రేడియాలజీ - 3, జనరల్ సర్జరీ - 16.

★ అర్హత: సంబంధిత విభాగంలో పీజీ డిగ్రీ/ డిప్లొమా లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: పేపర్ - 1లో జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

✪ పేపర్ - 2లో సెక్షన్ - ఎ, సెక్షన్ - బి అనే రెండు విభాగాలు ఉంటాయి. సెక్షన్ - ఎలో బేసిక్ యూజీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు (అందరికీ కామన్). సెక్షన్ - బిలో సంబంధిత పీజీ డిప్లొమా/ పీజీ డిగ్రీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.

✪ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేది: 15 సెప్టెంబరు

ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 90

★ అర్హత: అగ్రికల్చర్ ఒక సబ్జెక్టుగా ఏదైనా డిగ్రీ లేదా బోటనీ/ ఫారెస్ట్రీ/ హార్టికల్చర్/ జువాలజీ/ ఫిజిక్స్/ కెమిస్ట్రీ/ మ్యాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ జియాలజీలో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి లేదా కెమికల్/ మెకానికల్/ సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 31 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.21,230 - 63,010

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయి.

చివరి తేది: 12 సెప్టెంబరు

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 67.

★ అర్హత: అగ్రికల్చర్/ బోటనీ/ కెమిస్ట్రీ/ కంప్యూటర్ అప్లికేషన్స్ లేదా కంప్యూటర్ సైన్స్/ ఇంజినీరింగ్ (అగ్రికల్చర్/ కెమికల్/ సివిల్/ కంప్యూటర్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ మెకానికల్)/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ ఫారెస్ట్రీ/ జియాలజీ/ హార్టికల్చర్/ మ్యాథమెటిక్స్/ ఫిజిక్స్/ స్టాటిస్టిక్స్/ వెటర్నరీ సైన్స్/ జువాలజీలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.31460 - 84970

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: జనరల్ ఇంగ్లిష్ పేపర్ (100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100), మ్యాథమెటిక్స్ పేపర్ (ఎస్ఎస్‌సీ/ హయ్యర్ స్కూల్ స్టాండర్డ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100)లో సాధించిన మార్కులను క్వాలిఫయింగ్ మార్కులుగా పరిగణిస్తారు. 150 మార్కులకు జనరల్ స్టడీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. ఆప్షనల్ పేపర్‌లో (ఏదైనా ఒకటి మాత్రమే) 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మరో 50 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ చివరి తేది: 12 సెప్టెంబరు

ట్యూటర్

★ మొత్తం ఖాళీలు: - 65

★ విభాగాల వారీగా ఖాళీలు: క్లినికల్ - 33. ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ నాన్ - క్లినికల్ - 32. ఎంబీబీఎస్/ ఎంఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి.(మెడికల్ స్పెషాలిటీ విభాగాల్లో)

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

ఉద్యోగాలు Jobs

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

★ పేపర్ - 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ పేపర్ - 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో.

★ చివరి తేది: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 43.

★ అర్హత: ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,780

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఉంటాయి. సమయం: రెండున్నర గంటలు, మార్కులు 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు: 300. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేది: 15 సెప్టెంబరు

డెంటల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 10.

★ అర్హత: బీడీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. తెలంగాణ స్టేట్ డెంటిస్ట్స్ రిజిస్ట్రేషన్ ట్రైబ్యునల్‌లో లేదా ఏపీ స్టేట్ డెంటల్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలి.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహిస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో డెంటల్ సర్జరీకి సంబంధించి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ చివరి తేది: 15 సెప్టెంబరు

లెక్చరర్లు

★ మొత్తం ఖాళీలు: 6

★ విభాగాలు: రేడియోలాజికల్ ఫిజిక్స్, ఫిజిస్ట్

★ అర్హత: ప్రథమశ్రేణి మార్కులతో ఫిజిక్స్/ న్యూక్లియర్ ఫిజిక్స్‌లో ఎంఎస్సీ ఉత్తీర్ణతతోపాటు బార్క్ నుంచి హాస్పిటల్ ఫిజిక్స్, రేడియోలాజికల్ ఫిజిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రెయినింగ్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ. 37,100 - 91,450

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

పేపర్ – 2: పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా స్థాయిలో రేడియోలాజికల్ ఫిజిక్స్/ మెడికల్ ఫిజిక్స్‌కు సంబంధించి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.

★ చివరి తేది: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో అసిస్టెంట్ ఫిజియోథెరపిస్ట్

★ ఖాళీలు: 2

★ అర్హత: ఫిజియోథెరపీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.17,890 - 53,950

★ ఎంపిక: రాతపరీక్ష ఆధారంగా.

★ పరీక్షా విధానం: మొత్తం 300 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి.

పేపర్ 1: జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు 150. సమయం: రెండున్నర గంటలు.

పేపర్ 2: ఫిజియోథెరపీ (డిప్లొమా స్థాయిలో) నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు 150.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేది: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.tspsc.gov.in**

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ

గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ ఖాళీలు: హిస్టరీ, ఆర్కియాలజీ - 1.
✪ తెలుగు, ఓరియంటల్ లాంగ్వేజెస్ - 1.
✪ కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ - 1.
✪ సోషియాలజీ, సోషల్ వర్క్ - 1.
✪ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఛైర్ - 1.
✪ జువాలజీ - 1.
✪ బోటనీ, మైక్రోబయాలజీ - 1.
✪ మ్యాథమెటిక్స్ - 1.
✪ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ - డీన్ - 1.
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
✪ పూర్తిచేసిన దరఖాస్తుతోపాటు 'రిజిస్ట్రార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, నాగార్జున నగర్ - 522510, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్' పేరిట ఎస్‌బీఐలో తీసిన రూ.2 వేల డీడీ జతచేసి పంపాలి.

చివరి తేది: 9 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.anu.ac.in**

బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీ

శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ విభాగాల్లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ వివరాలు: ఆర్ట్స్: ప్రొఫెసర్ (లా - 1, సోషల్ వర్క్ - 1)
✪ సైన్స్: ప్రొఫెసర్ (బయోటెక్నాలజీ - 1, మ్యాథమెటిక్స్ - 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ - 1).
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
✪ రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.2000

చివరి తేది: ***29 ఆగస్టు***

✪ వెబ్‌సైట్: **www.brau.edu.in**

ఐఐఎం, విశాఖపట్నం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీ చేయనుంది.

✪ ఖాళీలు: అకౌంటెంట్ -1, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (జనరల్ అడ్మినిస్ట్రేషన్) - 1, జూనియర్ ఇంజినీర్ -1, సీనియర్ లైబ్రరీ అండ్ ఇన్ఫో అసిస్టెంట్ - 1, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్ - 1.

వెబ్‌సైట్: **www.iimv.ac.in**

IBPS - RRBs Recruitment


No. of Questions: 80 | **Maximum Marks: 80** | **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

(37 – 39):




37. I. ✔ II. ✔
Both I and II follows.

38. I. ✔ II. ✕
Only I follows.

39. I. ✕ II. ✕
Neither I nor II follows.

40.



I. ✕ II. ✔
Only II follows.

41. 8×20 men $= 8 \times 32$ women
$\Rightarrow$ 5 men = 8 women
5 men + 8 women = 16 women
$M_1D_1 = M_2D_2$
$\Rightarrow 8 \times 32 = 16 \times D_2$
$\Rightarrow D_2 = \frac{8 \times 32}{16} = 16$ days

42. Side of the square
$= \sqrt{1024} = 32$ cm.
∴ Length of rectangle
$= 2 \times 32 = 64$ cm.
Breadth of rectangle = 32 – 12 = 20 cm.
∴ Required ratio = 64 : 20 = 16 : 5

43. $x + x + 2 + x + 4 + x + 6 + x + 8 = 220$
$\Rightarrow 5x + 20 = 220 \Rightarrow x = 40$
Second lowest number of different set
$= 2 \times 40 - 37 = 43$
∴ Required sum
= 42 + 43 + 44 + 45 + 46 = 220

44. Bus fare = Rs. 420
Train fare $= 2 \times 420 \times \frac{3}{4} =$ Rs. 630
∴ Required total fare
= Rs. $(2 \times 420 + 4 \times 630)$ = Rs. (840 + 2520)
= Rs. 3360

45. Speed of tractor $= \frac{360}{12} = 30$ kmph
Speed of jeep $= 30 \times \frac{250}{100} = 75$ kmph
∴ Speed of car $= \frac{3}{5} \times 75 = 45$ kmph
∴ Average speed of car and jeep together
$= \left(\frac{75 + 45}{2}\right)$ kmph = 60 kmph

46. Gita's average earnings
$= \frac{140 + 200 + 420 + 400}{4} = \frac{1160}{4} =$ Rs. 290

47. Amount earned by Rahul and Naveen
= 180 + 260 + 340 + 160 = Rs. 940

48. Naveen's total earnings on Wednesday
= 420 + 120 = Rs. 540

49. Required difference = 240 – 200 = Rs. 40

50. Required ratio = 360 : 120 : 160
= 9 : 3 : 4

51. It is obvious from the table.

52. Percentage increase in 2006
$= \frac{-12.5 - 5.3}{5.3} \times 100 = 136$

53. Required difference
$= (14.5 - 6.6) \times 1000 =$ Rs. 7900

54. Total monthly rent at Virar over the years
$= (1.1 + 2.1 + 1.8 + 3.6 + 5.5 + 7.8) \times 1000$
= Rs. 21900
∴ Required percentage $= \frac{9800}{21900} \times 100 = 45$

55. It is obvious from the table.

56. **I.** $5x^2 - 18x + 9 = 0$
$\Rightarrow 5x^2 - 15x - 3x + 9 = 0$
$\Rightarrow 5x(x - 3) - 3(x - 3) = 0$
$\Rightarrow (x - 3)(5x - 3) = 0$
∴ $x = 3$ or $\frac{3}{5}$
II. $20y^2 - 13y + 2 = 0$
$\Rightarrow 20y^2 - 8y - 5y + 2 = 0$
$\Rightarrow 4y(5y - 2) - 1(5y - 2) = 0$
$\Rightarrow (4y - 1)(5y - 2) = 0$
∴ $y = \frac{1}{4}$ or $\frac{2}{5}$
Clearly, $x > y$

57. **I.** $x^3 = 878 + 453 = 1331$
∴ $x = \sqrt[3]{1331} = 11$
II. $y^2 = 82 + 39 = 121$
∴ $y = \sqrt{121} = \pm 11$
∴ $x \geq y$

58. **I.** $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$
$\Rightarrow 3 + 4 = x \Rightarrow x = 7$
II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$
$\Rightarrow y^{7/2} = 7^{7/2} \Rightarrow y = 7$
∴ $x = y$

59. **I.** $9x - 4x = 54.55 + 15.45$
$\Rightarrow 5x = 70 \Rightarrow x = 14$
II. $\sqrt{y + 155} = 7 + 6 = 13$
$\Rightarrow y + 155 = 169$
$\Rightarrow y = 169 - 155 = 14$
∴ $x = y$

60. **I.** $x^2 + 11x + 30 = 0$
$\Rightarrow x^2 + 6x + 5x + 30 = 0$
$\Rightarrow x(x + 6) + 5(x + 6) = 0$
$\Rightarrow (x + 5)(x + 6) = 0$
∴ $x = -5$ or -6
II. $y^2 + 7y + 12 = 0$
$\Rightarrow y^2 + 4y + 3y + 12 = 0$
$\Rightarrow y(y + 4) + 3(y + 4) = 0$
$\Rightarrow (y + 3)(y + 4) = 0$
∴ $y = -3$ or -4
Clearly, $x < y$

61. The pattern of the number series is :
$7 \times 2 + 6 = 20$; $20 \times 2 + 6 = 46$
$46 \times 2 + 6 = 98$
$98 \times 2 + 6 = 202$
$202 \times 2 + 6 = 404 + 6 =$ 410

Send your feedback to
pratibhadesk@eenadu.net

62. The pattern of the number series is :
$210 - 1^3 = 209$
$209 + 2^2 = 213$
$213 - 3^3 = 186$
$186 + 4^2 = 202$
$202 - 5^3 = 202 - 125 =$ 77

63. (5) The pattern of the number series is :
27 + 11 = 38
38 + 33 = 71
71 + 55 = 126
126 + 77 = 203
203 + 99 = 302

64. (3) The pattern of the number series is :
$435 - 9 \times 9 = 354$
$354 - 9 \times 8 = 282$
$282 - 9 \times 7 = 219$
$219 - 9 \times 6 = 165$
$165 - 9 \times 5 =$ 120

65. (3) The pattern of the number series is :
$4 + 14^2 = 4 + 196 = 200$
$200 + 13^2 = 200 + 169 = 369$
$369 + 12^2 = 369 + 144 = 513$
$513 + 11^2 = 513 + 121 = 634$
$634 + 10^2 = 634 + 100 =$ 734

Calculations (66 – 70):
∴ 25% = 75
∴ 100% $= \frac{75}{25} \times 100 = 300$
∴ Total females = 300
Computer Science $\Rightarrow \frac{300 \times 35}{100} = 105$
Civil Engineering $\Rightarrow \frac{300 \times 5}{100} = 15$
Electrical Engineering $\Rightarrow \frac{300 \times 20}{100} = 60$
Mechanical Engineering $\Rightarrow \frac{300 \times 15}{100} = 45$
Bio-technology = 75
Total males = 700 – 300 = 400
Computer Science $\Rightarrow \frac{400 \times 30}{100} = 120$
Civil Engineering $\Rightarrow \frac{400 \times 15}{100} = 60$
Electrical Engineering $\Rightarrow \frac{400 \times 18}{100} = 72$
Mechanical Engineering $\Rightarrow \frac{400 \times 12}{100} = 48$
Bio-technology $= 400 \times \frac{25}{100} = 100$

66. Required percent $= \left(\frac{100 - 75}{75}\right) \times 100$
$= \frac{100}{3} = 33\frac{1}{3}$ %

67. Required ratio = 120 : 105 = 8 : 7

68. Required difference
= 72 + 48 – 60 – 45 = 15

69. Civil Engineering + Computer Science :
Total students = 105 + 15 + 120 + 60 = 300
Male students = 180
∴ Required percent $= \frac{180}{300} \times 100 = 60$

70. Required average
$= \frac{45 + 75 + 48 + 100}{2} = \frac{268}{2} = 134$

71. ? = 466 + 765 – 212 = 1019
∴ Required answer = 1020

72. $? = \frac{150 \times 150}{100} + 150$
= 225 + 150 = 375

73. $? = \frac{300 \times 750}{1000} - 1400$
= 2250 – 1400 = 850

74. ? = 51 – 34 + 21 = 38
∴ Required answer = 40

75. $? = \frac{900}{30} \times \frac{90}{300} \times \frac{600}{50} = 108$
∴ Required answer = 110

76. C.P. of wrist watch
$= \frac{100}{100 - \text{loss\%}} \times$ S.P.
= Rs. $\left(\frac{100}{75} \times 2400\right)$ = Rs. 3200
∴ Required S.P. of wrist watch =
Rs. $\left(\frac{125}{100} \times 3200\right)$
= Rs. 4000

77. Fifth number
$= 5 \times 56 - 4 \times 54 = 280 - 216 = 64$

78. Let the number be x.
∴ $x + \frac{7}{9} \times \frac{35}{100} \times 900 = 325$
$\Rightarrow x + 245 = 325$
$\Rightarrow x = 325 - 245 = 80$

79. x + 4x + 5x + 60 = 360"
$\Rightarrow 10x = 300° \Rightarrow x = 30$
∴ Required difference = 5x – x
$= 4x = 4 \times 30 = 120"$

80. On dividing 1740 by 88,
the remainder = 68
∴ Required number = 68.

This model paper was prepared by subject experts of RACE Institute, Hyderabad

ఉద్యోగాలు

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) కింది పోస్టులను భర్తీ చేయనుంది.

- ఖాళీలు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (న్యూక్లియర్) - 1.
- జనరల్ మేనేజర్ (ఆర్ అండ్ డీ) - 1.
- డిప్యూటీ జనరల్ మేనేజర్ (కంపెనీ సెక్రటరీ) - 1.
- పర్చేజ్ మేనేజర్ - 3.
- ఈసీఐఎల్ స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ద్వారా కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది. వీటిని బధిరులకు కేటాయించారు.
- సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ - 1
- అకౌంట్స్ ఆఫీసర్ - 2. పర్సనల్ ఆఫీసర్ - 2.
- ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- చివరి తేదీ: 31 ఆగస్టు

వెబ్‌సైట్: careers.ecil.co.in

నిట్ శాశ్వత భవన నిర్మాణాలకు కృషి : మంత్రి

తాడేపల్లిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ఏపీ నిట్ శాశ్వత భవన నిర్మాణాలను త్వరితగతిన చేపట్టేందుకు కృషి చేస్తున్నామని దేవాదాయ శాఖామంత్రి పైడికొండల మాణిక్యాలరావు పేర్కొన్నారు. గూడెం మండలం పెదతాడేపల్లిలోని ఏపీ నిట్ తాత్కాలిక ప్రాంగణంలో బుధవారం ఈ విద్యాసంవత్సరం చేరే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను ఏపీ నిట్ రెసిడెంట్ కో ఆర్డినేటర్ డాక్టర్ సూరపనేని శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథి మంత్రి మాణిక్యాలరావు మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో నిట్ ఏర్పాటుకు అప్పటి కేంద్ర మంత్రులు ఎం.వెంకయ్యనాయుడు, స్మృతి ఇరానీ పూర్తి సహకారం అందించటం వల్లనే ఏర్పాటు చేయగలిగామని తెలిపారు. ఏపీ నిట్‌కు కేటాయించిన విమానాశ్రయ భూముల్లో శాశ్వత భవన నిర్మాణాలను చేపట్టేందుకు సీపీడబ్ల్యూవో అధికారులు ఇప్పటికే డీపీఆర్‌ను సిద్ధం చేశారని తెలిపారు. అయితే నిధుల విడుదలలో కొన్ని ఇబ్బందులున్నాయని, ఈ విషయాన్ని ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లి శాశ్వత భవన సముదాయాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిధులు మంజూరయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. తాడేపల్లిగూడెం వచ్చి తప్పు చేశామనే భావన విద్యార్థుల్లో కలగకుండా ఏడాదిలోనే విమానాశ్రయ భూముల్లో శాశ్వత భవన నిర్మాణాలను పూర్తిచేసి నాలుగో సంవత్సరం విద్యార్థులకు ధ్రువపత్రాలను పంపిణీ చేస్తామని తెలిపారు. ఏపీ నిట్ విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకుని వరంగల్ నిట్‌కు చెందిన సీనియర్ ఫ్యాకల్టీని ఇక్కడకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. దేశంలోని పలు నిట్ సంస్థలు మొట్టమొదటిసారిగా 120 సీట్లతోనే ప్రారంభమయ్యాయని, ఏపీ నిట్‌కు మాత్రం కేంద్రం 480 సీట్లు



జీఆర్‌సిరెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

కేటాయించిందని చెప్పారు. వీరందరికి వసతి సదుపాయాలను కల్పించటం వాసవి కళాశాల యాజమాన్యానికి తలకుమించిన భారమే అయినప్పటికి ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని వసతులను సమకూర్చటం అభినందనీయమని పేర్కొన్నారు. ఏపీ నిట్ మెంటార్ డైరెక్టర్ జీఆర్‌సి రెడ్డి మాట్లాడుతూ సీనియర్ ప్యాకల్టీని వరంగల్ నిట్ నుంచి ఏపీ నిట్‌కు పంపుతామని హామీ ఇచ్చారు. కేంద్రం 67 టీచింగ్, 73 నాన్‌టీచింగ్ పోస్టులను కేటాయించిందని, ఆయా పోస్టులను త్వరలోనే పూర్తిస్థాయిలో భర్తీ చేస్తామని తెలిపారు. ఏపీ నిట్‌లో ఎటువంటి ర్యాగింగ్ లేదన్నారు. ఒకవేళ ఎవరైనా సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్ఈసి వరంగల్ ఆచార్యులు పి.జి. శాస్త్రి, వరంగల్ నిట్ రిజిస్ట్రార్ కె.లక్ష్మారెడ్డి, ఆచార్యులు జి. అంబాప్రసాద్, సాయి, పి.రవికుమార్, పి.నాగేశ్వరరావు మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు నిరంతరం శ్రమించాలని సూచించారు. ఏపీ నిట్‌ను దేశంలో 31వదిగా గుర్తిస్తూ కేంద్రం ఇటీవల రాజపత్రం విడుదల చేసిందని వివరించారు. వాసవి కళాశాల ఛైర్మన్ గ్రంధి సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో 13వ స్థానంలో ఉన్న ఏపీ నిట్‌ను 5, 6 స్థానాల్లోకి తీసుకొచ్చేలా కృషి చేయాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీనివాసరావు మాట్లాడుతూ నిట్‌లో చేరిన విద్యార్థులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సిందేనని తెలిపారు. రెగ్యులర్‌గా తరగతులకు హాజరుకావటంతోపాటు ప్రణాళికాబద్ధంగా చదివితే భవిష్యత్తుని తీర్చిదిద్దుకోవచ్చని సూచించారు. అనంతరం మంత్రి మాణిక్యాలరావును, జీఆర్‌సీ రెడ్డిని, శాస్త్రిని, లక్ష్మారెడ్డిని, ఆచార్యులను ఘనంగా సత్కరించారు. ముందుగా జీఆర్‌సి రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసవి కళాశాల ఉపాధ్యక్షులు సీహెచ్‌ఎస్ఎన్.మూర్తి, డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీహరిరావు, ఎస్‌బిహెచ్ బ్రాంచ్ మేనేజర్ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

కలలు కన్నారు... సాకారం చేసుకున్నారు

ఏపీ నిట్ ప్రథమ సంవత్సరం విద్యార్థుల మనోగతం

పెదతాడేపల్లి (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: కలలు కనండి... వాటిని సాకారం చేసుకోండి అన్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం మాటలు ఆ విద్యార్థుల్లో స్ఫూర్తిని రగిలించాయి. నిట్‌లో చదవాలన్న వారి కోరికను నెరవేర్చుకునేందుకు పుస్తకాలతో రేయింబవళ్లు కుస్తీలు పట్టారు. నైపుణ్యాలను పెంపొందించుకోవటంతోపాటు చదువులో అద్భుత ప్రతిభను కనబరిచి, లక్ష్యసాధన కోసం కఠోరంగా శ్రమించారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మెరుగైన ర్యాంకులను సాధించి ఏపీ నిట్‌లో ఇటీవల ప్రవేశాలు పొందారు. కల సాకారమైతే పొందే ఆనందం అనిర్వచణీయం. మాటల్లో వర్ణించలేం. భవిష్యత్తుపై ఎన్నో కలలతో.. . మరెన్నో... ఆశలతో... ఇంకొన్ని ఊహలతో పెదతాడేపల్లిలోని ఏపీ నిట్ తాత్కాలిక ప్రాంగణంలోకి 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యార్థులు అడుగు పెట్టారు. ఇష్టమైన కోర్సులో చేరి బంగారు భవిష్యత్తుకు మెరుగులు దిద్దుకుంటున్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే విజయ శిఖరాలకు చేరుకోవటం పెద్దకష్టమేమీకాదంటున్నారు ఆ విద్యార్థులు. తమ కష్టానికి తోడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలిచి ప్రోత్సాహించటంతో అనుకున్న లక్ష్యాన్ని సాధించామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. వారి ఆలోచనలు, అభిప్రాయాలు ఇలా ఉన్నాయి.



హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

ఐఏఎస్ కావాలని




ఐఏఎస్ కావటమే లక్ష్యంగా సాగుతున్న ఇతని పేరు **పల్లగాని సాయివరుణ్.** ఇతని స్వస్థలం ఏలూరు. తండ్రి సోమేశ్వరరావు ఉపాధ్యాయుడుకాగా, తల్లి బాలమ్మ గృహిణి. లక్ష్య సాధన కోసం ప్రణాళికాబద్ధంగా చదువుతూ దూసుకెళ్తున్నారు. 10వ తరగతిలో 9.8 గ్రేడు, ఇంటర్మీడియట్‌లో 983 మార్కులు పొందాడు. జేఈఈలో 41 వేలు ర్యాంకు సాధించి ఏపీ నిట్ సివిల్ విభాగంలో సీటు పొందారు.

కంపెనీ సీఈవో కావాలని



న్యూ దిల్లీకి చెందిన ఈమే పేరు **ఎన్. వైష్ణవి.** ఈమె తండ్రి మూర్తి ప్రయివేటు ఉద్యోగికాగా, తల్లి సునందన గృహిణి. సాఫ్ట్‌వేర్ కంపెనీ సీఈవోగా స్థిరపడాలన్నదే ఈమె జీవితాశయం. అందుకు తగ్గట్టుగా ప్రణాళికలను రచించుకుని ముందుకెళ్తున్నారు. 10వ తరగతిలో 9.7 గ్రేడు, ఇంటర్‌లో 90 శాతం మార్కులు సాధించింది. జేఈఈలో 36వేలు ర్యాంకు సాధించి ఏపీ నిట్‌లో సివిల్ విభాగంలో సీటు పొందింది.

ప్రజా సేవలో తరించాలని



హైదరాబాద్‌కు చెందిన ఇతని పేరు **కె. నితిన్** గురురాజ్. ఇతని తండ్రి రవీంద్రనాథ్ ప్రయివేటు ఉద్యోగికాగా, తల్లి పుష్పవతి అధ్యాపకురాలు. విద్యావంతుల కుటుంబ కావటంతో చిన్నప్పటి నుంచి ఐఏఎస్ సాధించాలని పట్టుదలగా చదువుతున్నారు. 10వ తరగతిలో 9.8 గ్రేడు, ఇంటర్‌లో 97 శాతం మార్కులు సాధించారు. జేఈఈలో 23వేలు ర్యాంకు సాధించి ఏపీ నిట్‌లో ఈసీఈ విభాగంలో సీటు పొందారు.

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా రాణించాలని



భీమవరానికి చెందిన ఈమె పేరు **పిఎన్ ఎస్.మేఘన.** ఈమె తండ్రి శంకర్ ఉపాధ్యాయుడుకాగా, తల్లి అనురాధ గృహిణి. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా స్థిరపడాలన్నది ఈమె చిరకాల స్వప్నం. ఇందుకు రేయింబవళ్లు కఠోరంగా శ్రమిస్తున్నారు. 10వ తరగతిలో 10 గ్రేడు, ఇంటర్మీడియట్‌లో 988 మార్కులు సాధించారు. జేఈఈలో 6 వేల ర్యాంకు సాధించి ఏపీ నిట్‌లో ఈసిఈ విభాగంలో సీటుని దక్కించుకున్నారు.

ఇంజినీర్ కావటమే ధ్యేయం



రాజస్థాన్‌కు చెందిన ఇతని పేరు **చాతి జాన్.** ఇతని తండ్రి ప్రదీప్‌కుమార్ ఉపాధ్యాయుడుకాగా తల్లి రీతు జాన్ గృహిణి. విద్యావంతుల కుటుంబానికి చెందిన ఇతను చిన్నప్పటి నుంచి నిట్‌లో చదవాలని కలలుకన్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో 11 వేలు ర్యాంకు సాధించి ఏపీ నిట్ సివిల్‌లో సీటు పొందారు. 10వ తరగతిలో 10 గ్రేడు, ఇంటర్మీడియట్‌లో 90 శాతం మార్కులు సాధించారు. ఇంజినీర్ కావటమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు.

డిజైనింగ్ ఇంజినీర్‌గా స్థిరపడాలని



తూర్పుగోదావరి జిల్లా రావులపాలేనికి చెందిన ఈ విద్యార్థిని పేరు **ఏఎస్ఎస్ఎన్ శివాణి.** ఈమె తండ్రి మునేశ్వరరావు గుత్తేదారుడుకాగా తల్లి గృహిణి. 10వ తరగతిలో 10 గేడ్రు, ఇంటర్‌లో 986 మార్కులు సాధించారు. జేఈఈలో 33వేల ర్యాంకుతో ఏపీ నిట్ సివిల్ విభాగంలో సీటుని దక్కించుకున్నారు. డిజైనింగ్ ఇంజినీర్‌గా స్థిరపడటమే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు.



బియ్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు

బియ్యం మిల్లుపై విజిలెన్స్ దాడి

250 క్వింటాళ్లు రేషన్ బియ్యం స్వాధీనం

చింతలపూడి, న్యూస్‌టుడే: 'నల్లబజారులో తెల్లబియ్యం' శీర్షికతో ఈ నెల 14న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి విజిలెన్స్ అధికారులు స్పందించారు. చింతలపూడిలోని రైసుమిల్లుపై దాడులు చేశారు. చింతలపూడి కేంద్రంగా సరిహద్దున గల తెలంగాణా రాష్ట్రం, కృష్ణా జిల్లాల నుంచి అనధికారికంగా వచ్చే రేషన్ బియ్యాన్ని కొన్ని రైసుమిల్లుల యజమానులు కొనుగోలు చేసి వీటిని మంచి బియ్యంలో కలిపి ఎగుమతి చేస్తున్నారన్న పక్కా సమాచారంతో విజిలెన్స్ అధికారులు బుధవారం రాత్రి స్థానిక శ్రీలక్ష్మీ గణపతి ట్రేడర్స్‌పై ఆకస్మిక దాడి జరిపారు. రేషన్ బియ్యాన్ని మంచి బియ్యంలో కలుపుతున్న సమయంలో వీరు లోపలికి ప్రవేశించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ డీఎస్పీ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఈ రైస్‌మిల్లులో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉన్నట్లు గుర్తించామన్నారు. దాడిలో తాము 250 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనపరచుకున్నట్లు చెప్పారు. వీటిని స్థానిక పౌరసరఫరాలశాఖ డీటీ పి.వేణుగోపాల్‌కు స్వాధీనపరుస్తున్నట్లు తెలిపారు. పేదలకు చెందాల్సిన ఈ రేషన్ బియ్యాన్ని ఈ విధంగా ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడకు తరలిస్తూ మిల్లులకు విక్రయించే వ్యాపారులు వీరి వద్ద పనిచేసే ఏజెంట్లు ఈ ప్రాంతంలో కొన్ని సంవత్సరాలుగా స్థిరపడి ఈ తరహా లావాదేవీలు చేస్తున్నట్లు సమాచారం. ఈ దాడిలో సీఐ ఎస్. వెంకటేశ్వరరావు, ఎస్సై కె.సీతారాములు, డీడీ రాజేంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ఈనాడు కథనాలకు స్పందన

మందుల దుకాణాల్లో తనిఖీలు

లింగపాలెం, ధర్మాజీగూడెం(లింగపాలెం), న్యూస్‌టుడే: జిల్లాలో మాదకద్రవ్యాలు, నిషేధిత మందుల వినియోగం, అమ్మకాలు, అక్రమ రవాణా చాపకింద నీరులా విస్తరిస్తున్న తీరుపై 'మత్తు.. యువత చిత్తు' శీర్షికతో ఈ నెల 14న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు బుధవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో డ్రగ్‌ఇన్‌స్పెక్టర్లు మందుల దుకాణాలలో తనిఖీలు చేశారు. ఈ దాడుల్లో ఏలూరు ఇన్‌స్పెక్టర్ ఒ.వీరకోటరెడ్డి, జంగారెడ్డిగూడెం ఇన్‌స్పెక్టర్ ఎం.జయలక్ష్మి, ఏలూరు అసిస్టెంట్ డైరెక్టర్ వి.విజయ్‌శేఖర్ సంయుక్తంగా పాల్గొన్నారు. లింగపాలెం, ధర్మాజీగూడెం గ్రామాల్లో ఆరు దుకాణాలను తనిఖీ చేశామని వారు పేర్కొన్నారు. వైద్యుల ధ్రువీకరణ లేకుండా మందులు అమ్ముతున్న దుకాణదారులపై కేసులు నమోదు చేసినట్లు వారు తెలియచేశారు. నిషేధిత మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, గడువు పూర్తయిన మందులను విక్రయించరాదని డీఐ విజయలక్ష్మి హెచ్చరించారు.



మందుల దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న అధికారులు

దొంగల ముఠా అరెస్టు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: అక్రమంగా టేకు దుంగలను తరలిస్తున్న దొంగల ముఠాను ద్వారకాతిరుమల పోలీసులు బుధవారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దొరసానిపాడుకి చెందిన బంటుమిల్లి సూర్యచంద్రరావు, టి.నరసాపురం మండలం బొర్రంపాలెంకి చెందిన కలపర్తి మల్లిబాబు, మైలా రవి వ్యసనాలకు బానిసలై కలప దొంగతనాలకు అలవాటుపడ్డారు. ఈ క్రమంలో ఇటీవల సీహెచ్ పోతేపల్లిలో దొంగిలించిన దుంగలను బుధవారం ఆటోలో విక్రయించడానికి వెళ్లుతున్నారు. సమాచారం అందుకున్న ద్వారకాతిరుమల ఎస్సై ఐ.వీర్రాజు, సిబ్బందితో దొరసానిపాడు వేపాలమ్మ గుడి వద్ద చాకచక్యంగా పట్టుకున్నారు. వారి నుంచి విక్రయించిన వాటితో సహా మొత్తం 44టేకు దుంగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.2లక్షలు ఉంటుందని ఎస్సై తెలిపారు.



టేకు దొంగలు